




# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 181 | వెల : 4 | మంగళవారం 17 జూన్ 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12


# ప్రధాని మోదీకి అరుదైన గౌరవం

## అత్యున్నత పురస్కారంతో సత్కరించిన సైప్రస్

**న్యూఢిల్లీ:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీవిదేశీ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రస్తుతం ప్రధాని సైప్రస్ లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా మోదీకి అరుదైన గౌరవం లభించింది. ఆ దేశ అత్యున్నత పురస్కారంతో మోదీని అకడి ప్రభుత్వం సత్కరించింది. సైప్రస్ అత్యున్నత పురస్కారం 'ది గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మకారియోస్'ని ప్రధాని అందుకున్నారు. ఈ అవార్డుతో తనను సత్కరించినందుకు సైప్రస్ ప్రభుత్వానికి ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డును ఇరు దేశాల మధ్య ఉన్న స్నేహానికి అంకితం చేస్తున్నట్లు ప్రధాని ఈ సందర్భంగా ప్రకటించారు.ఆ దేశ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలైడ్స్ఆహ్వానం మేరకు ప్రధాని



సైప్రస్ వెళ్లారు. జూన్ 15, 16 తేదీల్లో ప్రధాని అక్కడ పర్యటించనున్నారు. కాగా గడిచిన రెండు దశాబ్దాల్లో భారత ప్రధాని సైప్రస్ దేశంలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ పర్యటనలో ప్రధాని మోదీ.. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలైడ్స్‌తో భేటీ అయ్యారు. ఇరు దేశాల ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు.ప్రధాని మోదీ.. సైప్రస్ పర్యటన అనంతరం ప్రధాని కెనడాలో జరుగుతున్న జీ7 సదస్సుకు హాజరుకానున్నారు. అనంతరం క్రొయేషియాలో కూడా పర్యటించనున్నారు.

# వైద్య కళాశాలల్లో

## పూర్తి స్థాయి వసతులు ఉండాలి : సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్:** వైద్యశాఖ అధికారులతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (సోమవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని మెడికల్? కాలేజీలు, ప్రభుత్వ ఆస్పత్రుల నిర్వహణ, ఇతర అంశాలపై సీఎం చర్చించారు. ఈ సమీక్షకు మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధి కారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యశాఖ అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.తెలంగాణ రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలల్లో పూర్తి స్థాయి వసతులు ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అన్ని కళాశాలల్లో మూడేళ్లలోగా వసతుల నిర్మాణం పూర్తి అవ్వాలని నిర్దేశించారు. ప్రతి కళాశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు అధికారుల కమిటీని నియమిస్తున్నట్లు ప్రకటించారు. వైద్య కళాశాలల అవసరాలు, నిధుల వివరాలతో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఖాళీల భర్తీ, సిబ్బంది ప్రమోషన్లపై చర్చించారు.అనుబంధ ఆస్పత్రుల్లో పరికరాలు, సరిపడా పడకలను పెంచాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కేంద్ర ఆరోగ్య శాఖ అనుమతులకు తాను చొరవ తీసుకుంటానని తెలిపారు. నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ భాషను ఆప్షనల్‌గా బోధించాలని కోరారు. జపాన్‌లో తెలంగాణ నర్సులకు డిమాండ్ ఉందని అన్నారు. ఆస్పత్రుల్లో రోగులు, వైద్యుల మానిటరింగ్ కోసం యాప్‌పై అధ్యయనం చేయాలని సూచించారు. విద్యా, వైద్య రంగాలపై ప్రతి నెల మూడో వారం సమీక్ష నిర్వహించాలని వైద్యశాఖ అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# రైతు పండించే ప్రతి ఎకరాకు రైతు భరోసా

- -తొమ్మిది రోజుల టైమ్.. రైతు భరోసా డబ్బులేస్తాం
- -రైతుల కోసం ప్రతి సంవత్సరం 70 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం
- -కాంగ్రెస్ కు వ్యవసాయానికి విడదీయరాని అనుబంధం
- -టిఆర్ఎస్ నేతలు పదేళ్లు పంట నష్టం పరిహారం గురించి పట్టించుకోలేదు
- -రైతు నేస్తం సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్:** రానున్న తొమ్మిది రోజుల వ్యవధిలోనే రాష్ట్రంలోని అన్నదాతల అందరి ఖాతాల్లోకి రైతు భరోసా డబ్బులు మొత్తం జమ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈరోజు (సోమవారం) రాజేంద్రనగర్‌లోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన 'రైతు నేస్తం' కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.రైతు నేస్తం సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక బటన్ నొక్కగానే% రైతు ఖాతాల్లోకి టింగ్ టింగ్ మంటూ రైతు భరోసా నిధులు జమ అవుతాయని డిప్యూటీ సీఎం వివరించారు. రాష్ట్ర చరిత్రలో ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. రాష్ట్రంలోని సాగు యోగ్యమైన, రైతన్నలు సాగు చేసుకుంటున్న ప్రతి ఎకరాకు రైతు భరోసా మంజూరు చేస్తున్నట్టు తెలిపారు.ఎన్ని ఎకరాలు సాగు చేస్తే ఆ మొత్తం ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ అవుతాయి, ఎలాంటి లిమిట్ లేదు అన్నారు. రాష్ట్రంలో సాగులో ఉన్న 1.49 కోట్ల పైబడి ఎకరాలకు ఎకరాకు 12 వేల చొప్పున రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ అవుతాయి అన్నారు.భూమిలేని నిరుపేదలు వారు వ్యవసాయ కూలీలుగా ఉంటూ రైతుల పక్షాన నిలబడుతున్న పేదలకు కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 12,000 చొప్పున ప్రజా ప్రభుత్వం చెల్లిస్తుంది అన్నారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రూపాయి, రూపాయి పోగుచేసి రైతులు, రాష్ట్ర ప్రజల పక్షాన సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. రైతుల కోసం ప్రజా ప్రభుత్వం ప్రతి సంవత్సరం 70 వేల కోట్ల చొప్పున ఐదు సంవత్సరాలలో మొత్తం 3.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు.ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇలా ఒకటి తర్వాత ఒకటి సంక్షేమ పథకాలు అమలు చేసుకుంటూ పోతే ఇక మాకు పుట్టగతులు ఉండవని పదేళ్లు పాలించిన వారు ప్రజా ప్రభుత్వం పై బురదజల్లే కార్యక్రమాన్ని చేపట్టిన విషయం రాష్ట్ర ప్రజలు గుర్తించాలి అన్నారు. అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతుల కోసం ఈ ప్రభుత్వం నిటారుగా నిలబడింది అన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు అరచేతిలో పెట్టుకొని ఆశీర్వదించి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

# మరింత వేగంగా యూపీఐ సేవలు



**న్యూఢిల్లీ:** యూపీఐ పేమంట్స్అత్యంత వేగంగా జరుగుతున్నాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్త రూల్స్ ప్రకారం నేటి నుంచి ఈ మార్పు కనిపించింది. యూపీఐ కంపెనీలు, బ్యాంకులు, పేమెంట్స్ యాప్స్ అన్నీ.. ఆర్థిక లావాదేవీల విషయంలో తమ సమయాన్ని తగ్గించుకోవాలని ఎన్పీసీఐ చేసిన సూచన మేరకు .. యూపీఐ పేమెంట్స్ స్పీడ్‌ను పెంచేశారు. కొత్త రూల్స్ ప్రకారం కేవలం 15 సెకన్లలో యూపీఐ పేమెంట్స్ పూర్తి అవుతున్నాయి. డబ్బులు పంపినా లేక రిసీవ్ చేసుకున్నా.. కావాల్సి ఉంటుంది. గతంలో ఇది 30 సెకన్లు ఉండేది. ఒకవేళ ట్రాన్‌జాక్షన్ తప్పు జరిగితే, దాని అప్డేట్ గురించి ఎక్కువ సేపు ఎదురుచూడాల్సిన అవసరం లేదు

# తెలుగు రాష్ట్రాల్లో టెన్షన్ పుట్టిస్తున్న కేసులు



**హైదరాబాద్,** పంచాన్ని షేక్ చేసిన మాయదారి కరోనా మళ్లీ డేంజర్ బెల్స్ మోగిస్తోంది. దేశవ్యాప్తంగా ఇప్పటికే దాదాపు 260 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కోవిడ్ కేసులు నమోదు కావడం ఆందోళన కల్గిస్తోంది. తెలంగాణలో తాజాగా తొలి కొవిడ్ కేసు నమోదైంది. కూకట్ పల్లి ప్రైవేట్ ఆసుపత్రి వైద్యుడుకి కరోనా పాజిటివ్ అని తేలింది. వైద్య, ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. వైద్యు డు ఆదివారం నుంచి జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడుతున్నాడు. దీంతో ఆయనకు పరీక్ష చేయించుకోగా.. కొవిడ్ పాజిటివ్ అని తేలింది.. రాష్ట్రంలోనూ తొలి కేసు నమోదవ్వడంతో తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. కొవిడ్ బాధితుల కోసం గాంధీ ఆస్పత్రిలో ఇప్పటికే 25 పడకల వార్డును సిద్ధం చేస్తున్నారు. వాతావరణ మార్పుల కారణంగా కొంతమందిలో లక్షణాలు కనిపిస్తున్నాయని గాంధీ ఆసుపత్రి డా.సునీల్ చెబుతున్నారు. ఎవరికైనా సింటమ్స్ కనిపిస్తే జాగ్రత్తగా ఉండాలని సూచించారు

# నిలకడగానే సోనియా గాంధీ ఆరోగ్యం



**న్యూ ఢిల్లీ :** కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. ఉద ర సంబంధిత సమస్యలతో ఢిల్లీ లోని సర్ గంగారం దవాఖానలో చేరారు. ప్రస్తుతం సోని యా ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు ఆసుపత్రి చైర్మన్ అజయ్ స్వరూప్ తెలిపారు. గ్యాస్ట్రోఎం టరాలజీ వైద్యులు సోనియాని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. కాగా, ఉదర సంబంధిత సమస్యలతో సోనియా గాంధీ ఆదివారం రాత్రి ఢిల్లీలోని ఆసుపత్రిలో చేరారు. ఈ నెల 9వ తేదీన ఇదే ఆస్పత్రిలో సోనియా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అధిక రక్తపోటుతో బాధపడుతున్న సోనియా గాంధీకి వైద్యులు చికిత్స అందించారు

# ఇంటర్ సప్లిమెంటరీ

## ఫలితాలు విడుదల.. ఫస్టియర్‌లో 67.. సెకండియర్‌లో 50శాతం పాస్




**హైదరాబాద్, జూన్ 16 :** ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. ఈసారి ఫస్టియర్ 67.4 శాతం, సెకండియర్‌లో 50.82శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఫస్టియర్‌లో బాలికలు 73.88శాతం, బాలురు 61.75శాతం మంది పాసయ్యారు. ఇక సెకండియర్‌లో బాలికలు 54.47శాతం, బాలురు 48.54శాతం మంది పాసయ్యారు. మే 22 నుంచి 29 వరకు ఇంటర్ అడ్వాన్స్‌డ్ పరీక్షలను నిర్వహించగా, 4,13,880 మంది మంది పరీక్షలు రాశారు.పెరిగిన ఉత్తీర్ణతాశాతం ఈ సారి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో ఉత్తీర్ణత పెరిగింది. ఫస్టియర్, సెకండియర్ రెండింటిలోనూ ఉత్తీర్ణత శాతం పెరగడం గమనార్హం. ఈ సారి ఫస్టియర్లో 67.4శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. 2024లో 63.86 శాతం, 2023లో 62.58శాతం విద్యార్థులు పాసయ్యారు. సెకండియర్‌లో ఈ సారి 50.82 శాతం పాసైతే.. 2024లో 43.77 శాతం, 2023లో 46.06 శాతం పాసయ్యారు.కోర్సుల వారీగా..కోర్సుల వారిగా ఉత్తీర్ణత వివరాలను పరిశీలిస్తే ఎంపీసీలోనే అత్యధికులు పాసయ్యారు. ఎంపీసీ కోర్సులో ఫస్టియర్‌లో 78.26, సెకండియర్‌లో 59.06శాతం ఉత్తీర్ణులయ్యారు. బైపీపీ ఫస్టియర్‌లో 71.2శాతం, సెకండియర్ లో 54.5శాతం చొప్పున పాసయ్యారు. సీఈసీ ఫస్టియర్‌లో 37.72, సెకండియర్‌లో 38.02శాతం ఉత్తీర్ణత సాధించారు.

# జైలుకు వెళ్లాలని కేటీఆర్‌కు ఆరాటం

## మంత్రి సీతక్క సెటైర్



**హైదరాబాద్, జూన్ 16:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కేటీఆర్ జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. వీలైనంత త్వరగా జైలుకు పంపించాలని సీఎం రేవంత్ రెడ్డిని రెచ్చగొడుతున్నారని అన్నారు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉందని తెలిపారు. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకున్నారని.. తాను వెనకబడ్డానని భావించి కేటీఆర్ కూడా జైలుకు పోయి పథకం రచించాలని అనుకుంటున్నారని సెటైర్ విసిరారు. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలని అనుకుంటున్నారన్నారు. తోడేళ్ళలా దోచుకుని... ఇప్పుడు వినయం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. 'కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారు .. మా సీఎం పౌరుషంతో మాట్లాడుతున్నారు' అని అన్నారు. కేటీఆర్ వ్యవహారాన్ని దర్యాప్తు సంస్థలే చూసుకుంటాయని తెలిపారు. ఈరోజు ముఖ్య మంత్రి అధ్యక్షతన ఐసీసీసీలో జరుగనున్న మంత్రివర్గ సమావేశంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత వస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.కాగా.. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ ఎదుట విచారణకు హాజర య్యారు మాజీ మంత్రి కేటీఆర్. విచారణకు ముందు కేటీఆర్ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఇప్పటికి మూడు సార్లు విచారణకు పిలిచారని, ముప్పైసార్లు విచారణకు పిలిచినా హాజరవుతా నన్నారు. తనను ఏసీబీ విచారణకు పిలిచి రాక్షసానందం పొందుతున్నారని, అవ సరమైతే తనను అరెస్ట్ కూడా చేయొచ్చంటూ వ్యాఖ్యలు చేశారు. అయినప్పటికీ తనకు జైలు, కేసులు కొత్తేమీ కాదని తెలంగాణ ఉద్యమ సమయంలో జైలుకు వెళ్లి వచ్చానంటూ మాజీ మంత్రి ట్వీట్ చేశారు. జైలు గురించి కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపైనే మంత్రి సీతక్క సెటైరికల్ కామెంట్స్ చేశారు.

# రేవంత్ ప్రభుత్వం

## వైద్య రంగాన్ని నిర్లక్ష్యం చేసింది: హరీష్‌రావు



**హైదరాబాద్:** రేవంత్ ప్రభుత్వం వైద్యరంగాన్ని నిర్లక్ష్యం చేసిందని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శలు చేశారు. వైద్య కళాశాలల్లో కనీస వసతులు లేవని ఎన్ఎంసీ లేఖ రాసిందని గుర్తుచేశారు. తెలంగాణలో కనీసం కోవిడ్ కిట్లు లేవని మండిపడ్డారు. దేశంలో 90వేల కరోనా కేసులు ఉంటే.. రాష్ట్రంలో కనీసం కోవిడ్ టెస్టులు కూడా చేయడం లేదని ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియాతో చిట్‌చాట్ చేశారు.రేవంత్ ప్రభుత్వానికి ఏ విషయంలోనూ స్పష్టత లేదని మాజీ మంత్రి హరీష్‌రావు చెప్పారు. రుణమాఫీ, రైతుభరోసా, యువవి కాసం... ఇలా అన్ని అంశాల్లోనూ ప్రభుత్వానికి స్పష్టత లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేసిందేమీ లేదు... కానీ, ఎంసీఆర్ హెచ్ఆర్డీలో సీఎం క్యాంపు కార్యాలయం మాత్రం సిద్ధమైందని చెప్పుకొచ్చారు. సీఎం క్యాంపు కార్యాలయం కోసం రోడ్డును కూడా విస్తరణ చేస్తున్నారని అన్నారు. నలుగురు ఎమ్మె ల్యేలు హైకోర్టుకి వెళ్లడం అంటే సొంత ప్రభు త్వంపై తిరుగుబాటు అన్నట్లేనని విమర్శించారు

# ఇరాన్ క్షిపణి దాడిలో దెబ్బతిన్న

## ఇజ్రాయెల్‌లోని యూఎస్ ఎంబసీ



**ఇరాన్:** పశ్చిమాసియా మళ్లీ భగ్గుమంది. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య భీకర యుద్ధం మొదలైంది. క్షిపణులు, డ్రోన్లతో ఇరు దేశాలు దాడులు ప్రతిదాడులకు పాల్పడుతున్నాయి. ఇరాన్‌లోని అణు, సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించింది. దీంతో టెహ్రాన్ సైన్యానికి చెందిన అత్యున్నత అధికా రుల తోపాటు పదుల సంఖ్యలో అణు శాస్త్రవే త్తలు మృతి చెందారు.ఇజ్రాయెల్ దాడులకు ఇరాన్ కూడా అదేరీతిలో ప్రతిస్పదిస్తున్నది. ఇజ్రాయెల్‌పై క్షిపణుల వర్షం కురిపిస్తున్నది. ఇరాన్ జరిపిన దాడుల్లో జెరూసలేంలోని అమెరికా రాయబార కార్యాలయం) స్వల్పంగా దెబ్బతిన్నది. ఇరాన్ ప్రయోగించిన క్షిపణి యూఎస్ ఎంబసీ సమీ పంలో పడింది. దీంతో రాయబార కార్యాలయా నికి స్వల్ప నష్టం వాటిల్లినట్లు ఇజ్రాయెల్‌లోని అమెరికా రాయబారి తెలిపారు.

# బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు

**- ఐదుగురు మహిళా కార్మికులు మృతి**



**ఉత్తర ప్రదేశ్:** ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. అమ్రోహా లోని బాణసంచా ఫ్యాక్టరీ లో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఐదుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. శిథిలాల కింద చిక్కుకుని పలువురు గాయప డ్డారు.సోమవారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. అది అక్రమంగా నిర్వహిస్తున్న బాణసంచా ఫ్యాక్టరీగా తెలిసింది. ఈ ఘటనలో ఐదుగురు మహిళా కార్మికులు ప్రాణాలు కోల్పోగా.. 12 మంది గాయపడ్డారు. పేలుడు తీవ్రత చాలా ఎక్కువగా ఉండటంతో శిథిలాలు 300 మీటర్ల దూరం వరకూ ఎగిరి పడ్డాయి. పేలుడు ధాటికి సమీపంలోని భవనా లు కూడా దెబ్బతిన్నాయి. సమాచారం అందు కున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఎసిబి కి చిక్కిన ములుగు జిల్లా డీఈఓ



**ములుగు ప్రతినిధి జూన్ 16**
ములుగు జిల్లా డి ఈ ఓ ఎసిబి వలకు చిక్కాడు సోమవారం ములుగు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏసీబీ దాడులు నిర్వహించింది ఈ దాడుల్లో ఓ ఉపాధ్యా యుని వద్దనుండి 15000 రూపాయల లంచం తీసుకుంటూ ములుగు జిల్లా డి ఈ ఓ పణిని ఎసిబి కి చిక్కాడు 5000 వేల రూపాయల లంచం తీసుకుంటూ డి ఈ ఓ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ దిలీప్ ఎసిబి కి పట్టుబడ్డాడు

# ములుగు మండలంలోని స్టోన్ క్రషర్ లను ఆకస్మికంగా తనిఖీ







**ములుగు ప్రతినిధి జూన్ 16**
ములుగు డీఎస్పీ ఎన్ రవీందర్ తనిఖీ లో భాగంగా ములుగు మండలం మహ్మద్ గౌస్ పల్లి వద్ద గల సహాయ్యాద్రి స్టోన్ క్రషర్, వాసుదేవ స్టోన్ క్రషర్ లని పరిశీలించి అందులోని మ్యాగజీన్ సేఫ్ హౌస్ (ప్రేలుడు పదార్థాలు భద్రపరుచు గది) స్టాక్ ని తనిఖీ చేయడం జరిగింది, అదేవిధంగా క్రషర్ కు సంబంధించిన అనుమతి పత్రాలు, ప్రేలుడు పదార్థాల అనుమతి పత్రాలను పరిశీలించడం జరిగింది. డి.ఎస్.పి వెంట ములుగు సీఐ డి. సురేష్ ములుగు ఎస్సై సి హెచ్ వెంకటేశ్వర రావు ఉన్నారు

# మత్తు పదార్థాలు అమ్మిన రవాణా చేసిన కఠిన చర్యలు





**ములుగు (వెంకటాపూర్ ) ప్రతినిధి జూన్ 16**
మత్తు పదార్థాల నిర్మూల నలో భాగంగా వెంకటాపూర్ మండల కేంద్రంలో ఎస్సై చల్లా రాజు ఆధ్వర్యంలో డాగ్స్ స్క్వాడ్ అను మానాస్పద ప్రాంతాల లోని షాపుల్లో ప్రధాన రహదారులపై వాహనాల్లో తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా ఎస్సై చల్లా రాజు మాట్లాడుతూ గంజాయి మత్తు పదార్థాలు కలిగి ఉన్నా రవాణా చేసిన అమ్మిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు మత్తు పదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు ఒక అన్నేసి ఉండాలని ఆయన కోరారు

# చిట్యాల మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్18 న



**చిట్యాల ప్రతినిధి జూన్ 16** చిట్యాల మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపికలు బుధవారం 18వ తేదీన చిట్యాల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నామని మండల విద్యాధికారి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక కన్వీనర్ కొడెపాక రఘుపతి తెలిపారు ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న (హకీంపేట, కరీంనగర్, అదిలాబాద్ క్రీడా పాఠశాలలు) చిట్యాల మండలంలో ఉన్న బాల బాలికలు క్రీడా పాఠశాలలో 4వ తరగతి అడ్మిషన్ కొరకు 1 - 9 - 2016 నుండి 31 - 08 - 2017 మధ్యలో జన్మించిన బాల బాలికలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న క్రీడా పాఠశాలలలో అడ్మిషన్ కొరకు చిట్యాల ఉన్నత పాఠశాలలో బుధవారం రోజున ఉదయం 9 గంటలకు ఎంపికలు జరుగుతాయని తెలపడం జరిగింది ఇది క్రీడల్లో రాణించాలనుకునే వారికి ఒక సువర్ణ అవకాశంగా తీసుకోవాలని మాట్లాడడం జరిగింది ఈ క్రీడా పాఠశాలల అడ్మిషన్ల ఎంపికలో షటిల్ రన్, మెడిసిన్ బాల్, వర్టికల్ జంప్, 800 మీటర్ల పరుగు, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, ఎత్తు బరువు విభాగాలలో పరీక్షలు నిర్వహించి ఎంపికలు చేస్తామని ఈ మండల స్థాయి క్రీడా పాఠశాలల ఎంపికల కోఆర్డినేటర్ సూదం సాంబమూర్తి ఫిజికల్ డైరెక్టర్ మాట్లాడడం జరిగింది ఈ ఈ ఎంపికల్లో పాల్గొనే విద్యార్థులు జనన ధ్రువీకరణ పత్రాలు స్టడీ సర్టిఫికెట్లు తీసుక రావాలి వివరాల కొరకు 9966992295 నెంబర్ లో సంప్రదించాలన్నారు

# ములుగు జిల్లా కేంద్రంలోని ప్రత్యేక బిసి బాలుర హాస్టల్ల ను ఏర్పాటు చేయాలి

**ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ డిమాండ్**



**ములుగు ప్రతినిధి జూన్ 16** అనంతరం ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న బీసీ హాస్టల్ ను ఎస్సీ హాస్టల్లో విలీనం చేసినారు ఒకే హాస్టల్లో ఎస్సీ బీసీ విద్యార్థులు ఉండలేకపోతున్నారు గతంలో వేరే ప్రత్యేకంగా బీసీ హాస్టల్ ఉండేది గత మూడు సంవత్సరాల క్రితం ఎస్సీ హాస్టల్లో బీసీ విద్యార్థులను విలీనం చేసినారు అట్లా బీసీ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు మా బీసీ పిల్లలకు మా బిల్డింగ్ మాకు ఇప్పించి గతంలో ఉన్న బీసీ హాస్టల్ లో న్యాక్ సెంటర్ పెట్టినారు న్యాక్ సెంటర్ ను వేరే సెంటర్ కు తరలించి మా సొంత బిల్డింగును మా బీసీ పిల్లలకు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా నాయకులు డిమాండ్ చేశారు బిసి విద్యార్థులకు బీసీ హాస్టల్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

**ప్రజావాణి ఫిర్యాదులు- 63.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**







**ములుగు ప్రతినిధి జూన్ 16** ప్రజావాణి కార్యక్రమం లో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 63 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 30, భూ సమస్యలు 17, ఉపాధి కల్పనకు 06,పెన్షన్ 01, ఇతర శాఖలకు సంబంధించినవి 09 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ఎంపిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం

**వ్యాయామం శక్తిని పెంచుతుంది.**
**దశల వారిగా ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించి ఇచ్చే బాధ్యత మాది .**
**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**





**ములుగు ప్రతినిధి జూన్ 16** :క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు, ఆందోళన లను నివారించవచ్చనీ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని తోపు కుంట లో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ సెంటర్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లా కేంద్రం లో రెండు ఓపెన్ జిమ్ సెంటర్లు లు ఉన్నాయని జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని,ఆత్మగౌరవాన్ని మెరుగుపరుస్తుం దని, వ్యాయామం అధిక బరువు పెరగకుండా నిరోధించడంలో, బరువు తగ్గకుండా ఉండటానికి సహాయపడుతుందని అన్నారు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు పొంది డబ్బు సంపాదించడమే ముఖ్యం కాదని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ప్రతి మండలంలో ఒక జిమ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా లో ఇళ్లు లేని నిరుపేదలకు మొదటి విడత గా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందచేయడం జరిగినదని అన్నారు. ఇళ్ళు లేని నిరుపేదలు ఆందోళన చెందవద్దనీ స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు

**ఇందిరమ్మ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవారికి**
సొంత ఇంటి నిర్మాణం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని, రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల మంజూరు నిర్మాణాలు కొనసాగుతున్నాయని, దశలవారీగా ప్రతి ఒక్కరికి సొంత ఇంటిని నిర్మించి ఇవ్వడం కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి సీతక్క తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంక్షేమ పథకాలు సన్న బియ్యం, రైతు బంధు, రైతు భరోసా, బోనస్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,తదితర పేదల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ శాఖ అధికారుల పై గిరిజనుల దాడి

**ఏటూరునాగారంప్రతినిధి జూన్ 16 :** ఏటూరు నాగారం నార్త్ రేంజ్ అటవీ శాఖ అధికారుల పై, ఏటూరునాగారం ఏజెన్సీ ప్రాంతంలోని రిజర్వ్ ఫారెస్ట్ లో గుడిసెలు వేసిన గిరిజనులు సోమవారం దాడులకు దిగారు. గత సంవత్సర కాలంగా ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం నార్త్ రేంజ్ అటవీ శాఖ పరిధిలోని రొయ్యూర్ బీట్, రోయ్యూర్ సెక్షన్ లోని రిజర్వ్ ఫారెస్ట్ లోని అటవీ ప్రాంతంలో కొంత మంది గిరిజనులు అక్రమంగా గుడిసెలు వేసుకుని ఉంటున్నారు. అయితే ఇటీవల పలుమార్లు అక్రమంగా అటవీ శాఖ అధికారులు హెచ్చరికలు చేసి గుడిసెలను తొలగించినా తిరిగి గుడిసెలు నిర్మిస్తూ అక్కడే ఉంటున్నారు.ఈ క్రమంలోనే అక్రమంగా అటవీ ప్రాంతంలో గుడిసెలు వేసిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించి గుడిసెలను తొలగించే ప్రయత్నంలో సోమవారం ఉదయం అటవీ శాఖ అధికారుల పై గుడిసెలు వేసిన గిరిజనులు తిరగ బడగా తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలోనే గుడిసెలు వేసిన గిరిజనులు అటవీ శాఖ అదికారుల పై కారం పోడి చల్లుతూ.. కర్రలతో దాడులకు దిగారు. ప్రాణ భయంతో అటవీ శాఖ అధికారులు పరుగులు తీయాగా, ఇదే క్రమంలో గుడిసెలు కూల్చి వేయడానికి వచ్చిన జేసీబీ వాహనం పై దాడి చేయగా అద్దాలు పగిలిపోయాయి. డ్రైవర్ పై కత్తితో దాడి చేయగా డ్రైవర్ కు గాయం అయినట్లు సమాచారం.పరిస్థితి విషమించడంతో వెంకటాపురం, ఏటూరు నాగారం, మంగపేట, తాడ్వాయి, కన్నాయిగూడెం పోలీస్‌లు ఘటన స్థలానికి చేరుకొని ఘర్షణను అదుపులోకి తీసుకోచ్చారు. అయితే జరిగిన ఘటన పై అటవీ శాఖ అధికారులు స్థానిక పోలిసు స్టేషన్ లో పిర్యాదు చేసినట్టు సమాచారం



# రైతులు విత్తనాల కొనుగోలులో అప్రమత్తత అవసరం



**ములుగు ప్రతినిధి జూన్ 16 :**
వ్యవసాయ సీజన్ ప్రారంభమై రైతులు ముమ్మరంగా విత్తనాలు కొనుగోలు చేసి విత్తుకుంటున్నారు.ఇదే సమయంలో నాసి రకం, కాలం చెల్లిన విత్తనాలు, నకిలీ విత్తనాలు మార్కెట్లోకి వచ్చే అవకాశాలు ఉంటా యని, రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో అప్రమ త్తంగా ఉండాలని ఉమ్మడి భూపాలపల్లి జిల్లా వినియోగదారుల సమాఖ్య అధ్యక్షుడు చల్లగురుగుల మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు.లేనట్లతే రైతులుఒక పంటకాలం నష్ట పోవాల్సివస్తుం దని అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పని సరిగా విక్రయదారునుండి రసీదు తీసుకుని భద్రపరచుకోవాలని, కొన్ని సార్లు నకిలీ,కాలం చెల్లిన విత్తనాలను వేసినప్పుడు, విత్తనా లు మొలకెత్తక,పంట దిగుబడి సరిగా రాక,రైతులు నష్ట పోయిన సందర్భాలు చాలా ఉన్నాయని,ఇలాంటి పరిస్థితికి గురి కాకుండా ,రైతులు కొనుగోలు చేసేటప్పుడు బిల్లును తప్పనిసరిగా తీసుకోవాలని, బిల్లుపై విత్తన కంపెనీ పేరు,బ్యాచ్ నంబర్, విత్తనం రకం ఉండేటట్లు చూసుకోవాలని, విత్తనాల సంచి, బాక్స్ లేదా పాకెట్ పై ఉన్న లేబుల్ పై ఉండే,గరిష్ఠ చిల్లర ధర,తయారీ తేదీ, ఎప్పటి వరకు వాడొచ్చు మొదలగు వివరాలను సరిగా చూసు కొని కొనుగోలు చేయాలని సూచించారు.విత్తనాలు కొను గోలు చేసిన బిల్లుతో పాటు,విత్తనాల పాకెట్ లేదా సంచి, లేబుల్,కొన్ని శాంపిల్ విత్తనాలను భద్రపరచుకోవాలని ,ఏదైనా మోసం జరిగి తే ఈ ఆధారాలతో ఉమ్మడి వరంగల్ జిల్లా వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేసి నష్ట పరిహారం పొందవచ్చని తెలిపారు.

# ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులు పంపిణీ

**రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క**

**ములుగు ప్రతినిధి జూన్ 16** ములుగు మంత్రి క్యాంప్ కార్యాలయంలో ముఖ్య మంత్రి సహాయం నిధి చెక్కులను మంది లబ్ధిదారులకు 15 లక్షల 22 వేల విలువ గల చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు ముఖ్య మంత్రి సహాయనిధి అండగా ఉంటుందని పేద ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందని మంత్రి సీతక్క అన్నారు పేద ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స తీసుకొని ఎంతో ఇబ్బందులు పడి బయటకు వచ్చినకా ఆ పేద ప్రజలకు ప్రభుత్వం నుండి సహాయం అందేలా వారికి అండగా ఉండేందుకు గాను హాస్పటల్ అయిన ఖర్చులో 70 శాతం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా పేదలకు ఇవ్వడం జరుగుతుంది అని మంత్రి అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# సమ్మక్క సారలమ్మ లకు మొక్కులు చెల్లించుకొని స్థానిక సంస్థల కు సిద్ధం

**సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా లింగయ్య పటేల్**



**ములుగు ప్రతినిధి జూన్ 16** :ములుగు జిల్లా అధ్యక్షులు పోరి క. శ్యామల్ నాయక్ ఆధ్వర్యంలో సమ్మక్క సారలమ్మ వన దేవత లను దర్శించుకొని ములుగు జిల్లా లో జరుగ నున్న స్థానిక సంస్థల ఎన్నికల కు సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ములుగు జిల్లా లోని అన్ని మండలాలకు అభ్యర్థులను బరిలో నిలుపుటకు సమాయత్తమవుతున్నారు న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా లింగయ్య పటేల్ ప్రకటన చేశారు ప్రతి మండల గ్రామం లో ఆసక్తి కలిగిన కార్యకర్తలు ప్రజల తో మమేకమై తమ అభిరుచిని తెలుపుతూ ప్రజల మన్ననలు పొందాలని లింగయ్య పటేల్ తెలిపారు ఈ కార్యక్రమం లో తెలంగాణ యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి కోరే రవి యాదవ్ మర్రి గట్టయ్య యాదవ్ లంబాడి న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (బబ్లూ )బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# రైతు వేదికలలో వీసీల ప్రారంభం

నారాయణఖేడ్
పెద్దశంకరంపేట జూన్ 17





మండల కేంద్రంతో పాటు రామోజిపల్లిలో సోమవారం రైతువేదికలలో వీడియో కాన్ఫరెన్స్ అనుసంధాన ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా ఆయా రైతువేదికలలో వీసీలను ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభి ంచారు. అనంతరం రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, పంటల సాగుపై సూచనలందించారు. కార్యక్రమంలో ఏఓ కృష్ణ, ఏఈఓలు వినీత్, అఖిల్, మమత, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ

నారాయణఖేడ్ :



మెదక్ జిల్లా ఎస్పీ డాక్టర్ శ్రీనివాసరావు ఈరోజు పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ కు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భముగా ఎస్పీ పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతంగా పూర్తి చేయాలని ఆదేశం జారీ చేశారు. రోడ్ యాక్సిడెంట్లు నివారించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మోటార్ వెహికల్ యాక్ట్ ఉల్లంఘనలను ప్రతిరోజు నమోదు చేయాలని చెప్పారు. దొంగతనాల నివారణకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయమని సూచించారు. పోలీస్ స్టేషన్లో రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఐ రేణుకా రెడ్డి ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ డి ఏ లను వెంటనే ప్రకటించాలి :

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య**

పెద్ద శంకరంపేట జూన్ 17
ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న డి ఏ లను వెంటనే ప్రకటించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కొమురయ్య అన్నారు తూప్రాన్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య విలేకరులతో మాట్లాడుతూ పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలని పెండింగ్ డీ ఏ అను వెంటనే ప్రకటించాలని, డి ఏ బకాయిలను ఒకే విడతలో ఇవ్వాలని , ఎన్నికల హామీలైన సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయడం, పి ఆర్ సి ని ప్రకటించి, వెంటనే అమలు చేయాలి, జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డి ఏ బకాయిలను ఒకే విడతలో ఇవ్వాలని , ఈ కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ ,రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ ,రంగా రెడ్డి,మహిళా ఉపాధ్యక్షురాలు స్వప్న శ్రీ, ఉమాదేవి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భాను చందర్, సంతోష్, చక్రవర్తి,కొలవేణు ,సంజీవ్, శేఖర్ కొండల్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు



# తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులను గౌరవించాలి

**విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత లక్ష్యలను చేరుకోవాలి**
**బడిబాట కార్యక్రమంలో విద్యార్థులకు సూచించిన - జిల్లా కలెక్టర్**

వికారాబాద్ జిల్లా జూన్ 17
: తమ పిల్లలను వదిలేసి విద్యార్థిని విద్యార్థులే తమ పిల్లల భావించి మీకు చదువు చెప్పడానికి వచ్చే ఉపాధ్యాయులను,మీ తల్లి తండ్రులను గౌరవించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.సోమవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,వికారాబాద్ నందు నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎఫ్ ఎల్ ఎన్,ఎల్ఐపి, కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజల్వన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీకు చదువు చెప్పే ఉపాధ్యాయులను గౌరవించాలని, సమాజం లో ఉజ్వల భవిష్యత్తు ఏర్పాడాలంటే విద్యార్థులు అందరు బాగా చదువుకొని ఉన్నత లక్ష్యలను చేరుకోవాలని సూచించారు. ఎఫ్ ఎల్ ఎన్,ఎల్ఐపి కార్యక్రమాలు సక్రమంగా అమలు జరిగేలా చూడాలని అంతేకాక ఈ కార్యక్రమాల వల్ల విద్యార్థులలో తగిన సామర్థ్యాలు పెంపొందించడానికి కార్యక్రమం ఎంతో సహకరిస్తుందని వివరించారు.విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన ఆశయాలను,ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని ఆ దిశగా విద్యార్థులందరూ కృషి చేయాలని బాగా చదవాలని సూచించారు.. విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన ను తిలకించిన కలెక్టర్ స్పందించి తమ చిన్న నాటి ఉపాధ్యాయురాలు తార బాయి గారిని గుర్తు చేసుకున్నారు.. ఆమె చదువు చెప్పడం వల్లే నేను ఈ స్థాయి లో ఉన్నానని చిన్న నాటి జ్ఞాపకాల ను గుర్తు చేశారు. ఈ సంవత్సరం 10 వ తరగతి లో విద్యార్థులు బాగా చదివి 100 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాదించాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు యూనిఫామ్స్,నోట్ బుక్స్ విద్యార్థులకు పంపిణీ చేశారు.అనంతరం విద్యార్థులు ఏర్పాటుచేసిన టిఎల్ఎం స్టాల్స్ ను సందర్శించి ఆ సామాగ్రి తయారుచేసిన ఉపాధ్యాయులను, విద్యార్థులను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలోజిల్లా విద్యాధికారి రేణుక దేవి మండల విద్యాధికారి బాబు సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం, ఎస్ ఎం సి చైర్మన్ విజయలక్ష్మి, వీరేశం రామ్ మస్తా, రజనికుమారి, ఉపాధ్యాయ బృందం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# సమస్యలతో కూడుకుపోయిన దళితవాడ

**- ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్**
**- పట్టించుకోని పాలకులు అధికారులు**
**- 19వ వార్డులో పర్యటించిన కెవిపిఎస్ దళిత ప్రజా సంఘాలు**
**- సమస్యలు పరిష్కరించాలని అధికారులను డిమాండ్ చేసిన**
**- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య**



వికారాబాద్ జిల్లా జూన్ 17 తాండూర్ :
అనేక సమస్యలతో కొడుకు పోయిన 19వ వార్డు దళితవాడను సందర్శించి వార్డు మొత్తం పర్యటిస్తూ అక్కడ ఉన్నటువంటి సమస్యలను పరిశీలించిన కెవిపిఎస్ దళిత ప్రజాసంఘాల నాయకులు, కెవిపిఎస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల్లి మల్కయ్య,మాట్లాడుతూ తాండూరు పట్టణంలోని 19 వార్డ్ దళితవాడలో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కాలనీలో ఎక్కడపడితే అక్కడ పెరిగిపోయిన పిచ్చి మొక్కలతో పాములు తేళ్లు ప్రత్యక్షమవుతున్నాయంటూ ప్రజలు, భయాందోళనకు గురవుతున్నారు. కాలనీలోని కమ్యూనిటీ హాలుకు ప్రహరీ కూడా లేక పందులు తిరుగుతుండడంతో కాలనీ మొత్తం దుర్వాసన వెదజల్లుతుందంటూ వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా కాలనీలోని ట్రాన్స్ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి ప్రమాదానికి దారితీస్తుంది గతంలో సైతం ట్రాన్స్ఫరానికి తాకి మూగజీవాలు చనిపోయిన సందర్భాలు ఉన్నాయంటూ వార్డు ప్రజలు మా దృష్టికి తీసుకువచ్చారంటూ ఆయన తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే తో పాటు అధికార పార్టీ నాయకులు పదే పదే ఎంతో అభివృద్ధి చేస్తున్నామంటే చెప్పడం కాదు అనేక సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్న 19వ వార్డును సైతం అభివృద్ధి చేసి ఎలాంటి సమస్యలు లేకుండా తీర్చిదిద్దాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల ఏ సంఘాల ఆధ్వర్యంలో తాండూర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, జిల్లా ఉపాధ్యక్షులు నర్సిములు మాదిగ,కృష్ణ మాదిగ, ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాదిగ, ఎస్సీ ఎస్టీ బీసీ , మైనార్టీ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తూరు చెంద్రయ్య,కేవీపీస్. జిల్లా అధ్యక్షులు రాయల్ నవీన్ కుమార్, కే ఎన్ పి ఎస్, జిల్లా నాయకులు గుమ్మడి రత్నం,కేవీపీస్ పెద్దేముల్ మండల అధ్యక్షులు కోళ్ల గోపాల్,రైతు సంఘం జిల్లా నాయకులు ర్.మహిపాల్, బలరాం,రవి,నరేష్,రాములు పాల్గొన్నారు.

# జీవో 46 ను అనుసరించి పేద విద్యార్థులకు 25% ఉచితంగా సీట్లు కేటాయించాలి

**ఎంఈఓ రాంరెడ్డి,కి వినతిపత్రం అందజేసిన - ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్**



వికారాబాద్ జిల్లా జూన్ 17 కొడంగల్
:ప్రైవేటు పాఠశాలల్లో 46 జీవోను అనుసరించి ఆర్థికంగా వెనుకబడ్డ పేద, బలహీన వర్గాలకు 25% ఉచితంగా సీట్లు కేటాయించి విద్య హక్కు చట్టం ప్రకారం ఫీజులు తీసుకోవాలని మండల విద్యాధికారి కార్యాలయంలో కొడంగల్ ఎంఈఓ రామ్ రెడ్డి,కి వినతి పత్రం అందజేసిన తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, విద్యార్థి సంఘం నాయకులు,ఈ సందర్భంగా ఎరన్ పల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం( ఆర్ టి ఈ )2009, జీవో నెంబర్ 46 ను అనుసరించి ప్రతి ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో ఆర్థికంగా వెనుకబడ్డ పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు 25% ఉచితంగా సీట్లు కేటాయించాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని ఈ విద్యా సంవత్సరంలో విచ్చలవిడిగా ఫీజులు పెంచుతూ, పాఠ్యపుస్తకాలు,అడ్మిషన్ ఫీజులు అంటూ వ్యాపారం చేస్తున్న పాఠశాలలను వెంటనే తనిఖీ చేసి ఫీజులను నియంత్రించాలి, అవసరమైతే అటువంటి పాఠశాల అనుమతులను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశం అభివృద్ధి చెందాలంటే విద్య,వైద్యాన్ని ఉచితంగా అందించాలన్నారు .ప్రైవేటు సంస్థలను పూర్తిగా రద్దు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చదువు కొందాం!అనే మాట కాకుండా చదువుకుందాం! అనే నినాదాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.లేనియెడల విద్యార్థి ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లా విద్యార్థి ఓంకార్, డిగ్రీ కళాశాల విద్యార్థులు సికిందర్,భాను తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ,పద్మ భూషణ్,పద్మ విభూషణ్ అవార్డులకు 31 జూలై లోగా దరఖాస్తు చేసుకోవాలి

**కళలు,సాహిత్యం,విద్య, క్రీడలు,వైద్యం,సామాజిక సేవ, సైన్స్,ఇంజనీరింగ్,పబ్లిక్ అఫైర్స్,సివిల్ సర్వీస్,వాణిజ్యం మరియు పరిశ్రమలు మొదలైన రంగాలలో విశిష్ట సేవలు అందించి విజయాలు సాధించిన వారు ఈ అవార్డుల కోరకు దరఖాస్తుచేసుకోవాలి**
**నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ప్రకటన.**



నల్లగొండ 16 జూన్ ( న్యూస్ : 9 ) కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అత్యున్నత పురస్కారాలైన పద్మ పురస్కారాలకు అర్హులైన వారి నుండి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.పద్మశ్రీ,పద్మ భూషణ్,పద్మ విభూషణ్ అవార్డులు భారతదేశంలో అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటని,ఈ అవార్డులను 1954వ, సంవత్సరంలో ప్రారంభించడం జరిగిందని,ఈ పురస్కారాలను ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటిస్తారని కలెక్టర్ తెలిపారు. కళలు,సాహిత్యం,విద్య, క్రీడలు,వైద్యం,సామాజిక సేవ, సైన్స్,ఇంజనీరింగ్,పబ్లిక్ అఫైర్స్,సివిల్ సర్వీస్, వాణిజ్యం మరియు పరిశ్రమలు మొదలైన రంగాలలో విశిష్ట సేవలు అందించి విజయాలు సాధించిన వారికి ఈ అవార్డులు ఇస్తారని ఆమె తెలిపారు.జాతి,వృత్తి,లింగ బేధం లేకుండా అందరూ ఈ అవార్డులకు అర్హులని కావున 2026 సంవత్సరానికి ఇచ్చే ఈ పద్మ అవార్డుల కోసం నామినేషన్లు/సిఫార్సులను రాష్ట్రపతి పురస్కార్ పోర్టల్ అవార్డు గో ఇన్ ద్వారా స్వీకరించబడతాయని వెల్లడించారు.నామినేషన్లను 31 జూలై 2025 లోగా పైన పేర్కొన్న పోర్టల్లో అందుబాటులో ఉన్న ఫార్మాట్లో,గరిష్టంగా 800 పదాలకు మించకుండా వివరణాత్మక కథనం రూపంలో పంపించాలని తెలిపారు.అవార్డ్ కు ప్రతిపాదిస్తున్న వ్యక్తి యొక్క విశిష్టమైన మరియు అత్యుత్తమ సేవ/కృషిని స్పష్టంగా తెలియజేయాలని, ఆన్లైన్లో నామినేషన్లు పంపడానికి అవసరమైన సూచనలు అవార్డు.గో.ఇన్ పోర్టల్లో అందుబాటులో ఉన్నాయని,అలాగే నియమ నిబంధనలు పద్మ అవార్డుల వెబ్సైట్:పద్మ అవార్డు. గో ఇన్ లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నామినేషన్ల ఖరారు సమయంలో ప్రతిపాదిత వ్యక్తులు జీవితకాలం పాటు చేసిన కృషికి అత్యంత ప్రశంసనీయులని నిర్ధారించే అంశాలు,సమాజానికి వారి సేవ మరియు సాధనలలోని గొప్పతనం పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.పద్మ అవార్డు దేశంలో రెండవ అత్యున్నత పౌర పురస్కారం అయినందున రాష్ట్ర లేదా జాతీయ స్థాయిలో లేదా వారి సంబంధిత రంగంలో ఇప్పటికే ఏదైనా అవార్డు పొందిన వ్యక్తిని కూడా పరిగణనలోకి తీసుకోవడంజరుగుతుందని, సమాజంలోని బలహీన వర్గాలైన మహిళలు,షెడ్యూల్డ్ కులాలు,షెడ్యూల్డ్ తెగలు, దివ్యాంగులు మొదలైన వారిలో ప్రతిభావంతులను గుర్తించడానికి ఇది ఒక మంచి అవకాశమని పేర్కొన్నారు. డాక్టర్లు శాస్త్రవేత్తలు మినహా ప్రభుత్వ ఉద్యోగులు,ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసేవారు పద్మ అవార్డులకు అర్హులు కారని తెలిపారు.జిల్లాలో పైన పేర్కొన్న రంగాలలో అత్యున్నత,విశిష్ట సేవలు అందించిన వారు 31 జూలై 2025 లోగా రాష్ట్రపతి పురస్కార్ పోర్టల్ దరఖాస్తు చేసుకోవాలని,ముఖ్యంగా మహిళలు,షెడ్యూల్డ్ కులాలు, తెగలు, దివ్యాంగులలోప్రతిభావంతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# కొత్తపల్లి సైదులకు రక్తదాత సుఖీభవ అవార్డు ప్రధానం




**ప్రతి ఇంట్లో ఒక రక్తదాత తయారవ్వాలి-సైదులు....**

హాలియా 16 జూన్( న్యూస్ : 9 ) నల్లగొండ జిల్లా అనుముల మండలం హాలియాలో సుమంగల్ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం తల సేమియా బాధిత పిల్లల కోసం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో కొత్తపల్లి సైదులకు రక్తదాత సుఖీభవ అవార్డును ప్రదానం చేసి సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రక్తదానం చేస్తూ,తన మిత్రులతో,తెలిసిన రక్తదాత సోదరులతో అనేకమందిచే రక్తదానం చేయించినందుకు గాను ఆయన సేవలను గుర్తించి రక్తదాత సుఖీభవ అవార్డును ప్రధానం చేయడం జరిగిందన్నారు.ఈ అవార్డు అందుకోవడంతో భవిష్యత్తులో నాపై మరింత బాధ్యతను పెంచిందని, అలాగే నాతోపాటుగా చుట్టుప్రక్కల ప్రతీ ఒక్కరికి రక్తదానం పట్ల అవగాహన కల్పిస్తానని తెలియజేస్తూ అత్యవసర సమయంలో రక్తం అందుబాటులో లేక చనిపోకుండా తనవంతుగా కాపాడతానని,ప్రతి ఇంట్లో ఒక రక్త దాత తయారు కావాలని కోరారు.ఈ అవార్డులను అందజేసిన అమిర్ ఆలీ ఫౌండేషన్ చైర్మన్ అమిర్ ఆలీకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో రక్తదాన శిబిరాన్ని కుందూరు జానారెడ్డి ప్రారంభించారు,వారి చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేయడం జరిగిందని తెలియజేయడం జరిగింది.ప్రముఖ సామాజిక వేత్త శంషాబాద్ సిద్దు రెడ్డి చేతుల మీదుగా నటుడు ఇంద్రసేన (ఫిల్మ్ హీరో) మరియు జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. మునిర్ తోపాటుగా తదితర ప్రముఖులు పాల్గొని అభినందించడం జరిగింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పౌష్టికాహారం తీసుకోవడం వల్ల టీబి వ్యాధి నియంత్రణ చేయవచ్చు.. వైద్యుల సూచనలు



**కులకచర్ల, జూన్ 16 :** పౌష్టికాహారం తీసుకోవడం వల్ల టీబి వ్యాధిని నియంత్రణ చేయవచ్చని కుల్కచర్ల డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం కులకచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ పేసెంట్లకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాకర్ట్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. టీబీ బారిన పడిన బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. సరైన సమయంలో వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకోవడం ద్వారా వ్యాధిని అరికట్టవచ్చని తెలిపారు. రోగ నిరోధక శక్తిని పెంచుకోవడం ద్వారా టీబి వ్యాధిని నయం చేయవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా ఐదుగురు టీబీ పేషెంట్లకు హెల్త్ అసిస్టెంట్ హకీంపేట్ శ్రీనివాసరావు న్యూట్రిషన్ కిట్లను స్వయంగా ముందుకు వచ్చి అందించారు.

# 18న చెన్నూరులో స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశపరీక్ష





**చెన్నూరు, జూన్ 16:** ప్రస్తుత విద్యా సంవత్సరానికిగాను తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల మండలస్థాయి ప్రవేశ పరీక్షను ఈ నెల 18న చెన్నూరులో నిర్వహించనున్నారు. దీనిద్వారా హకీంపేట స్పోర్ట్స్ స్కూల్, కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్, ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్‌లో 4వ తరగతిలో ప్రవేశాలు కల్పిస్తారు. బుధవారం ఉదయం 10 గంటలకు పోటీలను చెన్నూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించనున్నారు. ఈమేరకు ఎంఈవో రాధా కృష్ణమూర్తి, మండల ఇన్‌చార్జి వ్యాయామ ఉపాధ్యాయుడు ఫణి రాజా వెల్లడించారు. ఈ ప్రవేశపరీక్షలో పాల్గొనే విద్యార్థులు 2016 సెప్టెంబర్ 1 నుంచి 2017, సెప్టెంబర్ 31 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. అదేవిధంగా వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకొని ప్రింట్ కాపీని తీసుకొని రావాలని కోరారు.

# చెట్టును ఢీకొట్టిన కారు.. ఇద్దరు మృతి





**ఆదిలాబాద్:** ఆదిలాబాద్ జిల్లా బీర్సాయిపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన ఈర్ల రాజు తన కుటుంబ సభ్యులతో కలిసి కారులో వస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం ఉట్నూరు మండలం బీర్సాయిపేట వద్ద వారు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. దీంతో ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. క్షతగాత్రులను ఉట్నూర్ దవాఖానకు తరలించారు.

# యోగాతో మానసిక ఆరోగ్యం..

## కాల్వశ్రీరాంపూర్ ఆయూష్ డాక్టర్ నిహారిక



**కాల్వశ్రీరాంపూర్. జూన్ 16 :** యోగా చేయడం వల్ల మానసికంగా, ఆరోగ్యంగా ఉంటామని ఆయుష్ డాక్టర్ నిహారిక అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దశాబ్ది వేడుకల్లో భాగంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వాసుపత్రి ఆయుష్ డాక్టర్ నిహారిక బాల బాలికలకు సోమవారం యోగా తరగతులు నిర్వహించారు .ఈ సందర్భంగా డాక్టర్ నిహారిక మాట్లాడుతూ ప్రతీరోజూ యోగా చేయడం వల్ల అనారోగ్యాలు దరిచేరకుండా ఎప్పుడు ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. మానసికంగా ఎంతో ఉత్సాహంగా ఉంటామన్నారు. యోగా, నడకతో, మెడిటేషన్ తో విద్యార్థులలో ఏకాగ్రత పెరిగి చదువులో ఎంతో ముందుంటారు అన్నారు. ప్రతీ రోజు క్రమం తప్పకుండా పిల్లలతోపాటు పెద్దలు, మహిళలు యువతీ యువకులు యోగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సునీత, పీహెచ్ఎన్ భాగ్యలక్ష్మి, హెచ్ఈఓ శ్రీనివాస్, వినీత్, ఏఎన్ఎం సరోజన, ఆశలు మౌనిక, సరోజన, శారద తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య సమస్యలు నా దృష్టికి తీసుకువస్తే

## వెంటనే పరిష్కారం : కార్పొరేటర్ బొంతు శ్రీదేవి



**చర్లపల్లి, జూన్ 16 :** చర్లపల్లి డివిజన్ పారిశుద్ధ్య పనులను వేగవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్ఎంసీ స్టాడింగ్ కమిటీ సభ్యురాలు, డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని చర్లపల్లి, కుషాయిగూడలో శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్‌ను శానిటరి అధికారి సుదర్శన్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్‌ను స్వచ్ఛ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రతీ ఒక్కరు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకొవాలని ఆమె సూచించారు. డివిజన్‌లోని కాలనీవాసులు స్వచ్ఛత పాటించ డంతోపాటు చెత్త సేకరించే సిబ్బందికే చెత్తను అందించాలని ఆమె సూచించారు. డివిజన్‌లో పారిశుద్ధ్య సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీతరామిరెడ్డి, నాగిళ్ల బాల్‌రెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, గోపాల్‌యాదవ్, భానుచందర్, మల్లేశ్‌లతోపాటు జవాన్లు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సత్వర పరిష్కారానికి కృషి : వెంకట మోహన్‌రావు

**రామవరం, జూన్ 16 :** కొత్తగూడెం ఏరియాలోని పర్సనల్ డిపార్ట్‌మెంట్ పనులను పూర్తి చేస్తామని, ఉద్యోగులను పలుమార్లు కార్యాలయాలకు తిప్పుకోకుండా వారి సమస్యలను త్వరితగతిన పూర్తిచేసేందుకు కృషి చేస్తానని కొత్తగూడెం ఏరియా డిప్యూటీ జీఎం (పర్సనల్) గామలపాటి వెంకట మోహన్‌రావు తెలిపారు. సోమవారం విధుల్లో చేరిన సందర్భంగా పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులు, సిబ్బంది, జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఆయనకు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెంకట మోహన్‌రావు మాట్లాడుతూ.. అందరి సహకారంతో నిజాయితీగా పనిచేస్తూ పనులను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవై పి.ఎం గోవర్ధన హరీష్, సీనియర్ పిఓలు మజ్జి, మురళి, మొహమ్మద్ మాథీన్ హుస్సేన్, జీఎం ఆఫీస్ ఫిట్ సెక్రెటరీలు, ఏఐటీయూసీ యూనియన్ కె.సౌజన్య, ఐఎన్‌టీయూసీ యూనియన్ సీహెచ్.సాగర్, ప్రసాద్, ఉమర్, కిశోర్, అరవింద్, వెంకట రమణ, సౌజన్య, శివ చరిత, పర్సనల్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేధింపులకు భయపడం.. కలిసికట్టుగా ఎదుర్కొంటాం : ఎమ్మెల్సీ



**జగిత్యాల, :** వేధింపులకు తాము భయపడేది లేదని నిజామాబాద్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని నవదుర్గ ఆలయం రెండో వార్షికోత్సవం సందర్భంగా స్థానిక మహిళలతో కలిసి కుంకుమ పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవితకు ఆలయ అర్చకులు సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ%ో% బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా తమ నేతలపై ప్రభుత్వం వేధింపులకు పాల్పడుతుందని, ఇలాంటి వేధింపులకు తాము భయపడబోమని, ధైర్యంగా అందరం కలిసికట్టుగా ఎదుర్కొంటామన్నారు. వానాకాలం పంట సీజన్ మొదలైందని, రైతులు రైతు భరోసా సాయం కోసం ఎదురు చూస్తున్నార్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ) అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకసారి మాత్రమే రైతు భరోసా ఇచ్చిందని, అది కూడా 60శాతం మంది రైతులకే ఇచ్చిందని, మిగిలిన 40శాతం మందికి ఎప్పుడు రైతు భరోసా ఇస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. నిరుడు యాసంగిలో ఇచ్చినట్టు మూడు ఎకరాల భూమి ఉన్న రైతులకే భరోసా ఇస్తారా.. లేదా రైతులందరికీ వర్తింపజేస్తారా.. అనే దానిపై స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతులకు, ప్రజలకు ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. రైతు భరోసా సహా అన్ని హామీలను నెరవేర్చకుండా ఇచ్చిన మాట తప్పిందన్నారు. కనీసం వృద్ధులకు ఇచ్చే పింఛన్లు కూడా పెంచిన పాపాన పోలేదని, మహిళలకు రూ.2,500 ఇవ్వలేదని.. ఇలా అన్ని హామీలను కాంగ్రెస్ ఎగవేసిందన్నారు. మాట్లాడుతూ%ో% బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా తమ నేతలపై ప్రభుత్వం వేధింపులకు పాల్పడుతుందని, ఇలాంటి వేధింపులకు తాము భయపడబోమని, హామీల అమలుపై, సర్కారు చేస్తోన్న అక్రమాలపై ప్రశ్నిస్తున్నామని, తమ పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్, హరీశ్ రావు లకు నోటీసులు ఇచ్చిన ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తోందన్నారు. ఇటీవలే కాళేశ్వరం కమిషన్ పేరుతో కేసీఆర్ ను విచారించగా, తాజాగా కేటీఆర్ ను సైతం ఏసీబీ విచారిస్తోందన్నారు .తాయు వేధింపులకు భయపడే వారం కాదని, కేటీఆర్ విచారణకు హాజరయ్యారన్నారు. కేటీఆర్ విచారణ సందర్భంగా ప్రభుత్వం తెలంగాణ భవన్ కు తాళం వేయడం దుర్మార్గమని, తమ కార్యక ర్తలు, నాయకులను బయటికి రానివ్వకుండా అడ్డుకోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. రైతు భరోసా సహా అన్ని హామీలను నెరవేర్చకుండా ఇచ్చిన మాట తప్పిందన్నారు. తమ పార్టీ లోపాలను సవరించుకుంటామని, తమ మీద ఎవరైనా దాడికి వస్తే కలిసికట్టుగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. కాగా, తమ పార్టీ ఎంపీ దామోదర్ రావు ఎంపీ లాడ్స్ నుంచి రూ.90 లక్షలు నవదుర్గ ఆలయ అభివృద్ధి కోసం ఇచ్చారన్నారు. అలాగే జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దావ వసంత సురేష్ మరో రూ.10 లక్షలు ఇచ్చారన్నారు.

# చెత్త రహిత పట్టణంగా హుస్నాబాద్..

## ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తి





**హుస్నాబాద్ టౌన్, జూన్ 16 :** హుస్నాబాద్ పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దుకునేందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ తాటి మల్లికార్జున గౌడ్ కోరారు. హుస్నాబాద్‌లోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న మంచినీటి ట్యాంకును కమిషనర్‌తోపాటు పలువురు సిబ్బంది సోమవారం క్లోరినేషన్ చేసి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తాటి మల్లికార్జున గౌడ్ ప్రజలతో మాట్లాడుతూ.. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు మున్సిపల్ సిబ్బందితో సహకరించాలని కోరారు. ఇండ్లలో తడి, పొడి, హానికరమైన చెత్తను వేరువేరుగా మున్సిపల్ వాహనాలకు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తడి చెత్తను ఇళ్లలోనే సేంద్రియ ఎరువుగా మార్చుకొని మొక్కలకు వేయాలని.. తద్వారా చెత్త ఉత్పత్తి తగ్గిపోతుందనే విషయాన్ని ప్రజలు గ్రహించాలని కమిషనర్ మల్లికార్జున గౌడ్ సూచించారు. చెత్తను మురికి కాలువలలో కానీ.. చుట్టుపక్కల గానీ వేయకుండా మున్సిపల్ వాహనాలకే ఇవ్వడం వల్ల పట్టణం పరిశుభ్రంగా ఉంటుందనే విషయాన్ని ప్రజలు గుర్తించాలని కమిషనర్ మల్లికార్జున గౌడ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సంపత్ రావు, టీఓ రోహిత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల్ ఎల్లం, పర్యావరణ అధికారి డి. రవికుమార్‌తో పాటు పలువురు వార్డు అధికారులు పాల్గొన్నారు.

# కర్రలు, కత్తులతో అటవీశాఖ అధికారులపై తిరగబడ్డ ఆదివాసులు



**ఏటూరు నాగారం :** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం రొయ్యూరు సమీపంలోని అడవిలో ఆదివాసులు వేసుకున్న గుడిసెలను కూల్చివేసినందుకు వచ్చిన అటవీశాఖ అధికారులపై కత్తులు, కర్రలతో ఆదివాసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తిరగబడ్డారు. గుడిసెలను అధికారులు తీసుక వచ్చిన జెసిబి, ట్రాక్టర్లను వెనక్కి పంపించారు. అటవీ శాఖ అధికారుల తీరుపై ఆదివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రొయ్యూరు గ్రామానికి చెందిన కొంతమంది ఆదివాసులు సమీపంలోని పోడు భూమిలో గత ఏడాది గుడిసెలు వేసుకున్నారు. తరచూ అటవీ శాఖ అధికారులు ఇబ్బంది పెడుతున్నప్పటికి తమకు నివాసానికి గుడిసెలు వేసుకున్నామని చెప్పుకుంటూ వచ్చారు. కాగా, సోమవారం ఉదయం సుమారు 60 నుంచి 80 మంది అటవీశాఖ అధికారులు, ఉద్యోగులు, 20 మంది పోలీసుల సహాయంతో అక్కడికి వెళ్లి గుడిసెలను తొలగించే ప్రయత్నం చేశారు. దీంతో ఆదివాసులు అటవీశాఖ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసి గుడిసెల కూల్చివేతను అడ్డుకున్నారు. జెసిబికి అడ్డుపడ్డారు. కర్రలు, కత్తులతో తిరగబడ్డారు. గుడిసెల కూల్చివేత పాల్పడితే తాము ఆత్మహత్య చేసుకుంటామంటూ ఒకరు పెట్రోల్ మీద పోసుకునే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో ఉద్యోగిపై పెట్రోల్ పడింది. సుమారు రెండు గంటల పాటు అటవీ శాఖ అధికారులు, ఆదివాసీల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. విధి లేని పరిస్థితిలో అటవీ శాఖ అధికారులు వెనుదిరిగారు. ఛత్తీస్‌గఢ్ నుంచి ఇక్కడికి వచ్చి అడవిని పోడు చేసుకుంటూ నివాసాలు ఏర్పాటు చేసుకుంటే పట్టించుకోని అటవీశాఖ అధికారులు తాము ఉండేందుకు గుడిసెలు వేసుకుంటే ఇబ్బంది పెడుతున్నారంటూ ఆదివాసులు గొల్లుమంటున్నారు. అటవీశాఖ అధికారుల తీరుపై ఉన్నతాధికారులు స్పందించారని తమకు రక్షణ కల్పించాలని గుడిసెలను కూల్చివేసే ప్రయత్నం చేస్తే తాము ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

# బ్లాక్‌మెయిల్, అత్యాచార యత్నం కేసులో కేరళ పూజారి అరెస్టు



**బెంగుళూరు:** ఓ మహిళను బ్లాక్‌మెయిల్ చేసి, ఆమెపై అత్యాచారయత్నానికి ప్రయత్నించిన కేరళ పూజారికర్నాటక పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో పరారీలో ఉన్న మరో పూజారి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. అరెస్టు చేసిన వ్యక్తిని అరుణ్‌గా గుర్తించినట్లు పోలీసులు చెప్పారు. కేరళలోని పెరింగొట్టుకుర ఆలయంలో అతను పూజారిగా చేస్తున్నారు. ఆ ఆలయంలోని ప్రధాన పూజారిగా ఉన్న ఉన్ని దామోదరన్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న బాధితురాలికి.. ఆ గుడికి వెళ్లాలంటూ ఆమె మిత్రులు సలహా ఇచ్చారు. బెంగుళూరుకు చెందిన ఆ మహిళ.. ఆలయానికి చెందిన వీడియోను చూసి ఆ గుడికి వెళ్లాలని నిర్ణయించుకున్నది. ప్రత్యేక పూజలు నిర్వహిస్తే తన ఆర్థిక ఇబ్బందులు తొలిగిపోతాయని ఆమె భావించింది. పూజ చేసేందుకు ఆలయానికి వెళ్లిన సమయంలో బాధితురాలికి నిందితుడు పరిచయం అయ్యాడు. పూజారులతో సంప్రదింపులు జరిపిన తర్వాత వారిపై బాధితురాలికి నమ్మకం కలిగింది. అయితే ఆ తర్వాత వాట్సాప్ వీడియో కాల్స్ చేస్తూ ఆమెతో అసభ్యంగా ప్రవర్తించారు పూజారులు. ఆమె దయనీయ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, చేతబడి చేస్తానని బెదిరించారు. గుడికి పిలిచి సహకరించాలని ఆమెను బెదిరించారు. అసంబద్ధమైన శృంగారం చేయాలని వాళ్లు బలవంతం చేసినట్లు ఆమె తన ఫిర్యాదులో తెలిపారు. తనకు తమిళం, కన్నడ భాషలు తెలుసు అని ఆమె పోలీసులకు చెప్పింది. పూజ చేస్తామని చెప్పి ఆ పూజారులు 24 వేలు డిమాండ్ చేశారు. ఆమె మొబైల్ నెంబర్ తీసుకున్నారు. అరుణ్, ఉన్ని దమోదరన్ పూజారులు ఆ తర్వాత ఆమెకు పదేపదే కాల్స్ చేశారు. మీ కుటుంబంపై చేతబడి చేశారని, దాన్ని పోగొట్టేందుకు పూజలు చేస్తామని ఆ మహిళను నమ్మించారు. తన ఆదేశాలు ఫాలో కావాలని ఆమెను ఆదేశించారు. నిందితుడు న్యూడ్ కాల్ చేసి.. బాధితురాలిని కూడా నగ్నంగా వీడియో కాల్ చేయాలన్నాడు. దీనికి ఆమె ఒప్పుకోలేదు. పిల్లలపై చేతబడి చేస్తానని మళ్లీ బెదిరించి, ఆమెను లొంగిపోవాలన్నాడు. ప్రత్యేక పూజల కోసం కేరళకు రావాలని పూజారి మళ్లీ బెదిరించాడు. బ్లాక్ మ్యాజిక్ భయంతో కేరళకు వెళ్లిందామె. పూజలు చేసిన తర్వాత ఆ మహిళను కారులో అడవికి తీసుకెళ్లారు. ఆమెతో శృంగారం చేసేందుకు ప్రయత్నించారు. పూజ పూర్తి అయ్యేందుకు ఇది తప్పదన్నారు. అయితే వారి నుంచి తప్పించుకున్న ఆ మహిళ.. బెంగుళూరులోని బెల్లాందుర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ కేసులో విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు చెప్పారు.

# జనగణనకు గెజిట్ విడుదల చేసిన కేంద్రం



ఎంతోకాలంగా వాయిదాపడుతూ వస్తున్న జనగణన ( ప్రక్రియ వచ్చే ఏడాది ప్రారంభం కానున్నది. దేశంలో 16 ఏండ్ల తర్వాత చేపడుతున్న ఈ జనగణనకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ సోమవారం విడుదలైంది. కేంద్ర హోం శాఖ ఈ గెజిట్‌ను విడుదల చేసింది. రెండు దశల్లో జరుగనున్న ఈ ప్రక్రియ మొత్తంగా 16వదికాగా, స్వాతంత్ర్యానంతరం చేపట్టబోయే 8వ జన గణన. 2027 మార్చి 1వ తేదీ నాటికి ఇది పూర్తి కానుంది. తొలి దశలో భాగంగా హిమాలయ ప్రాంతాలైన జమ్ముకశ్మీర్, లద్దాఖ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లో 2026, అక్టోబర్ 1 నుంచి, రెండో దశలో భాగంగా 2027, మార్చి 1 నుంచి దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో జన గణనను చేపట్టనున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సోమవారం ప్రకటించింది. ఈ సారి జనగణనతోపాటు కుల గణననూ చేపడుతున్నారు. ఇందుకోసం మొత్తం 34లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు, 1.34లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ అంతా ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిటల్ రూపంలోనే సాగుతుందని కేంద్ర హోంశాఖ వెల్లడించింది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదుచేసే వెసులుబాటునూ కల్పిస్తున్నారు. డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు పేర్కొంది. సెక్షన్ 3, జనగణన చట్టం, 1948 ప్రకారం జన-కులగణనను చేపట్టనున్నట్లు వివరించింది. 16 ఏండ్ల తర్వాత..దేశంలో జనగణనను పదేండ్లకోసారి నిర్వహిస్తారు. చివరిసారిగా 2011లో ఈ ప్రక్రియను చేపట్టారు. రెండు విడుతల్లో ఈ ప్రక్రియ జరిగింది. వాస్తవానికి 2021లోనే జన గణనను నిర్వహించాలి. అయితే, కొవిడ్ కారణంగా ఈ ప్రక్రియ వాయిదా పడింది. అయితే, ఇప్పుడు 16 ఏండ్ల తర్వాత తొలిసారిగా జనాభా గణనను నిర్వహించనున్నారు. దీంతోపాటు తొలిసారిగా కులగణనను కూడా చేపట్టనున్నారు. దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటే కులగణనను కూడా చేపట్టనున్నట్టు గత నెలలో కేంద్రం వెల్లడించడం తెలిసిందే. కాగా జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి ఇప్పటికే 30కి పైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్టు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. అందులో ఓ కొత్త ప్రశ్న కూడా ఉంది. అదే ఈ జనగణన ప్రత్యేకత. దేశంలో 1872 నుంచి జనగణన చేస్తున్నారు. జనాభా లెక్కల సేకరణలో భాగంగా 1931 నుంచి ఒకే విధమైన ప్రశ్నలే అడుగుతూ వస్తున్నారు. అయితే 1951 నుంచి ఇప్పటి వరకు అడగని ఒక ప్రశ్న ఈసారి జనగణనలో అడుగుతారు. అదే మీ కులం ఏంటి? అని. ఇందులో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల గురించి సమాచారం ఇంతకు ముందే ఉంది. అయితే ఈసారి జనగణనలో ప్రతి ఒక్కరికీ తమ కులం గురించి చెప్పే ఆప్షన్ ఉంటుంది. జనాభా లెక్కల సేకరణలో ఈసారి వస్తున్న పెద్ద మార్పు ఇదే. 1931 తర్వాత ఇప్పుడు జనగణన, కులగణనను ఒకేసారి చేపడుతున్నారు.

## రాష్ట్రంలో నడిసేటివన్నీ డైవర్షన్ పాలిటిక్సే..
# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



### హామీలన్నీ ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

**జగిత్యాల, జూన్ 16 :** అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టిందని, నడిసేటివన్నీ డైవర్షన్ పాలిటిక్స్ అని నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కవిత స్పష్టం అన్నారు. జిల్లా కేంద్రంలోని నవదుర్గ ఆలయం రెండో వార్షికోత్సవం సందర్భంగా స్థానిక మహిళలతో కలిసి కుంకుమ పూజలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, జిల్లా మాజీ జెడ్పీ చైర్పర్సన్ దావ వసంతతో కలిసి పాల్గొన్నారు. అంతకు ముందు సంప్రదాయ బద్ధంగా ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ తమ పార్టీ ఎంపీ దామోదర్ రావు, ఎంపీ లాడ్స్ నుంచి రూ.90 లక్షలు ఆలయ అభివృద్ధి కోసం ఇచ్చారని, అలాగే జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దావ వసంత మరో రూ.10 లక్షలు ఇచ్చారన్నారు.రాష్ట్రంలో వానాకాలం పంట సీజన్ మొదలైందనీ, రైతులు రైతు భరోసా సాయం కోసం ఎదురు చూస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకసారి మాత్రమే రైతు భరోసా ఇచ్చిందన్నారు. అది కూడా 60 శాతం మంది రైతులకే ఇచ్చిందని, మిగిలిన 40 శాతం మందికి ఎప్పుడు రైతు భరోసా ఇస్తారో ప్రభుత్వం చెప్పాలనీ డిమాండ్ చేశారు. నిరుడు యాసంగిలో ఇచ్చినట్టు మూడు ఎకరాల భూమి ఉన్న రైతులకే భరోసా ఇస్తారా, రైతులందరికీ ఇస్తారా అనే దానిపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలన్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతులకు, ప్రజలకి ఎన్నో హామీలిచ్చి అందరినీ మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. రైతు భరోసా సహా అన్ని హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం మోసం చేసిందన్నారు. పింఛన్లు పెంచలేదని, మహిళలకు రూ.2,500 ఇవ్వలేదనీ, ఇలా అన్ని హామీలను కాంగ్రెస్ ఎగవేసిందన్నారు. హామీల అమలుపై, సర్కారు చేస్తోన్న అక్రమాలపై ప్రశ్నిస్తున్నామని మా పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు లకు నోటీసులు ఇచ్చి ఈ ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తోందన్నారు.మొన్ననే కాళేశ్వరం కమిషన్ పేరుతో కేసీఆర్ ని విచారణ చేసిందని, సోమవారం కేటీఆర్ ని ఏసీబీ విచారిస్తోందన్నారు. మేం వేధింపులకు భయపడే వాళ్ళం కాదనీ, కేటీఆర్ విచారణకు హాజరయ్యారని పేర్కొన్నారు. కేటీఆర్ విచారణ సందర్భంగా ఈ ప్రభుత్వం తెలంగాణ భవన్ కు తాళం వేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు. మా కార్యకర్తలు, నాయకులను బయటికి రానివ్వకుండా అడ్డుకోవడం దారుణమని, మా పార్టీ కలిసికట్టుగా ఎదుర్కొంటామన్నారు. అనంతరం కుంకుమ పూజలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# బస్సు కోసం రోడ్డెక్కిన విద్యార్థులు.. నర్సాపూర్‌లో రోడ్డుపై బైఠాయించి ఆందోళన



**నర్సాపూర్, జూన్ 16:** స్కూల్‌కు వెళ్లేందుకు బస్సు సదుపాయం కల్పించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు రోడ్డెక్కారు. గతంలో మూడు బస్సులు ఉండగా.. ఈ విద్యా సంవత్సరంలో ఒక్క బస్సు కూడా నడపకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ఈ ఘటన మెదక్ జిల్లా నర్సాపూర్ మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే.. మెదక్ జిల్లా నర్సాపూర్ మండల పరిధిలోని జక్కపల్లి గ్రామ సమీపంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌కు మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థులు ఈ పాఠశాలకు వస్తుంటారు. దీంతో నర్సాపూర్ నుంచి జక్కపల్లి మోడల్ స్కూల్ వరకు ఉదయం మూడు బస్సులు, సాయంత్రం బస్సులు నడిచేవి. కానీ ఈ విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్క బస్సు కూడా నడపలేదు. దీనిపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం నర్సాపూర్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా వారు బైఠాయించి ఆందోళనకు దిగారు.నర్సాపూర్ నుంచి మోడల్ స్కూల్ వరకు బస్సు సర్వీసులను నడిపించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయించిన నినాదాలు చేశారు. దీంతో చాలాసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడారు. బస్సు సౌకర్యం గురించి డిపో మేనేజర్‌ను అడిగితే.. ఈ నెల 20వ తేదీ తర్వాత వేస్తామని చెబుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్సై జగన్నాథంతో తెలిపారు. బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల అధిక డబ్బులు వెచ్చించి ఆటోల్లో వెళ్లాల్సి వస్తుందని.. డబ్బులు పెట్టలేని వారు ఇంటికే పరిమితం కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో డిపో మేనేజర్‌తో ఎస్సై జగన్నాథం మాట్లాడి రేపటి నుంచే బస్సు సర్వీసులు నడిపించాలని సూచించారు. దీనికి డిపో మేనేజర్ ఒప్పుకోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు సమ్మె విరమించారు.

# కండక్టర్ లేకుండానే బయల్దేరిన బస్సు..
## ప్రయాణికులు చెప్పడంతో తిరిగి బస్టాండ్‌కు తీసుకెళ్లిన డ్రైవర్!



**గోదావరిఖని :** విధి నిర్వహణలో ఓ ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వహించాడు. ఆ బస్సులో తనతో పాటు రావాల్సిన కండక్టర్ వచ్చాడో లేడో కూడా పట్టించుకోకుండానే బస్సును స్టార్ట్ చేసి వెళ్లిపోయాడు. కొద్దిదూరం వెళ్లాక కండక్టర్ ఎక్కలేదనే విషయాన్ని ప్రయాణికులు గమనించి చెప్పడంతో తిరిగి బస్టాండ్‌కు బస్సును తీసుకెళ్లాడు. గోదావరిఖని డిపో పరిధిలో సోమవారం ఈ ఘటన జరిగింది.వివరాల్లోకి వెళ్తే.. గోదావరిఖని బస్టాండ్ నుంచి కరీంనగర్‌కు వెళ్లే ఎక్స్‌ప్రెస్ %ుూ%027 0286 ( గోదావరిఖని డిపో) బస్సు సోమవారం ఉదయం 11 గంటలకు బయల్దేరాల్సి ఉంది. అయితే హడావుడిగా వచ్చిన బస్సు డ్రైవర్ బస్సును స్టార్ట్ చేసి వెళ్లిపోయాడు. కొద్దిదూరం వెళ్లిన తర్వాత టికెట్లు తీసుకోవడానికి ఎవరూ రాకపోవడంతో పలువురు ప్రయాణికులు అనుమానంతో.. మీరే టికెట్ ఇస్తారా? అని బస్సు డ్రైవర్‌ను అడిగారు. దానికి కండక్టర్‌నే టికెట్లు ఇస్తాడని బదులిచ్చాడు. దానికి మరి బస్సులో కండక్టర్ లేడు కదా అని ప్రయాణికులు ఎదురు ప్రశ్నించడంతో బస్సు డ్రైవర్ షాకయ్యాడు. వెంటనే బస్సును ఆపి.. తిరిగి బస్టాండ్‌కు తీసుకొచ్చాడు.ఈ ఘటనపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కండక్టర్ ఎక్కాడో లేదో కూడా చూడకుండా విధిలో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలా అని ప్రశ్నించారు. ఇలాంటి ప్రవర్తనతో బస్సు నడిపి ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని నిలదీశారు. సంబంధిత డ్రైవ ర్‌పై గోదావరిఖని బస్ డిపో మేనేజర్‌కు ప్రయా ణికులు ఫిర్యాదు చేశారు.

## కుమ్మరిగూడలో తాగునీటి గోస..
### నాలుగు రోజులుగా భగీరథ నీళ్లు బంద్!



**షాబాద్, జూన్ 16:** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని కుమ్మరిగూడ గ్రామంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తప్పడం లేదు. గత నాలుగు రోజులుగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో సోమవారం గ్రామపంచాయతీ సిబ్బంది ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారు. గ్రామంలో ఉన్న రెండు బోర్లు కాలిపోవడంతో పాటు, మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో తాగునీటి కోసం బిందెలు పట్టుకొని ప్రజలు ట్యాంకర్ల వద్దకు పరిగెత్తుతున్నారు.గ్రామానికి వచ్చిన నీటి ట్యాంకర్ ఒక ఇంటికి రెండు బిందెలు చొప్పున నీటిని అందిస్తుండటంతో తమకు నీరు సరిపోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ హయంలో ఏనాడు కూడా ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడలేదని, కాంగ్రెస్ పాలనలో మాత్రం తాగునీటి బాధలు తప్పడం లేదని మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి గ్రామంలో తాగునీటి సరఫరా బోర్లను మరమ్మత్తులు చేయించాలని.. తాగునీటి ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

## అత్యుత్సాహం.. కస్టమర్లను బలవంతంగా పంపించేసి..
# నిలోఫర్ కేఫ్‌ను మూసివేసిన పోలీసులు




**హైదరాబాద్** పోలీసులు మరోసారి అత్యుత్సాహం చూపించారు. తెలంగాణ భవన్ సమీపంలో బంజారాహిల్స్‌లోని రోడ్డు నంబర్ 12లో ఉన్న నిలోఫర్ కేఫ్‌ను ఉన్నపళంగా మూసివేయించారు. కేఫ్ లోపల ఛాయ్ తాగుతున్న కస్టమర్లను కూడా బలవంతంగా బయటకు నెట్టుకొచ్చి అక్కడి నుంచి పంపించేశారు.ఫార్ములా ఈ కార్ రేసు కేసులో విచారణ భాగంగా హైదరాబాద్ బంజారా హిల్స్‌లోని ఏసీబీ కార్యాలయానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులతో పాటు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు తెలంగాణ భవన్ నుంచి బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయం గేటు వద్దే బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ కార్యకర్తలు నిలోఫర్ కేఫ్ దగ్గర గుమిగూడే అవకాశం ఉందని భావించిన పోలీసులు అత్యుత్సాహం చూపించారు.

## నిబంధనలు పాటించని ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

**షాద్‌నగర్ టౌన్, జూన్16:** ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ విక్రయిస్తున్న నారాయణ, మేధా పాఠశాలలను సోమవారం తనిఖీ చేసి పాఠశాల ముందు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, నోట్ బుక్స్, టై బెల్టులు విక్రయిస్తూ విద్యను వ్యాపారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పాఠశాలల్లోని విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్, నోట్ బుక్స్ వంటి వస్తువులను తప్పకుండా తమ వద్దనే కొనాలని పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులకు చెప్పడం సరికాదన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందిస్తామని చెబుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందిస్తామని చెబుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని అన్నారు.

## సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సి.హెచ్.ప్రియాంక



**హైదరాబాద్, జూన్ 16 :** సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమిషనర్ గా సి.హెచ్.ప్రియాంక ఇవాళ బాధ్యతలు స్వీకరించారు. ఆ శాఖ స్పెషల్ కమిషనర్ గా ఉన్న డా.హరీష్ ను తెలంగాణ జెన్కో ఎండీ గా బదిలీ చేసి మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ డిప్యూటీ సెక్రటరీ గా ఉన్న సి.హెచ్. ప్రియాంక ను సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.ఇవాళ ఉదయం సచివాలయంలో డా.హరీష్ నుండి ప్రభుత్వ సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ సెక్రటరీగా, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ తో పాటు తెలంగాణా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ గా బాధ్యతలను స్వీకరించారు.స్పెషల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రియాంకకు సమాచార శాఖ, ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్, మీడియా అకాడమీ అధికారులు అభినందనలు తెలిపారు. అదేవిధంగా జెన్కో ఎండీ గా వెళ్లిన డా.హరీష్ కు ఘనంగా వీడ్కోలు పలికారు. స్పెషల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సమాచార శాఖ కార్యక్రమాలు, పనితీరుపై అధికారులతో సమీక్షించారు.

# అమెరికాలో కాల్పులు..
## చిన్నారి సహా ముగ్గురు మృతి




**అమెరికా** అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం రేగింది. ఉటా రాష్ట్రంలోని సెంటెనియల్ పార్క్ లో జరిగిన ఈ ఘటనలో ఎనిమిది నెలల చిన్నారి సహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. ఆదివారం రాత్రి వెస్ట్‌ఫెస్ట్ కార్నివాల్‌లో కాల్పులు జరిగినట్లు వెస్ట్ వ్యాలీ సిటీ పోలీసులు తెలిపారు. ‘సెంటెనియల్ పార్క్‌లో జరుగుతున్న వెస్ట్‌ఫెస్ట్‌లో కాల్పులు జరిగాయి’ అని పోలీసులు ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ ఘటనలో 8 నెలల చిన్నారి సహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక మీడియా తెలిపింది. మరో ఇద్దరు గాయపడినట్లు వెల్లడించింది. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డ ఇద్దరిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మమ్మల్ని తీసుకెళ్లండి’.. ఇరాన్‌లో భయం గుప్పిట్లో భారత విద్యార్థులు



**ఇజ్రాయెల్-ఇరాన్** మధ్య దాడులు, ప్రతిదాడులతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమవుతున్నాయి. పేలుడు శబ్దాలు, సైరన్ల మోతతో ఇరాన్ నిరంతరం అట్టుడుకుతోంది. దాంతో అక్కడున్న భారత విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తాము నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. వీలైనంత త్వరగా తమను తీసుకెళ్లాలని భారత ప్రభుత్వాన్ని కోరుతున్నారు ‘శుక్రవారం తెల్లవారుజామున భారీ పేలుడు శబ్దాలతో నేను నిద్రలోంచి ఉలిక్కిపడి లేచా. నాతోపాటు చాలామంది బేస్‌మెంట్‌కు పరుగులు తీశాం. అప్పటి నుంచి మాకు నిద్రలేని రాత్రులే మిగిలాయి. ప్రతి రాత్రి పేలుడు శబ్దాలు వినిపిస్తూనే ఉన్నాయి. మేం ఉంటున్న ప్రాంతానికి కేవలం 5 కిలోమీటర్ల దూరంలోనే పేలుడు సంభవించినట్లు తెలిసింది’ అని భారత్‌కు చెందిన మెడిసిన్ విద్యార్థి ఇంతిసాల్ మొహిదీన్ చెప్పాడు 22 ఏళ్ల ఇంతిసాల్ టెహ్రాన్‌లోని షాహిద్ యూనివర్సిటీలో ఎంబీబీఎస్ చదువుతున్నాడు. ఆ యూనివర్సిటీలో అతడితోపాటు దాదాపు 350 మంది భారత విద్యార్థులున్నారు. అదేవిధంగా ‘ఇక్కడ పరిస్థితి ఏం బాలేదు. రోజూ కాల్పుల శబ్దాలు వినిపిస్తున్నాయి. తాగునీటిని కూడా భద్రపర్చుకోవాలని అధికారులు చెబుతున్నారు. వైద్యులుగా మారేందుకు ఇక్కడికి వచ్చాం. కానీ ఇప్పుడు ప్రాణాలు దక్కించుకునేందుకు ప్రయత్నించాల్సి వస్తోంది. మమ్మల్ని కాపాడండి ప్లీజ్’ అని మరో విద్యార్థి ఫైజాన్ నబీ ఆవేదన వెలిబుచ్చాడు.ఇలా ఇరాన్‌లో ఉన్న భారత విద్యార్థులు ఎవరిని కదిలించినా తమ భయాల గురించే పంచుకుంటున్నారు. ఈ పరిణామాలపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. ‘ఇరాన్‌లో ఉద్రిక్త పరిస్థితిని అక్కడి భారత ఎంబసీ నిరంతరం గమనిస్తోంది. భారత విద్యార్థుల భద్రత కోసం చర్యలు తీసుకుంటోంది. కొంతమంది విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించింది. కమ్యూనిటీ నాయకులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం’ అని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటన చేసింది.పరిస్థితి మరింత తీవ్రంగా మారితే విద్యార్థులను భారత్‌కు తరలిస్తామని విదేశాంగ శాఖ తెలిపింది. ఈ విషయమై ఇప్పటికే ఇరాన్ అధికారులతో సంప్రదింపులు జరిపినట్లు వెల్లడించింది. భారత విద్యార్థుల తరలింపునకు టెహ్రాన్ అంగీకరించినట్లు చెప్పింది. అయితే ప్రస్తుతం గగనతలం మూసినందున.. భూసరిహద్దుల మీదుగా తీసుకెళ్లవచ్చని చెప్పినట్లు తెలిపింది.

## మాపై అణు బాంబులు వేస్తే ఇజ్రాయెల్‌పై పాక్ ప్రతిదాడి చేస్తుంది : ఇరాన్



**ఇజ్రాయెల్-ఇరాన్** దేశాల మధ్య జరుగుతున్న దాడులు, ప్రతిదాడులతో ప్రస్తుతం పశ్చిమాసియా ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఇజ్రాయెల్ తమపై అణుబాంబును ప్రయోగిస్తే పాకిస్థాన్ రంగంలోకి దిగి ఇజ్రాయెల్‌పై అణుదాడి చేస్తుందని ఇరాన్ పేర్కొంది. ఈ మేరకు ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ జనరల్ మొహసిన్ రెజాయి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఇరాన్ ప్రభుత్వం అధీనంలోని ఓ టెలివిజన్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రెజాయి మాట్లాడారు. ‘ఇజ్రాయెల్ మాపై అణుదాడి చేస్తే.. పాకిస్థాన్ ఇజ్రాయెల్‌పై అణుబాంబును ప్రయోగిస్తుంది. ఈ మేరకు పాకిస్థాన్ నుంచి మాకు హామీ ఉంది’ అని మొహసిన్ వ్యాఖ్యానించారు. కాగా మొహిసిన్ ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్‌లో సభ్యుడిగా కూడా ఉన్నారు.టర్కీ, సౌదీ అరేబియా, పాకిస్థాన్ తదితర దేశాలతో కలిసి ఇస్లామిక్ ఆర్మీని ఏర్పాటు చేయాలని మొహసిన్ ప్రతిపాదించారు. కానీ ఆయా దేశాలు ఇరాన్ యూనిఫామ్ వేసుకోవడానికి సిద్ధంగా లేవని వ్యాఖ్యానించారు. ఒక్క ఇస్లామిక్ దేశమైనా ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపితే రాత్రికి రాత్రే ప్రాంతీయ బలాబలాలు మారిపోతాయన్నారు.కాగా ప్రపంచంలో ప్రస్తుతం అణ్వాయుధాలున్న దేశాల జాబితాలో ఇజ్రాయెల్, పాకిస్థాన్ దేశాలు స్థానం దక్కించుకొన్నాయి. ఈ జాబితాలో ఇప్పటికేఅమెరికా ,రష్యా,ఫ్రాన్స్,భారత్, ఉత్తర కొరియా ఉన్నాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# విద్యార్థులకు ఫీజుల్లో రాయితీలు కల్పించాలి : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**చర్లపల్లి, జూన్ 16 :** కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులకు ఫీజులలో రాయితీలు కల్పించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి కాలనీల సమాఖ్య ఆధ్వర్యంలో పేద, మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేటర్, ప్రైవేట్ విద్యాసం స్థల్లో ఫీజులలో రాయితీ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కొరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారుఈ సందంర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని సూచించారు. ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలో కార్మిక, పేద, మధ్య తరగతి కుటుంబాలు అధికంగా ఉన్నాయన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థులకు ఫీజులలో రాయితీలు కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ అధ్యక్షుడు ఎంపెల్లి పద్మారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నేమూరి మహేశ్‌గౌడ్, అనిలారెడ్డి, భాగ్యలక్ష్మి, కళావతి, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల నిధుల కేటాయింపులో తెలంగాణకు అన్యాయం



**వరంగల్:** తెలంగాణలో నిర్వహించే గోదావరి పుష్కరాలపై కేంద్రప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని మంత్రి కొండా సురేఖఆరోపించారు. గోదావరి పుష్కరాల నిధుల కేటాయింపులో తెలంగాణకు అన్యాయం జరిగిందని అన్నారు. కేంద్రప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాలను సమానంగా చూడాలని కోరారు. దేవాదాయ శాఖ మంత్రిగా నిధుల కేటాయింపుపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాస్తానని తెలిపారు. ఇవాళ(సోమవారం) వరంగల్ జిల్లాలో మంత్రి కొండా సురేఖ పర్యటించారు.ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సత్యశారదాదేవి, మేయర్ గుండు సుధారాణి, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి కొండా సురేఖ మాట్లాడారు.బీఆర్ఎస్ హయాంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో తట్టెడు మట్టి కూడా పోయలేదని మంత్రి కొండా సురేఖ చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. భూ కబ్జాదారులే గతంలో పరిపాలన చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. పేదల కలలు సాకారం కావాలంటే ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.. ఎందుకంటే




**హైదరాబాద్:** తెలంగాణ హైకోర్టులో నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్‌రెడ్డి, అనిరుద్‌రెడ్డి, మురళినాయక్‌లు పిల్ దాఖలు చేశారు. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందంటూ ఎమ్మెల్యేలు పిల్ వేశారు. ఈ పిటీషన్‌పై సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ఖాజాగూడలోని సర్వే నెం.119, 122లో ఉన్న 27.18 ఎకరాల భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించారని న్యాయవాది కోర్టుకు వివరించారు.సర్వే నెంబర్‌ని మార్చి పోరంబోకు భూమిని ఆక్రమించారని పిల్‌లో ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. 2023లో రంగారెడ్డి కలెక్టర్ నిరభ్యంతర పత్రం జారీ చేయడంతో జీహెచ్ఎంసీ భవన నిర్మాణాలకు అనుమతి ఇచ్చిందని న్యాయవాది తెలిపారు. ప్రస్తుతం ఆ స్థలంలో 8 టవర్లలో ఒక్కో దాంట్లో 47 అంతస్థులు నిర్మిస్తున్నారని న్యాయవాది చెప్పారు. ఖాజాగూడ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు ఉన్నాయని చిక్కుడు ప్రభాకర్ న్యాయస్థానానికి వివరించారు. ఓ ప్రైవేట్ పాఠశాలకు 150మీటర్ల పరిధిలోనే రెడీమిక్స్ ప్లాంట్ ఏర్పాటు చేశారని న్యాయవాది తెలిపారు. దీనివల్ల పర్యావరణం కాలుష్యమై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకునేలా తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించాలని న్యాయస్థానాన్ని ఎమ్మెల్యేలు కోరారు. ఈ భూమికి సంబంధించి సీఎస్, ప్రతివాదులకు మరోసారి వినతిపత్రం ఇవ్వాలని పిటీషనర్లను సీజే ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణను రెండు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది.

# సర్కార్ బడికి తాళం వేసిన కాంట్రాక్టర్

## బయటే ఉండిపోయిన విద్యార్థులు, ఉపాధ్యాయులు



**ఖానాపూర్ రూరల్:** సర్కార్ బడికి ఓ కాంట్రాక్టర్ తాళం వేశాడు. తనకు రావాల్సిన రూ.40 లక్షలు ఇచ్చేవరకు తాళం తీసేది లేదంటూ భీష్మించుకుని కూర్చున్నాడు. సోమవారం ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు లోనికి వెళ్లకుండా అడ్డుకున్నాడు. దీంతో చేసేదేమీ లేక వారంతా బయటే ఎదురుచూస్తూ ఉండిపోయారు. ఈ ఘటన నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం రాజురలో చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మన ఊరు మన బడి పథకంలో భాగంగా రూ.40 పెట్టుబడి పెట్టి పాఠశాల పూర్తి మరమ్మతులు చేయించానని, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లతో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించానని సదరు కాంట్రాక్టర్ గడ్డం శ్రీనివాస్ తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ బిల్లులను చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. సరైన సమయంలో బిల్లులు రాకపోవడంతో అప్పుల పాలయ్యానని తెలిపారు. ఉన్న ఆస్తులను, ఎడ్లు, ట్రాక్టర్లు, అమ్ముకుని ఆ బాకీలు కట్టానని.. ఇంకా కట్టాల్సిన అప్పులు అలాగే ఉన్నాయని చెప్పారు. అప్పులు ఇచ్చిన వాళ్లు వేధిస్తున్నారని.. వెంటనే బిల్లులు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలోనే పాఠశాలకు తాళం వేశానని.. ఇప్పటికీ నా బిల్లులు చెల్లించకపోతే, ఇక్కడే పెట్రోలు పోసుకుని ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించాడు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం.. డీఎన్ఏ పరీక్ష ద్వారా 87 మృతదేహాలు గుర్తింపు



**అహ్మదాబాద్**లో ఇటీవలే జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో (%ాశ్రీఖఅవ జతీఖంష్ట%) మరణించిన వారి మృతదేహాల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో డీఎన్ఏ పరీక్ష ద్వారా ఇప్పటి వరకూ 87 మృతదేహాలను అధికారులు గుర్తించారు. ఇప్పటికే 47 మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఇక మిగతా గుర్తింపు మృతదేహాలను సైతం కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు. ఇక ఇదే ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ డెడ్ బాడీని అధికారులు డీఎన్ఏ పరీక్ష ద్వారా గుర్తించిన విషయం తెలిసిందే. నేడి రూపానీ అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో జరగనున్నాయి.దొరికిన కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ఎయిర్ ఇండియా( విమానానికి చెందిన కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ దొరికినట్లు దర్యాప్తు చేపడుతున్నట్లు అధికారులు ధ్రువీకరించారు. విమాన ప్రమాదం ఎందుకు, ఎలా జరిగిందన్న అంశాలను కనుగొనడంలో కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ కీలకం కానున్నది.గతవారం ఎయిర్ ఇండియాకు చెందిన డ్రీమ్‌లైనర్ ఫ్లైట్ అహ్మదాబాద్‌లో కుప్పకూలిన విషయం తెలిసిందే. లండన్ బయల్దేరిన విమానం టేకాఫ్ అయిన నిమిషాల వ్యవధిలోనే ఓ బిల్డింగ్‌పై కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో దాదాపు 270 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. క్షతగాత్రులు అహ్మదాబాద్‌లోని సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మరోవైపు విమాన ప్రమాద ఘటనపై అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# సోలార్ రూఫ్ టాప్‌పై ఏటూరు

## నాగారంలో గ్రామీణ బ్యాంక్ అవగాహన




**ఏటూరు నాగారం, జూన్ 16:** ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో సోలార్ రూఫ్ టాప్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. సోమవారం నాడు బస్టాండ్ సమీపంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంపై అవగాహన కల్పించారు. ఈ పథకం కింద రూ.78వేలు సబ్సిడీ అందించడం జరుగుతుందని సంబంధిత ములుగు ఫీల్డ్ ఆఫీసర్ శిరీష, గ్రామీణ బ్యాంక్ ములుగు బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్, ఫీల్డ్ ఆఫీసర్ కిరణ్ వివరించారు.సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునే అర్హులైన వారికి బ్యాంక్ ద్వారా రుణం కూడా అందిస్తామని వారు తెలిపారు. లబ్ధిదారుడు 10 శాతం అమౌంట్ చెల్లించాలని, సబ్సిడీ కింద రూ.78వేలు పోగా మిగిలిన సొమ్మును బ్యాంక్ ద్వారా రుణంగా అందిస్తామని పేర్కొన్నారు. ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం కింద బ్యాంక్ ద్వారా ఎలా రుణం పొందవచ్చో వారు వివరించారు. సోలార్ ప్యానెల్స్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను ఉపయోగించుకోవడమే కాకుండా తిరిగి టీజీఎస్పీడీసీఎల్ వారికి విక్రయంచే అవకాశం కూడా ఉంటుందని చెప్పారు. ఆసక్తిగల వారు తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌ను సంప్రదించాలని కోరారు.

# కేటీఆర్ విచారణ ఏసీబీ ప్రశ్నలివే



**హైదరాబాద్, జూన్ 16:** ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముందు విచారణకు హాజరయ్యారు. కేటీఆర్‌ను ఏసీబీ జాయింట్ డైరెక్టర్ రితురాజ్, డీఎస్పీ మాజీద్‌ఖాన్ విచారిస్తున్నారు. దాదాపు మూడు గంటలుగా మాజీ మంత్రి విచారణ కొనసాగుతోంది. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ నుంచి ఎఫ్ఈవో కంపనీకి బదిలీ అయిన నగదుపై కేటీఆర్‌ను ఏసీబీ ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా క్రిప్టో కరెన్సీ రూపంలో నగదు చెల్లించడంపై ఆరా తీస్తోంది. ఈ ఫార్ములా కేసులో ఆరు ఉల్లంఘనలకు పాల్పడినట్లు ఏసీబీ గుర్తించింది. 1. ఎలాంటి లాభాపేక్ష లేనప్పుడు ఎఫ్ఈవోకు చెల్లించే చెల్లింపులపై ఎందుకు నిబంధనలు పాటించలేదు. 2. రేస్ నిర్వహణలో త్రైపాక్షిక అగ్రిమెంట్ ఎందుకు జరిగింది. త్రైపాక్షిక అగ్రిమెంట్‌లో ఎస్ నెక్స్ట్ జెన్ కంపనీని ఎందుకు చేర్చారు. 3. ఎస్ నెక్స్ట్ జెన్ రేసింగ్‌లో వారి పాత్ర ఏంటి .. ఎంత ఆదాయం వచ్చింది. 4. కేవలం 2 లక్షలు క్యాపిటల్‌తో ఉన్న ఎస్ నెక్స్ట్ జెన్ కంపెనీకి బాధ్యతలు ఎలా ఇచ్చారు 5. ట్రై పార్టీ అగ్రిమెంట్‌కు నాలుగు నెలల ముందు ఏర్పాటు చేసిన కంపెనీకి బాధ్యతలు ఇవ్వడం వెనుక మతలబు ఏంటి. 6. ఈ కార్ రేసింగ్ నిర్వహణలో ఎస్ నెక్స్ట్ జెన్ చేర్చుకోవడం వలన ఇందులో క్విట్ ప్రోకో లేదా. 7. ఎస్ నెక్స్ట్ జెన్ నుంచి మీ పార్టీ 49 కోట్ల రూపాయలు ఎలక్ట్రోల్ బాండ్ రూపంలో ఎందుకు చెల్లించినట్లు. 8. రూ.49 కోట్లు కూడా ఒక్కోసారి కోటి రూపాయలు ప్రకారం 49 సార్లు ఇవ్వడానికి కారణం ఏంటి. 9. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచాలి అన్నప్పుడు ఎన్నో పేరు ప్రతిష్టలు కలిగిన కంపెనీలు ఉన్నప్పటికీ ఎందుకు ఆ కంపెనీలతో ఒప్పందం కుదరలేదు. 10. మొదటి కార్ రేసింగ్ సమయంలో నష్టం వచ్చిందా లాభం వచ్చిందా అంటూ కేటీఆర్‌పై ఏసీబీ ప్రశ్నల వర్షం కురిపించింది.నిలోఫర్ కేఫ్ మూసివేతమరోవైపు కేటీఆర్ విచారణ నేపథ్యంలో ఏసీబీ కార్యాలయం వద్దకు భారీగా బీఆర్ఎస్ శ్రేణులు చేరుకున్నారు. భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు తరలిరావడంతో నిలోఫర్ కేఫ్‌ను పోలీసులు మూసివేయించారు. బీఆర్ఎస్ శ్రేణులను బలవంతంగా తెలంగాణ భవన్‌కు తరలించారు. ఈ క్రమంలో పోలీసులతో గులాబీ కార్యకర్తలు వాగ్వాదానికి దిగారు. మరోవైపు ఈరోజు (సోమవారం) మధ్యాహ్నం ఐసీసీసీలో మంత్రివర్గ సమావేశం జరుగనుంది. ఈ క్రమంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద పోలీసులు ఆంక్షలు విధించారు.

# ఆర్టీసీ బస్సులు గ్రామంలో ఆపడం లేదని మహిళలు నిరసన



**కథలాపూర్, జూన్ 16 :** కథలాపూర్ మండలం తండ్రియాల గ్రామానికి చెందిన మహిళలు తమ గ్రామంలో ఆర్టీసీ బస్సును ఆపడం లేదంటూ సోమవారం ఉదయం నిరసన తెలిపారు. కోరుట్ల ఆర్టీసీ డిపోకు చెందిన బస్సులు గంబిర్పూర్ గ్రామానికి వెళ్లి తిరిగి కోరుట్ల కు వస్తున్న సమయంలో తండ్రియల గ్రామంలో బస్సులో గత నాలుగు రోజులుగా ఆపడం లేదంటూ మహిళలు ఆర్టీసీ బస్సు వద్ద నిరసన తెలిపారు.వారం రోజుల క్రితం కోరుట్ల డిపో మేనేజర్ కు వినతి పత్రం ఇచ్చామని అయినా కూడా అధికారులు మా గ్రామాన్ని పట్టించుకోవడంలేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు, కళాశాలలో ప్రారంభమైన వేల మా గ్రామం నుండి వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు అవుతాయని తప్పకుండా తండ్రియాల గ్రామంలో బస్సులు ఆపాలంటూ మహిళలు కోరుతున్నారు.

# గోడలు దూకేందుకు బీజేపీ నేతల యత్నం.. జీహెచ్ఎంసీ వద్ద టెన్షన్ టెన్షన్




**హైదరాబాద్, జూన్ 16:** నగరంలోని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. బల్దియా కార్యాలయం ముందు బీజేపీఆందోళనకు దిగింది. నగర సమస్యలపై అధికారులను నిలదీసేందుకు కమలం నేతలు భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో జీహెచ్ఎంసీ ఆఫీస్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. వీధిదీపాలు, రోడ్ల సమస్యతో పాటు డివిజన్‌లోని సమస్యలు పరిష్కరించాలంటూ బీజేపీ నిరసనకు దిగింది. దీంతో అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకుంది. కమిషనర్ ఛాంబర్‌లోకి వెళ్లేందుకు యత్నించిన కార్పొరేటర్లు, బీజేపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు.తో పోలీసులకు, బీజేపీ కార్పొరేటర్లకు మధ్య వాగ్వాదం చెలరేగింది. రామ్‌నగర్ కార్పొరేటర్లు గోడలు దూకి లోపలికి వెళ్లేందుకు యత్నించారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు , బీజేపీ నేతలకు మధ్య తోపులాట జరిగింది. జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసేందుకు వచ్చిన బీజేపీ కార్పొరేటర్లను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో జీహెచ్ఎంసీ ఆఫీస్ గేట్ ముందు కూర్చుని బీజేపీ నేతలు ఆందోళన చేస్తున్నారు. హైదరాబాద్‌లో వీధి దీపాలు, రోడ్లు సరిగా లేకపోవడం, నాలాల పూడిక తీయకపోవడం వంటి అనేక సమస్యలు నగర వాసులను వెంటాడుతున్నాయని, తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున బీజేపీ నేతలు జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు నిరసనకు దిగారు.ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను చెప్పేందుకు వస్తే గేట్లు మూసేసి రాకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నిస్తున్నారు. విశ్వనగరంగా చెబుతున్న హైదరాబాద్ ఇప్పుడు వీధి దీపాలు లేక అంధకారంలో ఉందన్నారు. వీధిదీపాలు లేని కారణంగా గల్లీల్లో, కాలనీల్లో గంజాయికి అడ్డాలుగా మారాయని తెలిపారు. యువత పక్కదారి పడుతోందని, మద్యం సేవించి మహిళలను ఇబ్బందిపెట్టే పరిస్థితి ఉందన్నారు. హైదరాబాద్‌లోనే ఇలా ఉంటే తెలంగాణ వ్యాప్తంగా పరిస్థితి ఎలా ఉందో అంటూ ఆ పార్టీ నేతలు నిలదీశారు. తప్పకుండా బల్దియా కమిషనర్‌ను కలుస్తామని.. తమను లోపలికి పంపించకపోతే కమిషనర్ బయటకు వచ్చే వరకు ఇక్కడే ఉండి ఆందోళన చేస్తామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు.

# భవన నిర్మాణ సంక్షేమ మండలిని ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టొద్దు’




**రంగారెడ్డి** భవన నిర్మాణ సంక్షేమ మండలిని ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టవద్దని కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్‌లో కార్మిక సంఘాల నేతలు సమావేశమయ్యారు. ఈ సమస్యపై మంగళవారం జరిపే ఛలో కార్మిక భవన్‌లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, భవన నిర్మాణ సంఘం నాయకులు ఏసు రత్నం, శ్రీనివాస్, హరినాథ్ రావ్, బాలాజీ, జంబు, ముసలయ్య, రాములు, ఆశయ్య,భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# కోకాపేటలోని పబ్‌లో దాడులు.. ఇద్దరికి గంజాయి పాజిటివ్



**హైదరాబాద్, జూన్ 16:** రాష్ట్రంలోని పలు పబ్‌లపై ఎస్ఓటీ పోలీసులు వరుసగా దాడులు నిర్వహిస్తున్నారు. తెలంగాణను డ్రగ్ రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా పోలీసులు మెరుపుదాడులు చేస్తున్నారు. డ్రగ్స్, గంజాయి వాడుతున్నారన్న సమాచారంతో పలు పబ్‌లో ఎస్వోటీ పోలీసులు దాడులు చేస్తున్నారు. తాజాగా కోకాపేట్‌లోని పబ్‌లో అకస్మాత్తుగా తనిఖీలు చేపట్టారు ఎస్వోటీ పోలీసులు. డ్రగ్స్, గంజాయి వాడుతున్నట్లు సమాచారంతో ఎస్ఓటీ, నార్సింగి పోలీసులు సంయుక్తంగా పబ్‌లలో దాడులు నిర్వహించారు. కోకాపేటలోని రాబిట్ హోల్, మై క్యాప్స్, గండిపేటలోని టస్కా పబ్‌లలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అనుమానితులకు డ్రగ్స్ డిటెక్షన్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇద్దరికి గంజాయి పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. దీంతో నార్సింగ్ పోలీసులు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఇటీవల గచ్చిబౌలిలోని పలు పబ్బులపై కూడా ఎస్ఓటీ పోలీసులు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఎస్ఎల్ఎన్ టెర్మినల్ మాల్‌లోని పబ్బుల్లో డ్రగ్స్ తనిఖీలు నిర్వహించారు. క్లబ్ రోగ్, ఫ్రాట్ హౌస్ పబ్‌లో దాడులు జరిపిన ఎస్వోటీ పోలీసులు.. డ్రగ్స్ టెస్ట్‌లు నిర్వహించారు. ఈ క్రమంలో మొత్తం నలుగురికి గంజాయి పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. గంజాయి పాజిటివ్ వచ్చిన వారిలో ఫ్రాట్ హౌస్ పబ్ డీజే ప్లేయర్ శివ కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే మాదాపూర్, కొండాపూర్‌లో పలు పబ్‌లపై జరిపిన దాడుల్లోనూ డ్రగ్స్ టెస్టులు నిర్వహించగా.. ఇద్దరికి గంజాయి పాజిటివ్ అని తేలింది. మాదాపూర్ అఖాన్ పబ్‌లో ఒకరికి, కొండాపూర్ ఏ19 పబ్‌లో మరొకరికి గంజాయ్ పాజిటివ్ అని తేలడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.ఇక.. తెలంగాణను డ్రగ్స్ భూతం పట్టిపీడిస్తోంది. డ్రగ్స్‌తో పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు చేస్తున్నప్పటికీ యువత మాత్రం డ్రగ్స్ బారి నుంచి బయటకురాని పరిస్థితి. డ్రగ్స్ ఊబిలో చిక్కుకుని విలువైన జీవితాన్ని, భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టేస్తోంది యువత. మరోవైపు విద్యార్థులు, యువతే లక్ష్యంగా డ్రగ్స్ మాఫియా ఈ దందాను నిర్వహిస్తోంది. సామాన్యుల నుంచి సెలబ్రెటీల వరకు కూడా డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడుతున్న సందర్భాలు ఎన్నో. సెలబ్రెటీలను కూడా వదలకుండా పోలీసులు పట్టుకుంటున్నారు. అంతేకాకుండా రెస్టారెంట్లు, పబ్‌లు, హెటల్స్‌లలో తరచూ దాడులు చేస్తూ డ్రగ్స్ మాఫియా ఆగడాలను అరికట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. అయినప్పటికీ ఎక్కడో చోట డ్రగ్స్, గంజాయి సరఫరా కొనసాగుతూనే ఉంది.

# ఇరాన్ యుద్ధంతో చమురు ధరలపై ప్రభావం

ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య మొదలైన యుద్ధం తీవ్ర రూపం దాలుస్తుండటంతో చమురు ధరలకు రెక్కలొచ్చాయి. ఇక ఈ పోరు ఇతర గల్ఫ్ దేశాలకు కూడా వ్యాపిస్తే మాత్రం ప్రపంచ ఇంధనానికి జీవనాడి లాంటి హర్మూజ్ జలసంధి మూతపడే ప్రమాదం ఉంది. కేవలం కొన్ని కిలోమీటర్ల వెడల్పున్న ఈ ప్రదేశం నుంచి ప్రపంచం వాడే చమురులో ఐదో వంతు రవాణా అవుతుందంటే దాని ప్రాముఖ్యత అర్థం చేసుకోవచ్చు. అరేబియా సముద్రంలో ఒమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం-ఇరాన్ మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ఇది. దీనిలో ఓ చోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఇరు దేశాలు ఇందులో అత్యధిక భాగం తమదే అని చెబుతున్నాయి. దీనిలో రెండు షిప్పింగ్ లేన్లు ఉన్నాయి.ఇందులో వెరీలార్జ్ క్రూడ్ క్యారియర్లు సులువుగా ప్రయాణించగలుగుతాయి. దీనిలో ఒమన్ తీరం నుంచి నౌకలు పర్షియన్ గల్ఫ్‌లోకి ప్రవేశిస్తాయి. చమురును నింపుకొని ఇరాన్ సమీపం నుంచి హర్మూజ్‌ను దాటి బయటకు వస్తాయి. పశ్చిమాసియాలో ఈ యుద్ధం వల్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య సంక్షోభం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరుగు తున్నాయి. ఈ ప్రభావం భారత చమురు మార్కెట్‌తో పాటు గ్యాస్ కంపెనీలపై ఆర్థికంగా ఒత్తిడి పడే అవకాశం ఉన్నది. ఐఐసీఐ సెక్యూరిటీస్ నివేదిక ప్రకారం.. ముడి చమురు ధర ప్రస్తుతం బ్యారెల్‌కు 73 డాలర్ల నుంచి 74 డాలర్ల వరకు ఉన్నది. అయినప్పటికీ.. చమురు మార్కెట్ కంపెనీల ఆదాయంపై ప్రభావితమవుతున్నది. అదే సమయంలో అప్‌స్ట్రీమ్ కంపెనీల ఆదాయం పెరిగే అవకాశాలు కనిపిస్తున్నది. అప్‌స్ట్రీమ్ కంపెనీలు చమురు, గ్యాస్ పరిశ్రమ ప్రారంభ భాగంలో పని చేస్తుంటాయి. భూమి నుంచి చమురు, గ్యాస్‌ను వెలికితీసే పక్రియ. ఇది గ్యాస్ కంపెనీలపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశాలున్నాయి. ఎల్ఎన్‌జీ ముడి చమురుకు



సంబంధించింది. ముడి చమురు ధర పెరిగితే.. ఎల్ఎన్‌జీ ధర సైతం పెరుగు తుంది. చమురు ధరల్లో ఈ పెరుగుదల ఇప్పటికీ 2025 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పెరుగుదల కంటే తక్కువగా ఉందని పేర్కొంది. ప్రస్తుత పెరుగుదల గత నాలుగు సంవత్సరాల సగటు కంటే చాలా తక్కువగా ఉన్నది. ప్రస్తుతం, బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు దాదాపు 75 డాలర్లుగా ఉన్నది. ఇది 2026 ఆర్థిక సంవత్సరానికి విశ్లేషకుల అంచనా 68 డాలర్ల కంటే కంటే దాదాపు 6-7 డాలర్లు ఎక్కువ. అయినప్పటికీ, ముడి చమురు ధరలు 2022-25 సగటు కంటే 9డాలర్లు తక్కువగా.. 25 ఆర్థిక సంవత్సరం సగటు కంటే 4డాలర్లు తక్కువగా ఉన్నది. డిమాండ్ లేకపోవడం మార్కెట్‌ను ఆధిపత్యం చేస్తుంది. అయితే, ఇంధన కంపెనీ స్టాక్స్ హెచ్చుతగ్గులను చూస్తున్నాయి. ఇది ప్రపంచ అనిశ్చితుల మధ్య మార్కెట్ ఆందోళనలను ప్రతిబింబిస్తున్నది. దీని వెనుక కారణం హోర్ముజ్ జలసంధిలో తీవ్రమవుతున్న సంక్షోభం కారణం. హోర్ముజ్ జలసంధి ప్రపంచంలోని కీలకమైన సముద్ర మార్గాల్లో ఒకటి. ఎందుకంటే ఇది పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్‌ను కలుపుతుంది. ప్రపంచంలోని చమురు రవాణాలో ఎక్కువ భాగం ఈ మార్గం గుండా వెళుతుంది. భారతదేశం చమురు దిగుమతుల్లో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ, ఎల్ఎన్‌జీ దిగుమతుల్లో సగానికిపైగా హోర్ముజ్ జలసంధి గుండా వెళతాయి. ఈ మార్గంలో ఏదైనా ఆటంకాలు ఎదురైతే.. భారత్ ఇతర వనరులు, మార్గాల కోసం వెతకాల్సిన అవసరం ఏర్పడుతుంది. భారత్ అవసరాలకు వాడే చమురులో 40 శాతం ఈ మార్గం నుంచే రవాణా అవుతోంది. ఇరాక్, సౌదీ, యూఏఈ, కువైట్, ఖతార్ నుంచి మనం దిగుమతి చేసుకొంటున్నాం. మన దేశం వినియోగించే ఇంధనంలో 90 శాతం వివిధ మార్కెట్ల నుంచి దిగుమతి చేసుకొంటున్నాం. ఈ క్రమంలో హర్మూజ్ జలసంధి మూసుకుపోతే.. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవడంతోపాటు.. రవాణా, బీమా ఖర్చులు గణనీయంగా పెరుగుతాయి. దీంతో దేశీయంగా పెట్రోల్, డీజిల్, ఎల్ఎన్‌జీ ధరలకు రెక్కలు రావడం ఖాయం. దీంతో భారత ప్రభుత్వ రంగంలోని చమురు సంస్థల ఆర్థిక పరిస్థితి మళ్లీ దారుణంగా మారుతుంది. ఈ నేపథ్యంలో జూన్ 13న కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి మాట్లాడుతూ దేశీయ అవసరాలకు సరిపడా చమురు సరఫరా అవుతుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే వివిధ దేశాలతో మనకు ఉన్న చమురు ఒప్పందాలకు తోడు.. మనకు ఉన్న వ్యూహాత్మక నిల్వలు 74 రోజులకు సరిపోతాయి. ఇరాన్ ఎన్నడూ హర్మూజ్ జలసంధిని మూయలేదు. వాస్తవానికి టెహ్రాన్ ఉత్పత్తి చేసే చమురులో 80శాతం చైనా కొనుగోలు చేస్తుంది. ఈ నేపథ్యంలో హర్మూజ్‌ను మూస్తే.. దాని ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారుతుంది. గతంలో ఇరాన్-ఇరాక్ యుద్ధం సమయంలో కూడా ఈ జలసంధి తెరిచే ఉంది. 1973లో ఈజిప్ట్-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమదేశాలపై నాడు సౌదీ అరేబియా, దాని మద్దతుదారులు చమురు వ్యాపారం నిలిపేశారు. కాకపోతే ఇప్పుడు అలాంటి నిర్ణయాలు పెద్దగా ప్రభావం చూపకపోవచ్చు. కొంతకాలం కిందట వరకు అమెరికా అత్యధికంగా ఇంధనం దిగుమతి చేసుకొనేది.. ఇప్పుడు అది కూడా భారీ ఎత్తున చమురును ఎగుమతి చేస్తోంది. ఈ మార్గం నుంచి నిత్యం 2 కోట్ల పీపాల చమురు వివిధ దేశాలకు వెళుతుంది. ఇది మొత్తం ప్రపంచం వినియోగించే దానిలో ఐదో వంతుకు సమానం. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్‌ల నుంచి ఎగుమతి అవుతోంది. ఇక లిక్విఫైడ్ నేచరల్ గ్యాస్ రవాణాకు కూడా అత్యంత కీలకం. మూడింట ఒక వంతు ఎల్ఎన్‌జీ కూడా ఇక్కడి నుంచే వివిధ దేశాలకు చేరుతుంది. దీనిలో అత్యధికం ఖతార్ ఎగుమతి చేస్తుంది. ఈ జలసంధిలో ఏర్పడే ఏ అంతరాయమైనా ప్రపంచ వాణిజ్యాన్ని గజగజలాడిస్తుంది. దీన్ని గుర్తించిన అమెరికా బహ్రెయిన్‌లో తన ఫిఫ్త్ ఫ్లీట్ స్థావరాన్ని ఏర్పాటు చేసుకొంది. ఇక ఈ మార్గం నుంచి వచ్చే చమురు, ఎల్ఎన్‌జీ అత్యధికంగా భారత్, చైనా, దక్షిణ కొరియా, జపాన్ దేశాలకు ఎగుమతి అవుతోంది. 1980-88 వరకు జరిగిన ఇరాన్-ఇరాక్ యుద్ధం ప్రభావం జలసంధిపై పడింది. నాడు ఇరు దేశాలు పరస్పర ఎగుమతులను దెబ్బతీసేందుకు.. ట్యాంకర్లపై దాడులు చేసుకొన్నాయి. దీనిని ట్యాంకర్ వార్ అని కూడా అంటారు. ఆ సమయంలో వివిధ దేశాల పతాకాలపై ప్రయాణించిన దాదాపు 450కు పైగా నౌకలపై ఇరు దేశాలు దాడులు చేశాయి.

# పవనశక్తిని ఒడిసిపట్టాలి

ప్రపంచ పవన శక్తి సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏట 15 జూన్ రోజున ప్రపంచ పవన దినం లేదా వరల్డ్/గ్లోబల్ విండ్ డే నిర్వహిస్తూ యువత, పౌర సమాజానికి పర్యావరణ హితమైన పవన శక్తి ప్రాధాన్యాలను, దాని ప్రయోజనాలను వివరించుట జరుగుతుంది. సంప్రదాయేతర తరగని పునరుత్పత్తి చేయగల శక్తి వనరుల్లో సౌరశక్తి తర్వాత రెండవ ప్రధానమైనదిగా పవన శక్తికి గుర్తింపు ఉన్నది. శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గిస్తూ, పర్యావరణహిత శక్తిని ఉత్పత్తి చేయడానికి దేశవ్యాప్తంగా సహజంగా వీస్తున్న పవనాల్లో దాగిన అపార శక్తిని విద్యుచ్ఛక్తిగా మార్చడానికి ట్బన్లను వినియోగిస్తారు. ఈ ట్బన్లు గవీస్తున్న గాలిలో దాగిన గతిశక్తిని యాంత్రిక శక్తిగా మార్చడం, తర్వాత విద్యుచ్ఛక్తిగా మార్చడం జరుగుతోంది. ఆన్షోర్, ఆఫ్షోర్ పవన శక్తులను ఒడిసిపట్టి, ఆరోగ్యకర పనరుత్పత్తి శక్తిని ఉత్పత్తినచేయడం నేటి కనీస అవసరంగా మారుతోంది.ప్రపంచ దేశాల్లో చైనా, యూఎస్, జర్మనీ, భారత్ లాంటి దేశాలు పవన శక్తి వినియోగంలో ముందున్నాయి. యూరోప్లో వినియోగిస్తున్న మొత్తం శక్తిలో 20 శాతం పవన శక్తి ఉండడం హర్షదాయకం. తీరప్రాంతాలు, గాలి వీచే మైదాన ప్రాంతాలు అధికంగా ఉన్న భారత్ నాలుగవ అతి పెద్ద పవన శక్తి ఉత్పత్తి చేస్తున్న భారతంలో గుజరాత్, తమిళ నాడు, కర్నాటక, రాజస్థాన్ రాష్ట్రాలు పవన శక్తి పరిశ్రమలో ముందు ఉన్నాయి. తెలంగాణలో దాదాపు 130 మెగావాట్లకు పైగా పవనశక్తి ఉత్పత్తి కావడం, రానున్న రోజుల్లో మరింత పెంచే ప్రయత్నాలు చేయడం జరుగుతోంది. దేశ పవన శక్తిలో 40 శాతం వరకు తమిళ నాడు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నది. 2025 తొలి త్రైమాసికంలో 50,000 మెగావాట్ల పవనశక్తి ఉత్పత్తికి నిర్మాణాలు జరిగాయి. కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడానికి ప్రత్యామ్నాయంగా పునరుత్పత్తి పవన శక్తిని ఒడిసిపట్టడం మన తక్షణ కర్తవ్యం అని భావించాలి.ప్రపంచ పవన దినోత్సవ వేదికగా పవన శక్తి పట్ల



అవగాహన, పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక ప్రగతికి దోహదపడడం, పవనాల నుంచి చవకైన విద్యుచ్ఛక్తిని తయారు చేయడం, పవన శక్తి వినియోగం పట్ల ప్రభుత్వ పాలసీలు రచించడం/అమలు చేయడం జరుగుతుంది. నేడు ప్రపంచవ్యాప్తంగా పవనశక్తి రంగంలో 3.7 లక్షల ఉద్యోగులు పని చేస్తుండగా, 2030 నాటికి వీరి సంఖ్య 6 లక్షలకు పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. పవనశక్తి ఉత్పత్తిని క్రమంగా పెంచడానికి పలు దేశాలు కార్యాచరణను సిద్ధం చే యడం, అధిక ప్రాధాన్యం ఇవ్వడం కొనసాగుతున్నది. గృహాల్లో వెలుగు లు నింపడం, పరిశ్రమల్లో యంత్రా లు కదలడానికి పవనశక్తిని వినియోగిస్తున్నాం. కొండలు, పర్వతాలు, స ముద్రాలు, తీరప్రాంతాల్లో పవనశక్తిని ఒడిసిపట్ట వచ్చని గమనించాలి.పవనశక్తి ప్రాధాన్యాన్ని గుర్తించి, ఆ దిశగా వడివడిగా అడుగులు వేస్తూ, సుస్థిరాభివృద్ధికి ఊతం ఇవ్వాలి. నేడు ప్రపంచాన్ని కుదిపేస్తున్న వాతావరణ ప్రతికూల మార్పులను కట్టడి చేయడానికి తరగని శక్తి వనరులను ఆశ్రయించాల్సిందే. పవనశక్తి ఉత్పత్తికి అనుకూలంగా ఉన్న భారతం రానున్న రోజుల్లో పవనశక్తి ఉత్పత్తిని పెంచుతూ ప్రపంచ పవనశక్తి దేశంగా పేరు తెచ్చుకోవాలి, పర్యావరణాన్ని పరిరక్షిణచుకోవాలి. భవిష్యత్తు శక్తి భద్రతలో పవనశక్తి పాత్ర విశిష్టమైనదని తెలుసుకోవాలి. మెయింటెనెన్స్ ఖర్చులు అతి తక్కువగా ఉన్న పవనశక్తి రంగం రానున్న రోజుల్లో మన దేశంలో మరింత పుంజుకోవాలని కోరుకుందాం.

(ప్రపంచ పవన దినోత్సవం సందర్భంగా)

- డా: బుర్ర మధుసూదన్ రెడ్డి



## ఉదయానే ఖాళీ కడుపుతో ఈ నీళ్లు తాగితే..?

వెల్లుల్లి అందరి వంటింట్లో ఉంటుంది. దీనిని వంటలో వాడుతారు. వెల్లుల్లి లేనిదే వంట పూర్తి చేయలేము. చేసుకునే వంటకు మంచి రుచి, వాసన ఇస్తుంది వెల్లుల్లి. అంతేకాకుండా దీనితో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఆయుర్వేద వైద్యంలో వెల్లుల్లిని బాగా వాడేవారు. ప్రధానంగా ఉదయాన్నే ఖాళీ కడుపుతో వెల్లిన నీరు తాగితే మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే ఖాళీ కడుపుతో వెల్లుల్లి నీరు తాగితే కలిగే ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. వెల్లుల్లిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. దీని కారణంగానే ఇవి శరీర కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి కాపాడుతాయి. చర్మాని మెరిసేలా చేస్తుంది. శరీరంపై వచ్చే ముడతలు వృద్ధాప్య ఛాయాలు తక్కువగా కనిపించేలా చేస్తుంది. అంతేకాకుండా వెల్లుల్లి తీసుకుంటే చర్మం ఆరోగ్యంగా, యవ్వనంగా కనిపిస్తుంది.బరువు తగ్గాలనుకునే వారు వెల్లుల్లి నీరును తీసుకుంటే చాలా మంచిది. వెల్లుల్లి నీరు శరీరంలో మెట బాలిజాన్ని వేగంగా పనిచేస్తుంది. దీంతో శరీర కొవ్వు త్వరగా కరుగుతుంది. దీని వాడకం ఆకలిని కూడా తగ్గిస్తుంది. వెల్లుల్లి నీరు పేగులోని వ్యర్థాలను తొలగిస్తుంది.

# పఠనాసక్తిని పాదుగొలిపే డిజిటల్ లైబ్రరీ

భారత ప్రభుత్వం పాఠశాల విద్యా మరియు సాక్షరత విభాగం ఆధ్వర్యంలో ప్రారంభించిన రాష్ట్రీయ ఇ-పుస్తకాలయం (జాతీయ డిజిటల్ లైబ్రరీ) అనేది దేశంలోని విద్యార్థులు, పిల్లలు, యువతలో పఠనపు అలవాట్లను పెంపొందించేందుకు తీసుకువచ్చిన వినూత్న కార్యక్రమం. నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా (ఎన్‌బిటి ఇండియా) ద్వారా అభివృద్ధి చేయబడిన ఈ డిజిటల్ గ్రంథాలయం, భారతదేశంలోని ప్రతీ పౌరుడికి ఉచితంగా నాణ్యమైన, సమగ్రమైన విజ్ఞానాన్ని అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే ఎన్‌డిఎల్ఐ వేదికగా దశల వారీగా 10 కోట్లకు పైగా పుస్తకాలు, రచనలు, డిజిటల్ వనరులు అందుబాటులో ఉన్నాయి. ఈ ప్రాజెక్ట్ యొక్క ప్రధాన లక్ష్యం కేవలం సమాచారాన్ని అందుబాటులో ఉంచడమే కాకుండా, ప్రత్యేకించి పిల్లలు, విద్యార్థులు, యువతలో చదవడం పట్ల ఆసక్తిని పెంపొందించడం, వారి జ్ఞానాన్ని విస్తృతం చేయడం.ఈ డిజిటల్ లైబ్రరీ వివిధ రకాలైన కథలు, విజ్ఞాన వనరులు, సాహిత్యం మరియు అకాడెమిక్ కాని పుస్తకాలను జాతీయ స్థాయిలో సేకరించి, వాటిని డిజిటల్ రూపంలో అందిస్తుంది. ఇది ఆధునిక విద్యకు ఒక కొత్త మార్గాన్ని సుగమం చేస్తూ, జ్ఞాన సముపార్జనకు సరిహద్దులు లేవని నిరూపిస్తుంది. ఈ మహత్తర ప్రాజెక్ట్‌ను నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా (ఎన్‌బిటి), విద్యా మంత్రిత్వ శాఖ తన మార్గదర్శకత్వంలో అభివృద్ధి చే సింది. రాష్ట్రీయ ఇ-పుస్తకాలయం పిల్లలలో పఠనాభిరుచిని పెంపొందించడమే కాకుండా, భారతదేశం యొక్క గొప్ప సంస్కృతి, చరిత్ర, మరియు వైజ్ఞానిక ప్రగతి పట్ల లోతైన అవగాహన కల్పించడానికి నిరంతరం కృషి చేస్తుంది. 'మీ గ్రంథాలయం మీ జేబులో' అనే ఆకర్షణీయమైన భావనతో, ఇది భౌగోళిక, భాషా, ఆర్థిక అడ్డంకులను సమర్థవంతంగా తొలగిస్తుంది.తద్వారా సమాజంలోని ప్రతి వర్గానికి సమానమైన విద్యా అవకాశాలను కల్పిస్తుంది. ఈ లైబ్రరీలో కథలు, కవితలు, జీవిత చరిత్రలు, శాస్త్రీయ గ్రంథాలు, కామిక్స్, నవలలు, మైథాలజీ, ఆరోగ్యం, యోగా, ఆయుర్వేదం, మనస్తత్వశాస్త్రం, రాజకీయాలు, కంప్యూటర్ టెక్నాలజీ వంటి 1,000కు పైగా విభిన్న విషయాలు అందుబాటులో ఉన్నాయి.ప్రత్యేకంగా, భారతీయ సంస్కృతి, చరిత్ర, వివిధ భాషలు (హిందీ, తెలుగు, బెంగాలీ, సంస్కృతం, మరాఠీ మొదలైనవి)పై అపారమైన పుస్తకాలు ఉన్నాయి.



అంతేకాకుండా, మతపరమైన గ్రంథాలు (హిందూ, బౌద్ధ, జైన, ఇస్లాం, క్రైస్తవ) కూడా విరివిగా అందుబాటులో ఉన్నాయి. ఈ వనరులు పిల్లలలో నైపుణ్యాలు, సామాజిక విలువలు, సమయ పాలన, మానవత్వం వంటి ఉత్తమ గుణాలను పెంపొందిస్తాయి. ప్రతి విద్యా సంస్థలో గ్రంథపాలకులు (లైబ్రేరియన్లు) ఈ డిజిటల్ వనరులను ఎలా ఉపయోగించుకోవాలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మార్గదర్శకత్వం వహించాలి. ఇది డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించి, విద్యను మరింత సులభతరం చేస్తుంది.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు మౌలిక వనరుల కొరతతో విద్యలో వెనుకబడతారు. రాష్ట్రీయ ఇ-పుస్తకాలయం వంటి డిజిటల్ వేదికలు వారికీ ఇంటి నుండే ఉచితంగా పుస్తకాలు చదివే అవకాశం కల్పిస్తాయి. మొబైల్, ట్యాబ్లెట్, కంప్యూటర్ వంటి సాధనాల ద్వారా విద్యార్థులు ఎన్నో కథలు, విజ్ఞాన వనరులు, పోటీలకు అనుగుణమైన పాఠ్యాంశాలు చదవొచ్చు. ఇది పఠన శక్తిని, ఆత్మవిశ్వాసాన్ని పెంచి వారిలో విజ్ఞానాభివృద్ధికి దోహదం చేస్తుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఏటూరు నాగారం నూతన ఎస్సై ని మర్యాద పూర్వకంగా కలిసిన ఓడ బలిజ సంఘం నాయకులు



**ములుగు జిల్లా, ఏటూరు నాగారం : జూన్ 16** ఏటూరు నాగారం మండలం నూతన బాధ్యతలు చేపట్టినటు వంటి ఎస్సై రాజకుమార్ ని రాష్ట్ర ఉపాధ్యక్షులు.గార ఆనంద్. రాష్ట్ర నాయకులు,గార పోశాలు, జిల్లా అధికార ప్రతినిధి కాలల రాంబాబు, మండల అధ్యక్షులు. అంగాల వీరన్న, వాడబలిజ సేవా సంఘఓ సభ్యులు. బొల్లె రాజబాబు, గార నవీను. కర్ల రవీందర్.బొల్లె రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు...



**కల్వకుర్తి:జూన్ 16** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ (19వ వార్డు)లో 13 మందిక లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లకి భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న కల్వకుర్తి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు బృంగి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.వారు మాట్లాడు తూ అర్హులైన ప్రతి పేదవాడికి సొతం ఇల్లు ఉండే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం పెదలకు అండగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ యువనాయకుడు సంతు యాదవ్,శివ కుమార్, శ్రీకాంత్, సోఫీ, రెహానా, ఆంజనేయులు, రామకృష్ణ, రుమేర్, అజయ్ గౌడ్, సాయి, కాలనీ వాసులు పాల్గొన్నారు...

## నాటు సారా రహిత గ్రామాలుగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

**సీతానగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి.పద్మా.**




**పార్వతీపురం మన్యం జిల్లా : జూన్ 16,** సోమవారం లఖణాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో నవోదయం 2.0 కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా సారా రహిత గ్రామముగా తీర్చిదిద్దడానికి సమిష్టి కృషి చేయాలన్నారు.అనంతరం లఖణాపురం గ్రామాన్ని సారా రహిత గ్రామముగా డిక్లేర్ చేశారు.ఈ కార్యక్రమంలోఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ షరీఫ్,సచివాలయం సిబ్బంది, ఎఫ్ బి ఓ రమేష్, మరియు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశాఖయోగాంధ్ర సమీక్షలో పాల్గొన్న పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతిపురం మన్యం జిల్లా** ఈనెల 21న విశాఖలో నిర్వ హించనున్న వరల్డ్ రికార్డ్ యోగా కార్య క్రమం గురించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్డీఏ నాయకులతో సోమవారం ఉదయం విశాఖలో సమీక్ష నిర్వహించారు. బీచ్ లో భారీ ఎత్తున నిర్వహించే ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఎమ్మెల్యేలు, ఎంపీలు నాయ కులకు చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఇతర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర రాష్ట్ర ప్రజలందరూ ప్రపంచ రికార్డు నెలకొల్పునున్న యోగ కార్యక్రమం కోసం ఎంతో ఉత్సాహంతో ఎదురుచూస్తున్నారని తెలిపారు. బీచ్ రోడ్ లో 21న ఉదయం జరిగే కార్యక్రమంలో రాష్ట్రం నుండి ఐదు లక్షలకు పైగా ప్రజలు పాల్గొంటారని వెల్లడించారు.

## నిరుపేద ఆర్యవైశ్యులకు గృహ నిర్మాణాన్ని చేపట్టిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి:జూన్ 16,** కల్వకుర్తి పట్టణం లోని నిరుపేద ఆర్యవైశ్య రెండు కుటుంబాలకు ఉప్పల చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, పట్టణ అధ్యక్షుడు బావండ్ల మధు,మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీశైలం, తెలంగాణ జాగృతి అధ్యక్షుడు దారమోని గణేష్, భగత్ సింగ్, కనుక సత్యం,అల్లుడు కృష్ణ, కల్వకుర్తి ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, ప్రధాన కార్యదర్శి సంబు ముత్యాలు,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పూరి రమేష్,ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండూరు కృష్ణయ్య, యువజన సంఘం అధ్యక్షుడు సంబు తరుణ్,కోశాధికారి గుండ్ల రేవంత్,సంఘం నాయకులు గండె రవి,బచ్చు మురళి,రాము,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కార్మికులు ఇన్సూరెన్స్ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**సామాజిక కార్యకర్త డా.,కమలాకర్**

**ఆదిలాబాద్ జిల్లా, తలమడుగు : జూన్ 16,** ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం ఉండం గ్రామంలో భవన నిర్మాణ కార్మికులతో సామాజిక కార్యకర్త డా.,కమలాకర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారికి ఇన్సూరెన్స్ పథకాలపై అవగాహన కల్పించారు. లేబర్ ఇన్సూరెన్స్, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకాల గురించి వివరించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇన్సూరెన్స్ పథకాలు కుటుంబాలకు భరోసాగా ఉంటాయన్నారు. చిన్న ప్రీమియం పథకాలు కుటుంబానికి ఎంతగానో ఆసరాగా ఉంటాయని అన్నారు. అనుకోకుండా ఇంట్లో సంపాదించే కుటుంబ యజమానికి ఏమైనా జరిగితే ఆ కుటుంబ పరిస్థితి ఏ విధంగా ఉంటుందో, అలాంటి సమయంలో ఇన్సూరెన్స్ కట్టుకోవడం వల్ల అట్టి బీమా డబ్బులు ఆ కుటుంబానికి ఎంతో ఆర్థిక బలాన్ని కలిగిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్క కార్మికుడు ఇన్సూరెన్స్ పథకాలు కట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.టి.ఐ కార్యకర్త భూమన్న, కార్మికులు గణపతి, మోహన్, సంతోష్, హనుమంత్, శివాజీ, రామచందర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.




## మహిళా కార్మికుల సమస్యలు పరిష్కరించాలి - కామ్రేడ్ ముడుపు నళిని రెడ్డి

**ఆదిలాబాద్, జూన్ 16,** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ లో పనిచేస్తున్న మహిళా కార్మికులు భారత జాతీయ మహిళా సమైక్య రాష్ట్ర సహాయ కార్యదర్శి ముడుపు నళిని ఆధ్వర్యంలో మహిళా సంఘంలో చేరారు. ఈ సందర్భంగా ముడుపు నళిని రెడ్డి మాట్లాడుతూ రిమ్స్ లో పనిచేస్తున్న మహిళా కార్మికులకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు చెల్లించాలని, ఈఎస్ఐ కార్డు ఇవ్వాలని, వేతనంలో కోత లేకుండా సెలవు దినాలలో వేతనం కట్టి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిమ్స్ లో ఉన్నటువంటి కాంట్రాక్టర్లు మహిళా కార్మికులను శ్రమ దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు.మహిళా కార్మికులకు ప్రసూతి సెలవు లు ఇవ్వాలని, వయసు పైబడిన కార్మికులకు 5000 రూపాయ లు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టర్



సీనియారిటీ ప్రకారం పేషెంట్ కేర్ ఇవ్వకుండా డబ్బులకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. సీనియార్టీ ప్రకారం కార్మికులకు పేషంట్ కేర్ ఇవ్వాలని లేకుంటే మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టర్ ప్రతిరోజు కార్మికులకు అందుబాటులో ఉండాలని డిమాండ్ చేశారు.పెండింగ్లో ఉన్న మహిళా కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు.మహిళా సంఘం జిల్లా కార్యదర్శి అమీనా ఖాన్ మాట్లాడుతూ రిమ్స్ లో ఉన్నటువంటి కార్మికులకు భారత జాతీయ మహిళా సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. అనంతరం రిమ్స్ మహిళా సంఘం కమిటీ ఎన్నుకున్నారు. రిమ్స్ బ్రాంచ్ మహిళా సంఘం అధ్యక్షురాలు గా అనసూయ, కార్యదర్శి సాయినా ఆఫీస్ బేరర్స్ గా 9 మందిని,కమిటీ సభ్యులు ఐదుగురు కార్మికులను ఎన్నుకోవడం జరిగిందని నళిని రెడ్డి తెలిపారు.

## బాలల సంరక్షణలో మహిళా సంఘాల పాత్ర కీలకమని, ప్రతి మహిళా ఎదుగుదలకు నైపుణ్య శిక్షణ ఉపయోగపడుతుంది

**-ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ**

**వరంగల్ జిల్లా: 16 జూన్** హన్మకొండలోని గుండ్ల సింగారం శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ కార్యలయంలో మగ్గం శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్స్ పంపిణీ కార్యక్రమం, బాలల సంరక్షణలో మహిళా సంఘాల పాత్ర అనే అంశంపై అవగాహన సదస్సును చైర్మన్ కళ్లేపు శోభారాణి అధ్యక్షతన నిర్ణయించారు.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిస్టర్ సహాయ పాల్గొని మాట్లాడుతూ: సమాజంలో భౌతికంగా, ఆన్లైన్లో పిల్లలపైన అనేక రకాలుగా వేధింపులు జరుగుతున్నాయని పిల్లలు ఇంటర్నెట్ ఆండ్రాయిడ్ ఫోన్లను, సోషల్ మీడియాను ఉపయోగించే క్రమంలో వారికి సరైన అవగాహన లేకపోవడం వలన కొందరు బాలలు లైంగిక వేధింపులకు గురవుతున్నారని కావున పిల్లల్ని సంరక్షించి వారికి




సరైన అవగాహన కలిగించి వాళ్ళ అభివృద్ధికి తోడ్పడేలా చూడాల్సిన బాధ్యత సమాజంలో అన్ని వర్గాలపైన ఉందని ముఖ్యంగా బాలల సమస్యల పైన ఆన్లైన్ వేధింపుల పైన మహిళా సంఘాలు ప్రతి కుటుంబానికి అవగాహన కలిగిస్తే పిల్లలు ఆన్లైన్ లో వేధింపుల గురికారని సూచించారు. అలాగే ఈ సందర్భంగా 45 రోజులు మగ్గం శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నందు సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్, ఫైనాన్స్ మేనేజర్ అజయ్ కుమార్, ధరణి సంస్థ కోఆర్డినేటర్ ఈదునూరి రమేష్, యూత్ అంబాసిడర్స్ సౌమ్య, ట్రైనర్ శ్రావణి, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పార్వతిపురానికి తాగునీరు ఇచ్చేలా చూడండి

**గత వారం రోజులుగా పార్వతిపురం మున్సిపాలిటీలో కొళాయిలు రావడం లేదు.**
**దోమల నివారణకు చర్యలు చేపట్టండి**
**మెయిన్ రోడ్ లో వర్షం నీరు నిల్వ లేకుండా చూడండి**
**జిల్లా రెవెన్యూ అధికారులు కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**జూన్ 16** పార్వతిపురానికి తాగునీరు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం మన్యం జిల్లా ఓ బీ సీ చైర్మన్ వంగల దాలినాయుడు, జిల్లా నాయకులు కోల కిరణ్ కుమార్, మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకర్రావు, తదితరులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కే.హేమలత తో పార్వతీపురం మున్సిపాలిటీ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం రోజులుగా పార్వతిపురం మున్సిపాలిటీలో కుళాయిల్లో తాగునీరు రావడం



లేదన్నారు. ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతు న్నానన్నారు. దాదాపు 90% ప్రజలు మున్సిపాల్ కొళాయిలు నీటిపై ఆధారపడుతున్నారు అన్నారు. మీరు సరఫరా లేకపోవ డంతో ప్రజలు మినరల్ ప్లాంట్లకు పరుగులు తీసే పరిస్థితి నెలకొందన్నారు. నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నా రన్నారు. వాటర్ టాక్స్ ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్న మున్సిపల్ అధికారులు తాగునీటి వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. బురద నీరు కాకుండా స్వచ్ఛమైన క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అది కూడా సమయ పాలన పాటించేలా, సరిపడా నీరు వచ్చేలా చర్యలు చేపట్టాల న్నారు. అలాగే రోగాలు సీజన్ ఆరంభమైందని. మున్సిపాలిటీలో దోమలు బెడద కూడా పెరిగింది అన్నారు. తక్షణమే దోమల నివారణకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే ఏమాత్రం వర్షం పడిన పార్వతీపురం మెయిన్ రోడ్డు చెరువును తలపిస్తుంది అన్నారు. దానిపై కూడా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా వినతిపత్రాన్ని అందజేశారు.

## ఓదెల మండలం లోని రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమం

**ఓదెల: జూన్ 16** ఓదెల మండల కేంద్రం లోని రైతు వేదిక, పోత్కపల్లి రైతు వేదిక , గుండ్లపల్లి, రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా,రైతు వేదికల్లో - వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం అనే కార్యక్రమం దృశ్య శ్రావణ మాధ్యమం ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కేబినెట్ , వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, రాష్ట్రం లో నీ వివిధ రైతు వేదికల నుండి రాష్ట్ర రైతాంగం పాల్గొన్నారు. సందర్భంగా ముఖ్యమంత్రి వర్యులు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం అని అన్నారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు రూ. 70 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశాం అని అన్నారు. భవిష్యత్ లో ఇంకా 3.5 లక్షల కోట్ల రూపాయలు రైతు సంక్షేమం కొరకు ఖర్చు చేస్తాం అని అన్నారు. రైతు సంక్షేమం కొరకు రైతు రుణ మాఫీ, రైతు భరోసా , సన్న వడ్ల కు బోనస్, పంట నష్టపరిహారం ఇంకా అనేక కార్యక్రమాలు చేస్తున్నాం అని అన్నారు. వానకాలం 2025 సీజన్ కి రైతు భరోసా పథకం ఈ రోజు ప్రారంభించి రానున్న 9 రోజుల్లో పూర్తి చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఓదెల రైతు వేదిక లో ఇంచార్జి ఆఫీసర్ మండల వ్యవసాయ అధికారి భాస్కర్, పోత్క పల్లి రైతు వేదిక ఇంచార్జి ఎంపిడిఓ తిరుపతి, గుండ్లపల్లి రైతు వేదిక ఇంచార్జి ఎంపి ఓ షబ్బీర్,వ్యవసాయ విస్తరణ అధికారులు, పోత్కపల్లి పాక్స్ చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, ఓదెల గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, పాక్స్ డైరెక్టర్ ,రైతులు పాల్గొన్నారు.



## పాపయ్యపేట గ్రామంలో కంచ కట్టయ్య యాది సభ ఏర్పాటు

**-ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.**

**చెన్నారావుపేట: 16 జూన్** వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం,పాపయ్యపేట గ్రామానికి చెందిన సైన్స్ మనిషి కంచ కట్టయ్య కొద్ది రోజుల క్రితం అనారోగ్య సమస్యతో మరణించారు.సోమవారం వారి యాది సభను ఘనంగా గ్రామంలో నిర్వహించగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కంచ అయిలయ్యతో కలసి, కంచ కట్టయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ఏర్పటు చేసిన సభలో పాల్గొని మాట్లాడుతూ:కంచ కట్టయ్య రాసిన నేను హిందువునా అనే పుస్తకం రాష్ట్రంతో పాటు దేశంలో ఒక చర్చగా మారిందని, కంచ



కట్టయ్య, కంచ అయిలయ్య ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడుతరని అన్నారు.మూఢ నమ్మకాలు వద్దు సైన్స్ ముద్దు అనే దిశగా ప్రయాణించి అందరికి ఆదర్శంగా ఉన్నారని పేర్కొన్నారు. విద్యార్థుల కోసం ఆయన పేరు మీద పాఠశాలను ఏర్పాటు చేసి




ఎంతో మంది విద్యార్థులకు సైన్స్ పైన, ఇంగ్లీషు పైన మంచి అవగాహన కల్పించి ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్ళటం చాలా గొప్పగా ఉందన్నారు. ఈ సందర్భంలో కంచ కట్టయ్య మరణించడం చాలా బాధాకరమన్నారు.కంచ కట్టయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## బిజెపి కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు,ఆహారం మరియు ప్రజా పంపిణీ మంత్రి మరియు పునరుత్పాదన ఇంధన మంత్రి



**మంత్రాలయం :** ప్రహ్లాద్ జోషి నీ మంత్రాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి కర్నూల్ జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ ఈ రోజు మంత్రాలయం నియోజ కవర్గ కేంద్రంలో రాఘవేంద్ర స్వామి దర్శనానికి వచ్చిన బిజెపి కేంద్ర వినియోగదారుల వ్యవహా రాలు,ఆహారం మరి యు ప్రజా పంపిణీ మంత్రి మరియు పున రుత్పాదన ఇంధన మంత్రి ప్రహ్లాద్ జోషి పద్మనాభ తీర్థ గెస్ట్ హౌస్ నందు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి రాఘవేంద్ర స్వామి ఫోటోను మరియు శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి కౌతాళం మండల అధ్యక్షులు వెంకన్న మరియు విజయ్, లింగన్న,రాజు,దుర్గయ్య పాల్గొనడం జరిగింది

## మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన నీలం మధు ముదిరాజ్

**- ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని శాలువాలతో సత్కరించుకున్న ఇరువురు**





**పటాన్ చెరు :**నూతన మంత్రిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన పశుసంవర్ధక, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని నీలం మధు ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించనున్న సందర్భంగా హైదరాబాద్ ఆరామ్ గార్ లోని మంత్రి నివాసంలో ఆయనను కలిసి పూల బొకే అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నీలం మధుని మంత్రి ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని ఆలింగనం చేసుకుని సాదరంగా ఆహ్వానించి ఇరువురు శాలువలతో సత్కరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సామాజిక న్యాయాన్ని అమలు చేస్తూ అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి అందరం కలిసికట్టుగా పనిచేస్తూ మన వర్గాల సమస్యలు, ఆర్థికాభివృద్ధి, రాజకీయ అవకాశాలకు కృషి చేద్దామని చర్చించుకున్నారు.

## వేపాకులను రోజూ పరగడుపునే తింటే ఎన్ని ప్రయోజనాలు కలుగుతాయో తెలుసా..?



చేదుగా ఉండే ఆహార పదార్థాలను తినేందుకు చాలా మంది అంతగా ఇష్టపడరు. కానీ చేదు అంటే వైద్య శాస్త్రం ప్రకారం ఔషధం. చేదుగా ఉండే ఆహారాలు మనకు ఔషధాలుగా పనిచేస్తాయి. అందుకనే చేదుగా ఉండే వేపాకులకు ఆయుర్వేదంలో ఎంతగానో ప్రాధాన్యతను కల్పించారు. చేదుగా ఉండే కాకరకాయలనే తినలేరు, ఇక వేపాకులను ఎలా తింటారు.. అని సందేహించకండి. ఎందుకంటే వేపాకులను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది. అనేక రకాల వ్యాధులకు వేప దివ్య ఔషధంగా పనిచేస్తుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. వేపాకులను రోజూ ఉదయం పరగడుపునే నాలుగైదు తీసుకుని నేరుగా అలాగే నమిలి తినాలి. చేదుగా ఉన్నప్పటికీ తినడం అలవాటు చేసుకుంటే కొద్ది రోజులకు ఎలాంటి చేదు రుచిని మీరు ఫీల్ అవ్వరు. వేపాకులను రోజూ తింటే ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.షుగర్ వ్యాధికి ఔషధం..ప్రస్తుతం చాలా మంది డయాబెటిస్ బారిన పడుతున్నారు. చిన్న వయస్సులో ఉన్నవారికి కూడా షుగర్ వస్తోంది. అయితే వేపాకులు డయాబెటిస్‌కు దివ్యౌషధంగా పనిచేస్తాయి. వేపాకులను రోజూ ఉదయం పరగడుపునే తింటుంటే షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. వేపాకులను తినడం వల్ల ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుంది. శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అయితే టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు వేపాకులను తినాలి. ఎందుకంటే షుగర్ లెవల్స్ మరీ అధికంగా పడిపోతే ప్రమాదం కనుక డాక్టర్ సూచన మేరకు ఈ ఆకులను తినాల్సి ఉంటుంది.రక్తశుద్ధికి..వేపాకులను తినడం వల్ల రక్త శుద్ధి జరుగుతుంది. వేపాకుల్లో శుద్ధి చేసే గుణాలు ఉంటాయి. ఇవి లివర్, కిడ్నీలపై ప్రభావం చూపిస్తాయి. దీంతో ఆయా భాగాల్లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. ఉదయం పరగడుపునే వేపాకులను తింటే శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. రోగాలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. వేపాకుల్లో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. కనుక ఈ ఆకులను తింటుంటే పొట్టలో ఉండే నులి పురుగులు నశిస్తాయి. ముఖ్యంగా చిన్నారులకు ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది కనుక వారికి ఒకటి లేదా రెండు వేపాకులను తినిపిస్తుంటే ఫలితం ఉంటుంది.నొప్పులు, వాపులకు.వేపాకుల్లో ఫ్లేవనాయిడ్స్, టెర్పినాయిడ్స్, నింబిన్, నింబిడిన్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటాయి. కనుక శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది. వర్షాకాలం సీజన్‌లో వచ్చే ఇన్‌ఫెక్షన్ల నుంచి బయట పడవచ్చు. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. దగ్గు, జలుబు నుంచి సైతం త్వరగా ఉపశమనం లభిస్తుంది. వేపాకుల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలోని నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. వేపాకులను నేరుగా అలాగే తింటుండాలి. లేదా వీటిని పేస్ట్‌లా చేసి దాన్ని కట్టులా చేసి కడుతుండాలి. దీంతో శరీరంలోని నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. ఇలా వేపాకులతో మనం అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# నేడు పారిశుద్ధ్య కార్మికులతో సామూహిక యోగా

**జిల్లా నుండి హాజరుకానున్న 5 వేల మంది**
**ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ యస్.రవీంద్ర బాబు**

**కర్నూలు జిల్లా :** యోగా మాసోత్సవంలో భాగంగా మంగళవారం 5 వేల మంది పారిశుద్ధ్య కార్మికులతో సామూహిక యోగా ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు తెలిపారు. సోమవారం ఇందుకు సంబంధించి ఔట్ డోర్ స్టేడియం మైదానంలో ఏర్పాట్లను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని గత నెల రోజులుగా అనేక చైతన్యపరమైన



కార్యక్రమాలు నిర్వహించామని, అనేక వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేసి యోగా ఆసనాల శిక్షణను ఇచ్చామన్నారు. మంగళవారం ఔట్ డోర్ స్టేడియంలో 5 వేల మంది పారిశుద్ధ్య కార్మికులతో సామూహిక యోగా ప్రదర్శనను నిర్వహిస్తున్నామని, జిల్లా నలుమూలల నుండి పారిశుద్ధ్య కార్మికులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవుతారని చెప్పారు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, నగర ప్రజలు సైతం హాజరు కావాలని కమిషనర్ కోరారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈ గంగాధర్, గిరిరాజ్, నరేష్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు

# రూ.11 కోట్లతో నూతన విద్యుత్ స్తంభాలు

**- త్వరలో రెండు నూతన సబ్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన**
**- ప్రారంభోత్సవానికి సిద్ధంగా చక్రపురి కాలనీ, రామచంద్రాపురం, బీరంగూడ గోశాల సబ్ స్టేషన్లు**
**- వర్షాకాలంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా**
**- విద్యుత్ శాఖ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు :**శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రజలకు అంతరాయం లేని విద్యుత్ అందించడంలో భాగంగా నూతన సబ్ స్టేషన్ లతోపాటు 11 కోట్ల రూపాయలతో ప్రతి గ్రామం, పట్టణం, డివిజన్ పరిధిలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంతో మొదలు డివిజన్ వరకు విద్యుత్ శాఖ అధికారులతో క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి, విద్యుత్ స్తంభాల పరిస్థితిపై సమగ్ర నివేదిక రూపొందించడం జరిగిందని తెలిపారు. ప్రధానంగా ఇనుప స్తంభాల స్థానంలో సిమెంట్ స్తంభాలతో పాటు తుప్పు పట్టిన స్తంభాలా స్థానంలో నూతన స్తంభాలు, వదులుగా ఉన్న వైర్ల స్థానంలో నూతన వైర్లు ఏర్పాటు చేసేందుకు పటాన్ చెరు డివిజన్ పరిధిలో రెండు కోట్లు, ఇస్నాపూర్, కొల్లూరు సబ్ డివిజన్ పరిధిలో తొమ్మిది కోట్ల రూపాయలతో అంచనాలు సిద్ధం చేసినట్లు తెలిపారు. త్వరలోనే సంబంధిత శాఖ ఉన్నతాధి కారులతో చర్చించి నిధులు మంజూరు చేయించడం జరుగు తుందని తెలిపారు. గత వేసవిలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించి ప్రజల మన్ననలు పొందడం జరిగిందని తెలిపారు.వర్షాకాలంలోనూ ఇదేవిధంగా పనిచేయాలని సూచిం చారు. త్వరలో అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని చక్రపురి కాలనీ, బీరంగూడ గోశాల, రామచంద్రాపురం మండల పరిషత్ ఆవరణలో 15 కోట్ల రూపాయలతో నిర్మించిన 33/11 కెవి సబ్‌స్టేషన్లు ప్రారంభించనున్నట్లు తెలిపారు. పటాన్ చెరు డివిజన్



పరిధిలోని సింఫనీ కాలనీ, పోచారం గ్రామ పరిధిలో నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని త్వర లో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. నూతన కాలనీలకు సైతం విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండడంతో పాటు, ప్రజలకు జవాబుదారీగా పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పటాన్ చెరు డీఈ భాస్కర్, ఏడీఈలు తులసీరామ్, సంజీవ్, దుర్గాప్రసాద్, నాగరాజు, మాధవరావు, ఏఈలు పాల్గొన్నారు.

# ఫార్మాస్యూటికల్ పరిశోధనలో కె.మృణాళిని దేవికి పీహెచ్ డీ

**పటాన్ చెరు :** ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయ వంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని మృణాళిని దేవి కోటగిరిని డాక్టరేట్ వరించింది.అల్జీమర్స్ వ్యాధి నివారణలో యాంటీ-యాంజియోజెనిక్ చర్యను ప్రేరేపించే ఫైటోకెమికల్ మాడ్యులేషన్ పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ సోమవారం ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ మృణాళిని పరిశోధన ఆంజియోజెనిసిస్ తో ముడిపడి ఉన్న అయాన్ ఛానెల్ లను నిరోధించడంలో మొక్కల నుంచి ఉత్పన్నమైన ఫైటోకెమికల్స్ యొక్క చికిత్సా సామర్థ్యాన్ని అన్వేషించింది. ఇది అల్జీమర్స్ వ్యాధి పురోగతికి సంబంధించిన కీలక అంశం. ఆమె అధ్యయనం అయాన్ ఛానల్ బ్లాకర్లుగా పనిచేయడం ద్వారా యాంటీ-యాంజియోజెనిక్ లక్షణాలను



ప్రదర్శించే మొక్కల సారాలలో నిర్దిష్ట సమ్మేళనాలను గుర్తించింది. ఈ పరిశోధనలు న్యూరోడీజెనరేటివ్ డిజార్డర్లకు, ముఖ్యంగా అల్జీమర్స్ వ్యాధికి లక్ష్యంగా, సైట్-నిర్దిష్ట చికిత్సల అభివృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తాయి. భవిష్యత్తులో ఔషధ రూపకల్పన కోసం టెంప్లేట్లుగా పనిచేయడానికి రసాయనికంగా సవరించిన ఫైటోకెమికల్స్ సామర్థ్యాన్ని పరిశోధన నొక్కి చెబుతుంది. డాక్టర్ మృణాళిని సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువు రు అభినందించినట్టు పేర్కొన్నారు. డాక్టర్ మృణాళిని విజయం, పరిశోధనా నైపుణ్యం,ఆవిష్కరణ,శాస్త్రీయ పురోగతి ద్వారా సామా జిక ప్రభావం పట్ల గీతం నిబద్ధతను నొక్కి చెబుతోందన్నారు.

# సమిష్టి సహకారంతో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం

**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**- శివానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**పటాన్ చెరు :**రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులతో పాటు స్థానిక పరిశ్రమల సహకారంతో ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జిన్నారం మండలం శివానగర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో న్యూ ల్యాండ్ పరిశ్రమ సహకారంతో 50 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న అదరపు తరగతి గదుల నిర్మాణ పనులకు సోమవారం ఎమ్మెల్సీ సి.అంజిరెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రణాళికబద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ సంస్థల సహకారంతో ఆధునిక వసతులతో



నూతన పాఠశాలల భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తు అవసరాల కోసం. శివానగర్



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరో రెండు అదరపు అంతస్తుల నిర్మాణానికి న్యూ ల్యాండ్ పరిశ్రమ కోటి రూపాయలు అందించేందుకు అంగీకరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, న్యూ ల్యాండ్ పరిశ్రమ ప్రతినిధులు డి.వి.రెడ్డి, రాజు, గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అతి త్వరలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల అదనపు తరగతి గదుల ప్రారంభం

**- రూ.7 కోట్ల సిఎస్ఆర్ నిధులతో కళాశాలలో అభివృద్ధి పనులు**
**- శాశ్వత ప్రాతిపదికన పాలిటెక్నిక్ కళాశాల శాశ్వత భవనం**
**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు :**పటాన్ చెరు నియోజకవర్గ కేంద్రాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దడంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల భవనంలో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో ఏడు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన 15 అదనపు తరగతి గదులు పూర్తయ్యాయని, అతి త్వరలో వాటిని ప్రారంభించనున్నట్లు స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇటీవల పటాన్ చెరువుకు మంజూరైన పాలిటెక్నిక్ కళాశాలకు శాశ్వత ప్రాతిపదికన తోషిబా కంపెనీ సహకారంతో 14 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఆధునిక వసతులతో భవనం నిర్మించేందుకు ప్రతిపాదన సిద్ధం చేశామని ఆయన తెలిపారు. సోమవారం పట్టణంలోని జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాల భవనాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజురోజుకీ పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు



తరగతి గదులు నిర్మించాలన్న లక్ష్యంతో గత సంవత్సరం గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో ఏడు కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే ప్రతి తరగతి గదికి ఫర్నిచర్ అందించనున్నట్లు తెలిపారు. అతి త్వరలో వీటిని ప్రారంభించి, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు తెలిపారు. ఇటీవల మంజూరైన పాలిటెక్నిక్ కళాశాల తరగతుల కోసం డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని కొన్ని గదులను కేటాయించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే శాశ్వత ప్రాతిపదికన భవనం నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. తోషిబా పరిశ్రమ సహకారంతో



14 కోట్ల రూపాయలతో ఆధునిక వసతులతో నిర్మించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే భూమిని సైతం కేటాయించడం జరిగిందని తెలిపారు. వీటితో పాటు మండల పరిషత్, జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలోనూ కోటి రూపాయలతో అదనపు తరగతి గదులు నిర్మించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9 తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సామాజిక తనిఖీ గ్రామ సభ



**అడ్డతీగల** : అల్లూరి జిల్లా అడ్డతీగల మండలం కోనలోవ పంచాయితీ కోనలో గ్రామంలో సచివాలయం నందు ఇంతవరకు జరిగిన ఉపాధి హామీ పనుల మేరకు గ్రామస్తులు సమక్షంలో ఉపాధి కూలీలకు రోజు కూలి వేతనం వివరిస్తూ సామాజిక తనిఖీ అధికారులు వివరిస్తూ తెలియజేయడం జరిగినది. ఈ సమావేశంలో గ్రామస్తులు, వార్డు నెంబర్లు ఎంపీటీసీలు సర్పంచ్, హాజరైనారు

# అల్లూరు జిల్లా దేవీపట్నం మండలం బిఎస్ఎన్ఎల్ టవర్ పరిస్థితి ఇది

**దేవీపట్నం :** గంగంపాలెం ఆర్ అండ్ కాలనీ దగ్గర ఉన్న బిఎస్ఎన్ఎల్ టవర్ గత ఆరు నెలల క్రితం ప్రారంభమైంది కానీ చుట్టుపక్కల ఉన్న ఆరు గ్రామాలకు 300 మీటర్ల దూరంలో మాత్రమే ఈ బిఎస్ఎన్ఎల్ టవర్ ఉన్నది కానీ ఎటువంటి ఉపయోగాలు లేదు సిగ్నల్ లేక చాలామంది ఇబ్బంది పడుతున్నారు కావున గ్రామస్తులందరూ సిగ్నల్ ఇప్పించవలసిందిగా కోరుచున్నారు



# అల్లూరి జిల్లాలో ఐదుగురికి రూ. 65 వేలు జమ



**అడ్డతీగల :** రంపచోడవరం గ్రామానికి చెందిన లలిత కుమారికి తల్లికి వందనం పథకం ద్వారా బ్యాంక్ ఎకౌంటు రూ. 65000 వేల రూపాయలు జమ అయ్యాయి. లలిత కుమారి,శివ ప్రసాద్ దంపతులకు 4,6, 9,10,ఇంటర్ చదువుతున్న ఒక అబ్బాయి నలుగురు అమ్మాయిలు ఉన్నారు. ఒక్కొక్కరికి రూ. 13 వేల చొప్పున ప్రభుత్వం అందజేసింది. కూలి పని చేసుకుని జీవిస్తున్న తమకు ఈ సొమ్ము కొండంత అండగా ఉందని లలిత కుమారి అన్నారు.

# ఘనంగా టిడిపిరాజంపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి,టిడిపి నాయకులు డాక్టర్ షఫీనాయక్ జన్మదిన వేడుకలు

**భారీగా పాల్గొన్న టిడిపి కార్యకర్తలు అభిమానులు**
**షఫినాయక్ ఆఫీస్ నందు అభిమానుల మధ్య భారీ కేక్ కటింగ్**

**లక్కిరెడ్డిపల్లి :** లక్కిరెడ్డి పల్లె మండల రాజంపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి,టిడిపి నాయకులు డాక్టర్ షఫీనాయక్ గారి పుట్టిన రోజు సందర్భంగా ఆయన ఆఫీస్ ఎదుట టిడిపి కార్యకర్తల,అభిమానుల నడుమ ఘనంగా కేక్ కటింగ్ నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా డాక్టర్ షఫీనాయక్ మాట్లాడుతూ పుట్టిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి కార్యకర్తల కు, అభిమానుల కు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమం లో కుడుమల శివారెడ్డి,హాస్పిటల్ చైర్మెన్ వెంకట్రామ రాజు సంజీవరాజు,షేక్ అహ్మద్ ,కావాలి ఆంజనేయు లు,ఓబులులేష్ ,ఆదినారాయణ,కదిరి నరేష్,ఎస్ మౌల,కార్తీక్,లక్ష్మయ్య ,పక్కిరయ్య, నాగరాజ, మురళి,రవీంద్ర, అన్వర్ డీలర్ ,మళ్ళీ నాయుడు ,బద్రయ్య నాయుడు ,నాని, తదితరులు పాల్గొన్నారు..



# నరకాన్ని తలపిస్తున్న రోడ్డు



**అడ్డతీగల :** అడ్డతీగల నుండి ఏలేశ్వరం వెళ్లే రోడ్డును ఐదేళ్లుగా పట్టించుకునే నాధుడే లేదు ముఖ్యంగా జడ్డంగి అన్నవరం నుంచి సుమారు 15 కిలోమీటర్లు మేర రోడ్డుపై పెద్దపెద్ద బూతులు గుంటలో ఏర్పడ్డాయి. వర్షం పడిందంటే ఈ రోడ్డుపై ప్రయినికులు నరకాన్ని తలపిస్తుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు. అధికారులు. మారుతున్నయి తప్ప రోడ్డు పరిస్థితి మాత్రం మారలేదని వారు వాపోతున్నారు

# జవాబుదారీతనంతో అర్జీలు పరిష్కరించాలి

**అధికారులకు కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదేశాలు**
**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 14 ఫిర్యాదులు**

**కర్నూలు జిల్లా :** ప్రజల నుండి వస్తున్న అర్జీలను సంబంధింత అధికారులు జవాబుదారీతనంతో సత్వరమే పరిష్కరించాలని నగరపాలక కమిషనర్ యస్. రవీంద్ర బాబు ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 14 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ అర్జీదారులకు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ యన్.చిన్నరాముడు, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, లీల ప్రసాద్, టిడ్కో అధికారి పెంచలయ్య, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.




వచ్చిన అర్జీల్లో కొన్ని..
1.సంజయ్‌గాంధీ నగర్ నందు కల్వర్టు నిర్మించాలని స్థానికులు ఉపేంద్ర, అఖిల్ విన్నవించారు.
2. గోవర్ధన్ నగర్ నందు తాగునీటి సమస్య పరిష్కరించాలని ప్రజా చైతన్య పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శివశంకర్, కార్యదర్శి క్రాంతి కుమార్ కోరారు.
3. సంతోష్ నగర్ ఉమాన్ నగర్ నందు డ్రైనేజీ కాలువలు, రహదారులు లేవని, పిచ్చి మొక్కలు పెరిగిపోయాయని స్థానికులు ఇందిరాదేవి, రమణయ్య, రంగముని,ఫిర్యాదు చేశారు.
4. సంతోష్ నగర్ పార్కును అభివృద్ధి చేయాలని సంతోష్ నగర్ డెవలప్మెంట్ సొసైటీ కార్యదర్శి టి.రంగయ్య అర్జీ ఇచ్చారు.
5. కృష్ణ నగర్ వై.పి. క్రేన్ల వెనుక ప్రాంతంలో వీధి దీపాలు మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు మల్లికార్జునయ్య, మల్లేష్, మధు కోరారు.
6. ఎర్ర బురుజు వీధి, పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం ప్రాంతాల్లో మ్యాన్ హోల్ మరమ్మత్తులు చేపట్టాలని జనసేన పార్టీ 11వ వార్డు ఇంచార్జ్ కాశపోగు ప్రకాశ్ కోరారు

# భక్తుల పాలిట కొంగు బంగారం.... శుభప్రదుడు శ్రీ వెంకటేశ్వర కాలనీ శ్రీ పంచముఖి ఆంజనేయస్వామి ..

**ధార్మిక , ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి , శ్రీ రామ సాయి దేవాలయము...**
**దేవాలయ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు ఈనెల 18న...**







**తిమ్మాపూర్** : మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీరామ సాయి , శ్రీ సంతాన నాగేంద్ర స్వామి దేవాలయ 14వ వార్షికోత్సవ వేడుకలను 18 వ తేదీ బుధవారం రోజున అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమం , అన్న ప్రసాద వితరణ చేపట్టనున్నట్లు ఆలయ అధ్యక్షులు చిందం నరసయ్య తెలిపారు. శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలకు అశేష సంఖ్యలో తరలివచ్చే భక్తుల కోసం ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంతో విశిష్టత, ప్రాముఖ్యత కలిగిన శ్రీ వెంకటేశ్వర కాలనీ శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి .సమస్త భక్తుల పాలిట కొంగు బంగారం మారి శుభప్రదుడు గా నిలిచారు. ప్రధానంగా శ్రీరామ భక్తుడైన ఆంజనేయ స్వామి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మనకు ఎక్కువ భయం వేసిన ఏదైనా జరిగిన వెంటనే శ్రీ ఆంజనేయం, ప్రసన్న ఆంజనేయం అంటూ హనుమంతుని తలుచుకుంటాం. అంజన్నను స్మరిస్తే సకల, భూత , ప్రేత, పిశాచ భయాలు తొలగిపోతాయి. ముఖ్యంగా శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామినీ కొలిచేవారికి శివ, విష్ణు ఇద్దరు దేవతలను ఆరాధించిన ఫలితం దక్కుతుంది. ఎంతో విశిష్టత కలిగిన శ్రీ పంచముఖ ఆంజనేయస్వామినీ నిష్టతో ఆరాధిస్తే అన్ని వ్యాధులు, పీడలు, బాధలు తొలగిపోతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు. పంచముఖాలలో ఉండే స్వామివారి ముఖానికి ఒక్కో గుణం ఉంటుంది.అయితే హనుమంతుడు ప్రధాన ముఖంగా ఉంటుంది.ఈ ముఖాన్ని చూస్తే ఇష్ట సిద్ధి కలుగు తుంది. నృసింహుహ ముఖం అభీష్ట సిద్ధి కలుగుతుంది. సమస్త కష్టాలను నాశనం చేసే శక్తి ఉంటుంది. కుడివైపు చివరన ఉండే వరాహ ముఖం దాన ప్రవృత్తిని, ఎడమవైపు చివరన ఉండే హయగ్రీవముఖం సర్వవిద్యలను కలుగజేస్తాయి. అందుకే పంచముఖ ఆంజనేయస్వామి దర్శనం అన్ని విధాల శుభమని పురాణాలు చెబుతున్నాయి. అలాగే శ్రీ పంచముఖ హనుమాన్ కి ఉన్న 10 చేతుల్లోని ఆయుధాలు భక్తులను సదా రక్షిస్తాయి. నాలుగు దిక్కులతో పాటు పైనుంచి వచ్చే విపత్తుల నుంచి భక్తులను కాపాడేందుకు స్వామి పంచముఖంగా దర్శనమిస్తారు. అందుకే శ్రీ వెంకటేశ్వర కాలనీలోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి శుభప్రదుడుగా ,భక్తుల పాలిట కొంగు బంగారం గా నిలిచారు. అలాగే శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో కొలువుదీరిన శ్రీ పట్టాభి సీత రామచంద్రస్వామి, శ్రీ ఆదిత్యాది నవగ్రహ అధిపతి దేవతలు (సతీ సమేత నవగ్రహది దేవతలు) , శ్రీ శివాలయం, శ్రీ సంతాన నాగేంద్ర స్వామి (శ్రీ సుబ్రహ్మణ్యస్వామి), శ్రీ సాయిబాబాలను దర్శించు కోవడానికి నిత్యం ఎంతోమంది భక్తులు తరలివస్తుండడంతో, ఇక్కడి ప్రాంతం ధార్మిక, ఆధ్యాత్మిక క్షేత్రంగా విరార్జిల్లుతుంది. వేద పండితులు శ్రీ తిరునగిరి వెంకటాద్రి స్వామి, శ్రీ తిరునగిరి చక్రధర స్వామి ల ఆధ్వర్యంలో బుధవారం రోజున జరిగే వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు ప్రత్యేక పూజ, హోమ, అభిషేక కార్యక్రమాల్లో సమస్త భక్తులు పాల్గొని, తీర్థ అన్నప్రసాద లను స్వీకరించాలని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు చిందం నరసయ్య విజ్ఞప్తి చేశారు.

# ఇంజనీరింగ్ వర్కర్ల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా:- ఎమ్మెల్యే పార్థసారథి

**ఆదోని :** మున్సిపల్ కాంటాక్ట్ బేసిక్ ఇంజనీరింగ్ వర్కర్ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తారని ఎమ్మెల్యే పార్థసారథి గారు తెలియజేశారు.సోమవారం ఆదోని పట్టణంలోని భీమాస్ కూడలి నందు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అండ్ కార్మిక సంఘాల ఐక్య కార్యక్రమం జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి నిరసన దీక్షకు ఎమ్మెల్యే పార్థసారథి గారు వెళ్ళారు. నిరసన దీక్షలో పాల్గొన్న వారితో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి గారు మాట్లాడుతూ గత 14 రోజులుగా సమ్మె చేస్తున్న వారికి జీతాలు తక్కువ ఉన్న కారణంగా వారిగా కుటుంబములో ఆర్థిక సంస్థలు ఎదురవు




తున్నాయని, ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా పనులు చేస్తున్నందుకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అదేవిధంగా 15 సంవత్సరాల సర్వీస్ పైబడిన వారిని రెగ్యులర్ చేయడానికి ,హెచ్ఆర్ పాలసీ అమలు చేయడానికి, అదేవిధంగా వీరందరికీ తక్కువ జీతాలు వస్తాయి కాబట్టి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వీరందరికీ వీరి కుటుంబాలందరికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని ,ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వీలైనంత తొందరగా సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి గారు తెలిపారు

# అంగన్వాడీలకు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని ఆదోని ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా

**ఆదోని :** అంగన్వాడి వర్కర్లు ఆదోని ప్రాజెక్టు సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ గ్రౌండ్ నుండి భీమా సర్కిల్ మీదుగా ర్యాలీగా వెళ్లే ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మార్వో రమేష్ గారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్నా గోపాలు మండల అధ్యక్ష కార్యదర్శులు జె. రామాంజనేయులు బి వీరారెడ్డి అంగన్వాడీ వర్కర్లు అధ్యక్ష కార్యదర్శులు పద్మ రేణుక సోమక్క వీరు మాట్లాడుతూ. అంగన్వాడి వర్కర్స్ ను ఆ నైన్లో ప్రభుత్వ ఉద్యోగులు అని చూపడం వలన మాకు ఎటువంటి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమ లు కావడం లేదు.గత ప్రభుత్వ కా లంలో ఒక్క సంక్షేమ పథకం కూ డా మాకు అమలు కాలేదు.ఈ విషయంపై గత ప్రభుత్వ హాయం లో అనేక సంద ర్భాల్లో ప్రభుత్వా నికి విన్నవించుకున్నా పట్టించుకో లేదు. చివరికి 42 రోజుల సమ్మె సందర్భంగా మీకు ప్రభుత్వ సంక్షే మ పథకాలు అమలు అయ్యేట ట్లు చేస్తామని చెప్పడం జరిగింది. దానిని జీవో రూపంలో ఇవ్వకపోవ డం వలన ఆ తర్వాత వచ్చిన మీ ప్ర భుత్వం అమలు చేస్తున్న సంక్షే మ పథ కాలు మనకి వర్తించడం లేదు.మరియు నెలకు రూ.1200 0/- ల లోపు ఆదాయం ఉన్నవా రందరికీ ఈ పథకాలు వర్తిస్తాయని చెప్పడం జరిగింది. కానీ మాకు నెలకు రూ.11,500/-(అన్ని కలు పుకుని)ల గౌరవ వేతనం ఇస్తు న్నారు. ఈ రకంగా కూడా మేము ఈ పథకాలకు అర్హులం .అందువ లన మాపై దయ వుంచి ప్రభుత్వ పథకాలు మాకు వర్తించే టట్లు తక్ష ణం తల్లికి వందనం అమలు అ య్యేటట్లు చూడగలరని విన్నవిం చు కుంటున్నాము. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు అందరూ పాల్గొన్నారు




# మదాసి కురువ ల కోసం కలిసి పోరాడుదాం: ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి

**ఆదోని :** మదాసి కురువ ,మదాసి కురువల ఎస్సీ సర్టిఫికెట్ల మంజూరు కోసం కలసి పోరాడదాం అని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పిలుపునిచ్చారు. సోమవారం ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి గారి క్యాంపు కార్యాలయం నందు మదాసి కురువ మదారి కురువ ఎస్సి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రెండు రాష్ట్రాల నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి గారిని కలిసి ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను రెండు తెలుగు రాష్ట్రాల రెవెన్యూ అధికారులు ఇబ్బంది పెడుతున్నారని ఎమ్మెల్యే గారిని కలిసి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ మాదాసి మదారి కురవలు పిల్లలు చదువు లో నైనా,ఉద్యోగావకాశాల్లో, ప్రమోషన్ల విషయంలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారం దరికీ వారి జన్మ హక్కు అయిన Sc కుల ధ్రువీకరణ పత్రాలను ఇస్తేనే న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే పార్థసారధి గారు అన్నారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో నీ కురవ లు ఉద్యమానికి సిద్ధం కావాలని,ఉద్యమం ద్వారా మాత్రమే మదాసి కురవల, మదారి కురవల ఉనికి కనిపిస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు .ఐక్యంగా,అన్ని వర్గాలు ఒక తాటిపైకి వచ్చి, ప్రజాస్వామ్యబద్ధం గా మనమందరం కలిసి ఉద్యమాన్ని ముందు కు తీసుకెళ్లి ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదాసి కురువ మదారి ఎస్సీ కురువ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రంగన్న గారు, సుంకన్న గారు, నాగరాజు గౌడ్ గారు , తదితర పెద్దలు పాల్గొనడం జరిగింది



# రైతులకు వేరుశనగ విత్తన కాయలు సకాలంలో పంపిణీ చేయాలి

**ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి .**

**లక్కిరెడ్డిపల్లె :** ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో రైతులకు వేరుశనగ విత్తన కాయలు సకాలంలో అందించాలని లక్కిరెడ్డిపల్లి ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని స్థానిక లక్కిరెడ్డిపల్లె టౌన్ సచివా లయములో రైతులకు సిబ్బందితో కలిసి వేరుసెనగ విత్తన కాయలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ అధికారిని రాజకుమారి, ఉద్యాన శాఖ అధికారిని సింధూరితో కలిసి ఆయన మాట్లాడుతూ రైతులకు వేరుశనగ విత్తన కాయలతో పాటు కందులు వంటి చిరు ధాన్యా ల పంటలు విత్తనాలు అందజేసే లా జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. నాణ్యమైన విత్తనాలను అందజేసేం దుకు చొరవ చూపాలన్నారు.ముదురు మామిడి తోటల్లో కలుపు ముక్కుల నివారణ చర్యలు చేపట్టేందుకు రైతులకు అవగాహన కల్పించాలని ఉద్యాన శాఖ అధికారానికి సూచించారు. ప్రభుత్వం నుండి సబ్సిడీ ద్వారా ఉద్యాన రైతులకు కత్తెరలు రంపాలు వంటివి అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమిర్, సర్పంచ్ లు వెంకటనారాయణ రెడ్డి, చెంద్రాయుడు, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి, లక్ష్మీనారాయణ, సుబ్బరాయుడు, జగన్మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, మైనార్టీ నాయకులు చాన్ భాష, వైఎస్ఆర్సిపి నాయకులు సుబ్బరాజు, రవి రెడ్డి ,దిలీప్ రాజు, సిబ్బంది ఏ ఈ ఓ కేరోలిన్, సాయి, తదితరులు రైతులు పాల్గొన్నారు.

# పిల్లలకు పాఠ్యపుస్తకాలు అందజేయడం జరిగింది



**ఆదోని:** ఆదోని మండలం అరెకల్ గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పిల్లలకు నోట్ బుక్స్ మరియు టెక్స్ట్ బుక్స్ విద్యర్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పి రాజేష్ వాల్మీకి,గొల్ల పెద్ద భగవంతు, తొవి వీరేష్ మరియు ఫీల్డ్ అసిస్టెంట్ నాగార్జున పాల్గొన్నారు. జనసేన నాయకుడు ఎం. తిమ్మప్ప మరియు టీడీపీ నాయకులు హనుమంతు రేడ్డి మరియు పెద్ద నర్సిరెడ్డి మరియు సుబ్రమణ్యం సార్ మరియు టీచర్స్ మరియు విద్యర్థులు పాల్నారు.

# ఆ రోజునే ఇండో-పాక్ ఫైట్.. ఫ్యాన్స్‌కు పూనకాలే!



భారత్-పాకిస్థాన్ నడుమ దాదాపుగా అన్ని సంబంధాలు తెగిపోయాయి. పహల్గాం దాడికి ప్రతీకారంగా ఇండియా ఆపరేషన్ సిందూర్ నిర్వహించడం, బదులుగా శత్రుదేశం కూడా దాడులకు తెగబడటం, వాటిని మన రక్షణ బలగాలు సమర్థంగా తిప్పికొట్టడం తెలిసిందే. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గినప్పటికీ సంబంధాల్లో మాత్రం ప్రతిష్టంభన కొనసాగుతోంది. క్రికెట్ కూడా ఇందుకు మినహాయింపేమీ కాదు. శత్రుదేశంతో క్రికెట్ రిలేషన్స్‌ను పూర్తిగా తెంచేసే దిశగా బీసీసీఐ సమాలోచనలు చేస్తోందని వినిపిస్తోంది. ఈ తరుణంలో భారత్-పాకిస్థాన్ వరల్డ్ కప్ వార్‌పై ఓ అప్‌డేట్ వచ్చింది. ఇరు జట్లు త్వరలో బరిలోకి దిగి తాడోపేడో తేల్చుకోనున్నాయని తెలుస్తోంది. మరి.. ఇండో-పాక్ క్రికెట్ వార్ ఏ రోజు జరగనుందో ఇప్పుడు చూద్దాం..పాక్ మ్యాచులు అక్కడే..?ఐసీసీ ఉమెన్స్ వన్డే వరల్డ్ కప్-2025లో భాగంగా భారత మహిళలు-పాకిస్థాన్ మహిళల నడుమ కీలక మ్యాచ్ జరగనుంది. అక్టోబర్ 5వ తేదీన జరిగే ఈ పోరుకు కొలంబోలోని ప్రేమదాస స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుందని తెలుస్తోంది. పాకిస్థాన్ జట్టు ఆడే అన్ని మ్యాచులు ఈ మైదానంలోనే జరుగుతాయని సమాచారం. చాంపియన్స్ ట్రోఫీ-2025 టీమిండియా మ్యాచుల విషయంలో భారత క్రికెట్ బోర్డు, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మధ్య వివాదం తలెత్తిన నేపథ్యంలో ఇండో-పాక్ ఉమెన్స్ టీమ్స్ మ్యాచ్‌ను హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించ నున్నారని వినిపిస్తోంది.ఆ కోపంతోనే.. !మహిళల ప్రపంచ కప్-2025కు భారత్ ఆతిథ్యం ఇస్తోంది. టోర్నీలో 28 మ్యాచులు జరగనున్నాయి. నవంబర్ 2న జరిగే ఫైనల్ మ్యాచ్‌తో మెగా టోర్నీ ముగుస్తుంది. బెంగళూరుతో పాటు గుహవాటి, విశాఖపట్నం మ్యాచులకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. అయితే చాంపియన్స్ ట్రోఫీ-2025కు భారత జట్టును తమ దేశానికి బీసీసీఐ పంపకపోవడంతో కోపంతో రగిలిపోతున్న పాకిస్థాన్.. ఉమెన్స్ వరల్డ్ కప్‌కు తమ టీమ్‌ను ఇండియాకు పంపేందుకు నిరాకరించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇండో-పాక్ మ్యాచ్‌ను కొలంబోలో నిర్వహించాలని ఐసీసీ నిర్ణయించిందని సమాచారం. పాక్ జట్టు గెలుపోటములను బట్టి సెమీస్, ఫైనల్స్‌ను భారత్‌లో నిర్వహించాలా? లేదాకొలంబోలోజరపాలా? అనేది తేల్చుతారట.

# సెప్టెంబర్ 30 నుంచి మహిళల వన్డే వరల్డ్ కప్




ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ ముగియడమే ఆలస్యం మరో మెగా టోర్నీ అభిమానులను అలరించనుంది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సోమవారం మహిళల వన్డే వరల్డ్ కప్ )షెడ్యూల్‌ను విడుదల చేసింది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీ సెప్టెంబర్ 30న షురూ కానుంది. రౌండ్ రాబిన్ పద్ధతిలో జరిగే ఈ టోర్నీ ఆరంభం రోజే టీమిండియా బెంగళూరులో శ్రీలంకతో తలపడనుంది. అయితే.. టీమిండియా, పాకిస్థాన్ మ్యాచ్ అక్టోబర్ 5న జరుగనుంది. పహల్గాం ఉగ్రదాడి.. ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాల నేపథ్యంలో పాక్ మ్యాచ్‌లకు లంక వేదిక కానుందని ఐసీసీ పేర్కొంది. కొలంబోలో ఆపరేషన్ సిందూర్ ఏకంగా 11 లీగ్ మ్యాచ్‌లకు ఐసీసీ ఆమోదం తెలిపింది.

# కుల్దీప్ అదిరిపోయే స్కెచ్.. ఇంగ్లండ్‌కు ఇక చుక్కలే!



ఇంగ్లండ్‌తో సిరీస్‌లో రఫ్ఫాడించాలని చూస్తున్నాడు చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్. వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ టెస్టులకు రిటైర్‌మెంట్ ఇచ్చేయడంతో రవీంద్ర జడేజాతో కలసి టీమిండియా స్పిన్ విభాగాన్ని ముందుకు నడిపించాల్సిన బాధ్యత కుల్దీప్ మీద పడింది. ఈ సవాల్‌కు సిద్ధమవుతున్న స్టార్ స్పిన్నర్.. ఇంగ్లండ్ బెండు తీసేందుకు సొంత ప్లాన్స్ రెడీ చేసుకుంటున్నాడు. బంతితోనే కాదు.. బ్యాట్‌తోనూ ప్రత్యర్థి జట్టుకు చుక్కలు చూపించాలని అనుకుంటున్నాడు. ఈ విషయాన్ని స్వయంగా కుల్దీప్ బయటపెట్టాడు. ఇంతకీ అతడేం అన్నాడంటే..బంతితోనే కాదు.. బ్యాట్‌తోనూ!'ఇంగ్లండ్‌తో సిరీస్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. రెడ్ బాల్ క్రికెట్‌కు నా బ్యాటింగ్ టెక్నిక్ బాగా నప్పుతుంది. నా డిఫెన్స్ విషయంలో నా మీద నాకు నమ్మకం ఉంది. ఇంగ్లండ్‌తో చివరి సిరీస్‌లో బ్యాట్‌తో నేను రాణించా. కాబట్టి ఈసారి కూడా ఆ జట్టు మీద పరుగులు చేయగలనని అనుకుంటున్నా. బంతితోనే కాదు.. బ్యాట్‌తోనూ పరుగులు చేస్తూ జట్టుకు దోహదపడాలని భావిస్తున్నా. బ్యాట్‌తో ఎక్కువగా సాధన చేస్తున్నా. నేను బ్యాటింగ్ చేయాల్సిన పరిస్థితి గనుక వస్తే వెంటనే రంగంలోకి దిగాలని అనుకుంటున్నా. ఒత్తిడిని ఎదుర్కొంటూ క్రీజులో నిలదొక్కుకోవడం మీద దృష్టి సారిస్తున్నా' అని కుల్దీప్ చెప్పుకొచ్చాడు.ప్లాన్ ప్రకారమే..భారత టెస్ట్ టీమ్‌లోకి కమ్‌బ్యాక్ ఇవ్వడం సంతోషకరంగా ఉందన్నాడు కుల్దీప్. గాయం కారణంగా ఆస్ట్రేలియా టూర్‌కు వెళ్లలేకపోయానని, సర్జరీ తర్వాత కోలుకునేందుకు కొన్ని నెలల సమయం పట్టిందన్నాడు స్టార్ స్పిన్నర్. అయితే ఇంగ్లండ్ సిరీస్‌లో సత్తా చాటేందుకు ఇప్పుడు సిద్ధంగా ఉన్నానని అతడు తెలిపాడు. ఈ సిరీస్ టీమిండియాకు చాలా కీలకమని చెప్పుకొచ్చాడు కుల్దీప్. ప్రతిదీ ప్లాన్ ప్రకారం జరిగితే అద్భుతంగా ఉంటుందన్నాడు. కుల్దీప్ మాటలు విన్న నెటిజన్స్.. బంతితోనే కాదు, బ్యాట్‌తో అదరగొట్టాలనుకోవడం మంచి విషయమని అంటున్నారు. అతడు గనుక రాణిస్తే ఇంగ్లండ్‌కు చుక్కలేనని చెబుతున్నారు.

# టీమిండియా కోసం గంభీర్ త్యాగం.. కోచ్ అంటే ఇలా ఉండాలి



ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న భారత జట్టు తొలి టెస్ట్ కోసం జోరుగా సన్నద్ధమవుతోంది. మరో నాల్రోజుల్లో 5 టెస్టుల సిరీస్ మొదలుకానుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్ వంటి దిగ్గజాల గైర్హాజరీలో ఆడుతున్న తొలి సిరీస్ కావడంతో అదరగొట్టాలని చూస్తోంది మెన్ ఇన్ బ్లూ. కుర్రాళ్లతో నిండిన టీమిండియా ఆతిథ్య జట్టుకు గట్టి షాక్ ఇవ్వాలని చూస్తోంది. ఈ తరుణంలో హెడ్ కోచ్ గౌతం గంభీర్ ఉన్నపళంగా భారత్‌కు పయనమయ్యాడు. దీంతో నేషనల్ క్రికెట్ అకాడమీ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్ జట్టును తాత్కాలికంగా నడిపించే బాధ్యతలు తీసుకున్నాడు. అయితే భారత జట్టు కోసం త్యాగం చేసిన గంభీర్.. తిరిగి లండన్ ఫ్లైట్ ఎక్కుతున్నాడట. అసలేం జరిగిందంటే..తిరుగు పయనం..గౌతీ తల్లి సీమా గంభీర్ ఇటీవల కార్డియాక్ అరెస్ట్‌కు గురయ్యారు. జూన్ 11వ తేదీ (బుధవారం)న ఆమెను ఆస్పత్రిలో చేర్చారు. దీంతో లండన్‌లో ఉన్న భారత హెడ్ కోచ్.. తల్లి అనారోగ్యం గురించి తెలియగానే స్వదేశానికి పయన మయ్యాడు. మూడ్రోజుల నుంచి తల్లితోనే ఉన్నాడు గంభీర్. ఆమె ప్రస్తుతం ఐసీయూలో ఉన్నారని తెలుస్తోంది. ఈ సమయంలో గౌతీ లండన్‌కు తిరిగి పయనమయ్యేందుకు సిద్ధమవుతున్నాడని సమాచారం. తల్లి ఇంకా పూర్తిగా కోలుకోకపోయినా భారత జట్టు కోసం అతడు తిరిగి ఇంగ్లండ్‌కు వెళ్లేందుకు రెడీ అవుతున్నాడట.ఇంకా ఐసీయూలోనే..కార్డియాక్ అరెస్ట్‌కు గురైన గంభీర్ తల్లి వేగంగా కోలుకుంటున్నారని తెలుస్తోంది. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉండటంతో ప్రస్తుతం ఐసీయూలో ఉంచి మానిటర్ చేస్తున్నారని.. త్వరలోనే సాధారణ వార్డుకు షిఫ్ట్ చేస్తారని సమాచారం. అయితే ఈ నెల 20వ తేదీన భారత్-ఇంగ్లండ్ సిరీస్ ఆరంభం కానుంది. హెడింగ్లేలో జరిగే ఈ మ్యాచ్ సమయానికి టీమ్‌తో చేరాలని గంభీర్ భావిస్తున్నాడట. సీనియర్లు లేకపోవడం, కొత్త కెప్టెన్ గిల్ సహా జట్టులో ఎక్కువగా యువకులే ఉండటంతో తల్లి ఐసీయూలోనే ఉన్నా గంభీర్ లండన్‌కు తిరుగు పయన మవుతున్నాడని వినిపిస్తోంది. ఇది తెలిసిన నెటిజన్స్.. గౌతీ పట్టుదల, కర్తవ్య నిర్వహణ, జట్టుపై అతడికి ఉన్న ప్రేమ, గౌరవం అదుర్స్ అని మెచ్చుకుంటున్నారు. కోచ్ అంటే ఇలా ఉండాలని పొగడ్తల్లో ముంచెత్తుతున్నారు.

# చరిత్ర సృష్టించిన యాజిక్

**ఢిల్లీ:** ఈశాన్య రాష్ట్రమైన అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన భారత యువ అథ్లెట్ హిల్లాంగ్ యాజిక్ చరిత్ర సృష్టించింది. ఈ క్రమంలో ఆమె అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణం గెలిచిన తొలి అరుణాచల్‌భూటాన్ వేదికగా జరిగిన దక్షిణాసియా బాడీ బిల్డింగ్ అండ్ ఫిజిక్ స్పోర్ట్స్ చాంపియన్‌షిప్‌లో 25 ఏండ్ల యాజిక్ స్వర్ణంతో పాటు రజతం సాధించింది.ఈ క్రమంలో ఆమె అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణం గెలిచిన తొలి అరుణాచల్ ప్రదేశ్ అథ్లెట్‌గా రికార్డులకెక్కింది. యాజిక్‌ను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఫెమా ఖండు, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రశంసల్లో ముంచెత్తారు.

## నా కుమార్తెను పెళ్లి చేసుకోమని కోహ్లీని అడిగాను..

# ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మార్క్ టేలర్





టీమిండియా స్టార్ బ్యాటర్, కింగ్ కోహ్లీకి ప్రపంచవ్యాప్తంగా అభిమానులున్నారు. కోహ్లీ ఆటతీరును, దూకుడైన స్వభావాన్ని చాలా మంది ఇష్టపడుతుంటారు. కోహ్లీ ఫ్యాన్స్‌లో సాధారణ వ్యక్తులే కాదు.. మాజీ క్రికెటర్లు కూడా ఉన్నారు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మార్క్ టేలర్ కూడా కోహ్లీకి వీరాభిమాని. ఎంత అభిమానం అంటే తన కూతురిని కోహ్లీకి ఇచ్చి పెళ్లి చేయాలని కూడా టేలర్ అనుకున్నాడట. ఆ విషయాన్ని తాజాగా మార్క్ టేలర్ వెల్లడించాడు. గతంలో కోహ్లీతో తనకెదురైన అనుభవాన్ని పంచుకున్నాడు. టీమిండియాకు కోహ్లీ కెప్టెన్ అయిన తొలి రోజుల్లో కోహ్లీని నేను కలుసుకున్నాను. అడిలైడ్ ఓవల్‌లో అతడిని ఇంటర్వ్యూ చేసే అవకాశం నాకు వచ్చింది. ఒక అరగంట మాత్రమే కోహ్లీ నాకు టైమ్ కేటాయించాడు. అరగంట తర్వాత మేనేజర్ వచ్చి కోహ్లీని తీసుకెళ్లేందుకు ప్రయత్నించాడు. అప్పుడు కోహ్లీ.. 'మిస్టర్ టేలర్.. మీరు అడగాల్సిన ప్రశ్నలు అయిపోయాయా' అని అడిగాడు. నేను 'లేదు' అని సమాధానం ఇచ్చా. అప్పుడు కోహ్లీ నా మీద గౌరవం కొద్దీ మరింత సమయం కేటాయించాడ'ని టేలర్ చెప్పాడు.

# దక్షిణాఫ్రికా చేతిలో ఓటమి.. అయినా ఆస్ట్రేలియానే టాప్




దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌లో ఓటమి చవిచూసినా కూడా ఆస్ట్రేలియా తాజా ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో తన టాప్ పొజిషన్‌ను నిలబెట్టుకోగలిగింది. 26 మ్యాచుల్లో 123 రేటింగ్ పాయింట్స్‌తో నెం.1గా కొనసాగుతోంది. ఇక కంగారూలపై 27 ఏళ్ల తరువాత చారిత్రక విజయం సాధించిన దక్షిణాఫ్రికా తన రేటింగ్ మెరుగు పరుచుకుని రెండో స్థానానికి ఎగబాకింది. 22 మ్యాచుల్లో 114 రేటింగ్ పాయింట్స్‌తో ఇంగ్లండ్‌ను అధిగమించి నెం.2 స్థానాన్ని ఆక్రమించింది. ఇంగ్లండ్ కంటే ఒక్క రేటింగ్ పాయింట్ ఎక్కువగా సాధించడం గమనార్హం. తాజా వరల్ట్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీలో టాప్ పోజిషన్‌లో ఉన్న జట్టుపై విజయం సాధించడంతో దక్షిణాఫ్రికాకు మూడు రేటింగ్ పాయింట్స్ దక్కాయి. ఇక దక్షిణాఫ్రికా జూన్ 28 నుంచి జింబాబ్వేతో రెండు మ్యాచుల టెస్టు సిరీస్‌లో పాల్గొననుంది. జూన్ 25 నుంచి ఆస్ట్రేలియా మూడు మ్యాచుల టెస్ట్ సిరీస్ కోసం వెస్టిండీస్‌లో పర్యటిస్తుంది.ఇక తాజా టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత్ నాలుగో స్థానానికి పరిమితమైంది. న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాష్ కావడంతో, బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా చేతిలో కూడా ఓటమి చవి చూడటం జట్టు రేటింగ్స్‌పై ప్రతికూల ప్రభావం చూపించాయి. ఇదిలా ఉంటే, మరో టెస్టు సిరీస్ కోసం భారత్ త్వరలో ఇంగ్లండ్‌కు వెళ్లనుంది. విరాట్, రోహిత్ టెస్టుల నుంచి రిటైర్మెంట్ ప్రకటించడంతో టీమిండియాకు యువ కెరటం శుభ్‌మన్ గిల్ నేతృత్వం వహిస్తున్నారు. దీంతో, టీమిండియా ప్రదర్శన ఎలా ఉండబోతోందన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది. భారత్, ఇంగ్లండ్ మధ్య జూన్ 20 నుంచి ఐదు టెస్టు మ్యాచులు జరగనున్నాయి. వీటన్నిటిలో విజయాలు సాధించేందుకు ఇరు దేశాలు గట్టి పట్టుదలతో ఉన్నాయి ఇక వరల్ట్ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భాగంగా దక్షిణాఫ్రికా ఆస్ట్రేలియాను చిత్తుగా ఓడించింది. దాదాపు 27 ఏళ్ల తరువాత అపురూపమైన విజయాన్ని సొంతం చేసుకుంది. ఎయిడెన్ మార్క్రమ్ పరుగుల వరద, రబాడా బౌలింగ్ మెరుపులు దక్షిణాఫ్రికా విజయంలో కీలక పాత్ర పోషించాయి. టెంబా కూడా జట్టు విజయంలో తన వంతు పాత్ర పోషించాడు.

# ఫ్లాట్‌గా ట్రేడ్ అవుతున్న దేశీయ సూచీలు.. టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే




ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ముదురుతున్న ఉద్రిక్తతలు, క్రూడ్ ఆయిల్ ధరల్లో పెరుగుదల కారణంగా స్టాక్ మార్కెట్లు గత శుక్రవారం భారీ నష్టాలను చవిచూశాయి. అయితే ఈ వారాన్ని మాత్రం కాస్త సానుకూలంగా ప్రారంభించాయి. ద్రవ్యోల్బణం తగ్గడం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీ రేట్లను అరశాతం మేర తగ్గించడం, సాధారణానికి మించి వర్షపాతం నమోదవుతుందనే అంచనాల కారణంగా మార్కెట్లలో పాజిటివ్ సెంటిమెంట్ నెలకొంది. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప లాభాల్లో కొనసాగుతున్నాయి.గత శుక్రవారం ముగింపు (81, 118)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభాల్లోకి దూసుకెళ్లింది. ఒక దశలో ఏకంగా 300 పాయింట్లకు పైగా లాభపడి 81, 409 వద్ద గరిష్టాన్ని తాకింది. అయితే ప్రస్తుతం మళ్లీ కిందకు దిగి వచ్చింది. ప్రస్తుతం ఉదయం 10 గంటల సమయంలో సెన్సెక్స్ 46 పాయింట్ల లాభంతో 81, 170 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 14 పాయింట్ల లాభంతో 24, 732 వద్ద రోజును ముగించింది.సెన్సెక్స్‌లో పీఐ ఇండస్ట్రీస్, ఆయిల్ ఇండియా, సిప్లా, ఎమ్‌సీఎక్స్ ఇండెక్స్, షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా షేర్లు లాభాల్లో ఉన్నాయి. టాటా మోటార్స్, టాటా టెక్నాలజీస్, మేజగాన్ డాక్, హెచ్‌ఎఫ్‌సీఎల్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 482 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 113 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.12గా ఉంది.

# సరికొత్త రీచార్జ్ ప్లాన్ ప్రకటించిన బీఎస్ఎన్ఎల్

# రూ.198కే 40 డేస్ వ్యాలిడిటీతో డేటా ప్లాన్




ప్రభుత్వ రంగ టెలికాం కంపెనీ భారత సంచార్ నిమగమ్ లిమిటెడ్ యూజర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నది. ఇందులో భాగంగా తక్కువ ధరకు సరికొత్త రీచార్జ్ ప్లాన్‌ను పరిచయం చేస్తున్నది. గతంలో ప్రతి ఇంట్లో బీఎస్ఎన్ఎల్ సిమ్ ఉండేది. ఇటీవల కొంతకాలంగా రెండు ప్రైవేటు టెలికాం కంపెనీల హవా కొనసాగుతున్నది. ఆయా కంపెనీలు టారిఫ్ ప్లాన్స్ ధర పెంచుతుండడంతో మళ్లీ యూజర్లు బీఎస్ఎన్ఎల్ వైపు దృష్టి సారిస్తున్నది. దాంతో ప్రభుత్వ రంగ సంస్థ సైతం తక్కువ ధరకు, అధిక వ్యాలిడిటీతో ప్లాన్స్‌ను తీసుకువస్తున్నది. ఈ క్రమంలోనే కొత్తగా చౌక ప్లాన్‌ను తీసుకువచ్చింది. రూ.198కే 40 రోజుల వ్యాలిడిటీ ఉండనున్నది.ఈ బీఎస్ఎన్ఎల్ ప్లాన్లో ప్రతి రోజూ 2జీబీ హైస్పీడ్ డేటా పొందుతారు. అంటే 40 రోజుల పాటు డేటా పొందుతారు. 2జీబీ డేటా ముగిసిన తర్వాత 40కేబీపీఎస్ వేగంతో అపరిమిత డేటా వాడుకోవచ్చు. బీఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్ గురించి ఇన్‌స్టాగ్రామ్‌లో సమాచారం ఇచ్చింది. ఈ ప్లాన్ డేటా యూజర్లకు మాత్రమే. ఎందుకంటే ఈ ప్లాన్‌లో కాలింగ్ సౌకర్యం అందుబాటులో ఉండదు. ఇదిలా ఉండగా.. బీఎస్ఎన్ఎల్ సాయుధ దళాల ధైర్యసాహసాలను గౌరవించేందుకు ప్రత్యేక రీచార్జ్ ఆఫర్‌ని ప్రకటించింది. ఆపరేషన్ సిం ూర్ గౌరవార్థం ఈ ఆఫర్‌ని తీసుకువచ్చింది. ఆ ప్యాక్‌లో ఓ యూజర్ రూ.1,499తో రీచార్జ్ చేస్తే.. మొత్తంలో 2.5శాతం రక్షణశాఖకు విరాళంగా ఇవ్వనున్నట్లు ప్రకటించింది. దాంతో పాటు యూజర్లకు సైతం 2.5శాతం క్యాష్‌బ్యాక్ తిరిగి పొందుతారు. ఈ ఆఫర్ జూన్ 30 వరకు చెల్లుబాటు కానున్నది.

# లాభాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు..

దేశీయ స్టాక్ మార్కెట్లు వారంలో తొలిరోజైన సోమవారం లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్, నిఫ్టీ దాదాపు ఒకశాతం వరకు లాభాలను నమోదు చేశాయి. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఉన్నా మార్కెట్లు రాణించాయి. సెన్సెక్స్ కిత్రం సెషన్‌తో పోలిస్తే 81,034.45 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా లపాయింట్లు లేదా 0.92 శాతం పెరిగి 24,946.50 వద్ద ముగిసింది. దాదాపు 1898 షేర్లు లాభపడగా.. 2,026 షేర్లు పతనమయ్యాయి.నిఫ్టీలో అత్యధికంగా లాభపడ్డ వాటిలో ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, అల్ట్రాటెక్ సిమెంట్, భారత్ ఎలక్ట్రానిక్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఓఎన్‌జీసీ ఉన్నాయి. అయితే టాటా మోటార్స్, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్, అదానీ పోర్ట్స్, సన్ ఫార్మా నష్టపోయాయి. ఐటీ, మెటల్, రియాలిటీ, ఆయిల్, గ్యాస్ ఒక్కొక్కటి ఒకశాతం పెరగడంతో అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.9 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.4 శాతం పెరిగాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఏంటి.. రాజా సాబ్‌కి సీక్వెల్ కూడానా..
# మారుతి ఇచ్చిన క్లారిటీతో ఫ్యాన్స్ షాక్





రెబల్ స్టార్ ప్రభాస్ అరడజను సినిమాల షూటింగ్‌తో బిజీగా ఉన్నారు. ఆయన గత కొద్ది రోజులుగా నటిస్తున్న ది రాజా సాబ్ టీజర్ ఈ రోజు విడుదలైంది. ఈ టీజర్‌లో ప్రభాస్ వింటేజ్ లుక్స్ మాత్రం నెక్స్ట్ లెవెల్ అని చెప్పాలి. ముగ్గురు హీరోయిన్ల గ్లామర్ కూడా మరింత జోష్ తీసుకొచ్చింది. ప్రభాస్ కామెడీ, రొమాంటిక్ ట్రాక్ అదిరిపోగా, సంజయ్ దత్ వింత గెటప్స్, ఆ రాజ మహల్ చుట్టూ జరిగే కథ, హారర్ ఎలిమెంట్స్ అన్ని కూడా ప్రేక్షకులకి మంచి మజాని అందించాయి. టీజర్‌లో ప్రభాస్ స్టైలిష్ యాక్షన్ సీక్వెన్స్‌లు ఫ్యాన్స్‌కి ఫుల్ ట్రీట్ అందించాయి. వీఎఫ్ఎక్స్, తమన్ బీజీఎం మాత్రం టాప్ నాచ్‌లో ఉంది. ఇక కెమెరా వర్క్ కూడా గ్రాండియర్‌గా ఉంది. టీజర్‌తో రాజా సాబ్ మూవీపై భారీ అంచనాలు పెరిగాయి. డిసెంబర్ 5న విడుదల కానున్న ఈ చిత్రం కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రొమాంటిక్ కామెడీ హారర్ థ్రిల్లర్ గా ది రాజా సాబ్ చిత్రం తెరకెక్కుతుండగా, ఈ సినిమా ఎవరి ఊహలకు అందదని మారుతి అన్నారు. ఈ మూవీ రన్ టైం, సీక్వెల్‌పై ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. ఈ సినిమాకు సంబంధించి చాలా కంటెంట్ తీసేసిన మారుతి ఫైనల్‌గా మూడు గంటల పాటు సినిమాని రెడీ చేస్తున్నట్టు చెప్పుకొచ్చాడు. తీయాల్సిన సీన్లు కొన్ని ఉన్నాయి. పాటలు బాలెన్స్. అవన్నీ కలిపితే మూడున్నర గంటలు గ్యారెంటీ. దాన్ని ఎంత ట్రిమ్ చేసినా మూడు గంటల లెక్క తేలుతుంది అని చెప్పుకొచ్చారు. ఇక ది రాజా సాబ్ మూవీకి సీక్వెల్ ఏమైనా ఉంటుందా?' అనే ప్రశ్నకి మారుతి స్పందించారు. పార్ట్ 2 కోసం బలవంతంగా స్టోరీని సాగదీసి రుద్దనని స్పష్టం చేశారు. 'మూవీ పూర్తయ్యాక చూద్దాం. పార్ట్ 2 కోసం బలవంతంగా కథ సాగదీసి రుద్దను. దానిపై ఫుల్ క్లారిటీ మాకు ఉంది. నటీనటులకు 8 గంటల వర్క్ అనేది సాధారణం. కానీ ఈ మూవీ కోసం మేము 18 గంటలు వర్క్ చేశాం. అందుకే టీజర్ సహా ఇంత మంచి అవుట్ పుట్ వచ్చింది.' అని చెప్పుకొచ్చారు. తమన్ అద్భుత మ్యూజిక్ అందిస్తున్నారు. అది సినిమాకే హైలెట్‌గా నిలుస్తుంది. హీరో ఎంట్రీ సాంగ్, ముగ్గురు హీరోయిన్స్‌తో మరో సాంగ్ అన్నీ డార్లింగ్ ఫ్యాన్స్‌తో పాటు ఆడియన్స్ కూడా ఎంజాయ్ చేస్తారని స్పష్టం చేశారు. ఓ అభిమానిగా నా హీరోను ఎలా చూపించాలనుకున్నానో అలానే చూపించా. ప్రభాస్ ప్రత్యేక కామెడీ టైమింగ్‌ను పాన్ ఇండియా స్థాయిలో చూపించాలనుకున్నాం. హారర్ కామెడీ జానర్‌కు డిఫరెంట్‌గా ఈ స్టోరీ ఉంటుంది. ప్రభాస్‌కు నాపై ఉన్న నమ్మకంతో ఈ తరహా కథ చేశాను అని మారుతి చెప్పుకొచ్చారు.

# రామ్ చరణ్ భార్య ఏ చేతితో రాస్తుందో చూడండి



మెగా కోడలు, రామ్ చరణ్ భార్య ఉపాసన గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. మెగా కోడలుగా తన బాధ్యతలను నిర్వహిస్తూనే.. మరోపక్క అపోలో హాస్పిటల్ వైస్ చైర్మన్ గా , సోషల్ యాక్టివిటీ గా ఆమె సేవలు అందిస్తుంది ఉపాసన. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ మెగా కోడలు తరచూ తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ సంబంధించిన అప్డేట్స్ ఇస్తూ మెగా ఫ్యాన్స్ ను ఖుషి చేస్తూ ఉంటుంది. ఇక గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉపాసనలు పెళ్లయిన 11 ఏండ్లకు తల్లిదండ్రులు అయినా విషయం తెలిసిందే. 2023 జూన్ 20న ఉపాసన పండంటి ఆడబిడ్డకు జన్మనివ్వగా, ఆ చిన్నారికి క్లింకారా అనే పేరును పెట్టారు. ఇంతవరకు, రామ్ చరణ్ గారాలపట్టి క్లింకార ముఖాన్ని రివిల్ చేయలేదు. అయితే మెగా ఫ్యామిలీ మొత్తం.. క్లింకార వలన అదృష్టం కలిసి వచ్చింది అంటూ పలు ఇంటర్వ్యూలలో చెప్పుకొస్తుండడం మనం చూస్తూనే ఉన్నాం. అయితే మెగా అభిమానులు క్లింకార ఫేస్ రివిల్ చేయాలంటూ ఎన్నో రిక్వెస్ట్ లు పెట్టిన ఫలితం లేదు. ఫేస్ చూపించకుండా క్లింకారా ఫొటోస్ ను షేర్ చేస్తూ మెగా ఫ్యాన్స్ లలో క్యూరియాసిటీని పెంచుతున్నారు. ఇక ఇదిలా ఉంటే అప్పుడప్పుడు ఉపాసనకి సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో తెగ హల్‌చల్ చేస్తూ ఉంటాయి. తాజాగా ఉపాసన ఓ ఈవెంట్‌లో లెఫ్ట్ హ్యాండ్‌తో రాస్తున్న వీడియో ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. ఇది చూసిన నెటిజన్స్.. ఉపాసన లెఫ్ట్ హ్యాండ్‌తో భలే రాస్తుందిగా అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఉపాసనది మంచి హృదయమని, రామ్ చరణ్‌కి తగ్గ జోడి అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఇక ఉపాసన భర్త రామ్ చరణ్ విషయానికి వస్తే ఆయన ప్రస్తుతం బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్ది అనే సినిమా చేస్తున్నారు. చివరిగా గేమ్ ఛేంజర్ చిత్రం ఫ్లాప్ మూటగట్టుకున్న రామ్ చరణ్ ఇప్పుడు పెద్ది సినిమాపై భారీ అంచనాలే పెట్టుకున్నారు.

# ప్రాణం పోసిన వాళ్లం.. మోక్షం ఇప్పించలేమా?



విడుదలకు ముందే ఆడియన్స్‌లో ఆసక్తిని రేకెత్తిస్తున్న సినిమా '8 వసంతాలు'. ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించిన ఈ కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సెంట్రిక్ మూవీలో అనంతిక సనీల్‌కుమార్ లీడ్‌రోల్ పోషించారు. మైత్రీమూవీమేకర్స్ పతాకంపై నవీన్ యర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 20న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఆదివారం థియేట్రికల్ ట్రైలర్‌ని విడుదల చేశారు. 'ఆడవాళ్లు నిప్పు పట్టకూడదు.. అంత్యక్రియలకి, కర్మ కాండలకు వాళ్లు మాటలకు 'పేగు పంచి ప్రాణం పొయ్యగలిగిన వాళ్లం..చితి ముట్టించి మోక్షం ఇప్పించలేమా..' అంటూ అనంతిక బదులు చెప్పిన సన్నివేశంతో ట్రైలర్ మొదలైంది. సమాజంలోని మూఢనమ్మకాలను ప్రశ్నించే ఓ మహిళ కథ ఇదని ట్రైలర్ చూస్తే తెలుస్తున్నది. కూతురుగా మొదలై, కాలగమనంలో సమాజంలోని విపరీత పోకడలను ఎదిరించి నిలిచిన ధైర్యవంతురాలి కథ ఇదని ట్రైలర్ చెబుతున్నది. అనంతిక పాత్ర భావోద్వేగాల సమ్మేళనంగా ఉంటుందని, యాక్షన్ సన్నివేశాల్లోనూ ఆమె ఆకట్టుకుంటుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా:విశ్వనాథ్‌రెడ్డి,సంగీతం:హెషామ్‌అబ్దుల్.

# తండ్రి జేబులో నుండి డబ్బులు కొట్టేసిన అక్కినేని హీరో..
# మరి ఈయన కొడుకులు సంగతేంటి?



తెలుగు సినీ రంగానికి ఎన్టీఆర్, ఏఎన్నార్ రెండు కళ్లు అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. క్రమశిక్షణతో వారిద్దరు తమ నటనా జీవితాన్ని సాగించారు. నేటితరం నటులకు వారు ఆదర్శం. తెలుగుభాషా పరిరక్షణకు అక్కినేని నాగేశ్వరరావు ఎంతో కృషి చేశారు. తెలుగు హైదరాబాద్‌కు తీసుకురావడానికి అక్కినేని ముఖ్య కారకుడు. ఏఎన్ఆర్ కేవలం 16 ఏళ్ల వయసులోనే సినీ రంగంలోకి అడుగుపెట్టి తనదైన శైలిలో ప్రేక్షకులని అలరించారు. తుదిశ్వాస వరకు కూడా సినిమాల్లో నటిస్తూ తన ప్రతిభను చాటారు. తెలుగు ప్రేక్షకుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాగేశ్వరరావు , సినీ పరిశ్రమలో ఎన్నో అత్యున్నత పురస్కారాలు అందుకున్నారు. పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మ విభూషణ్ లాంటి అత్యున్నత పురస్కారాలను అందుకుని సంపాదించుకున్నారు. అక్కినేని నాగేశ్వరరావు తనయుడిగా ఇండస్ట్రీకి వచ్చి తండ్రికి తగ్గ తనయుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు నాగార్జున. విదేశాల్లో చదువు పూర్తి చేసుకున్న నాగ్ 'విక్రమ్' సినిమాతో హీరోగా సినీ జీవితాన్ని ప్రారంభించారు. అనంతరం 'మన్మథుడు' అనే ట్యాగ్‌తో మహిళా అభిమానులను ఎంతగానో ఆకట్టుకున్నారు. వరుస విజయాలతో కింగ్ నాగ్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న నాగార్జున, త్వరలోనే కుబేర అనే సినిమతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన 'కుబేర' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ గత రాత్రి హైదరాబాద్‌లో జరగగా, ఈ కార్యక్రమంలో నాగార్జున ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఈవెంట్‌లో యాంకర్ సుమతో నాగార్జున చిట్‌చాట్ లో భాగంగా ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. "అక్కినేని నాగేశ్వరరావు గారి వాలెట్ నుంచి డబ్బులు దొంగతనం చేశారా?" అనే ప్రశ్నకు "అవును, చేశాను!" అని నవ్వుతూ సమాధానమిచ్చారు. డబ్బు సంపాదించాలంటే ఉండకూడని లక్షణాలు ఏంటని అడిగితే, "ఆశ, బద్ధకం" అని తెలియజేశారు. ప్రస్తుత తరం యువతకు ఇచ్చే సలహా ఏమిటన్న ప్రశ్నకు "ఫోన్ చూడటం తగ్గించండి" అని సమాధానం ఇచ్చారు. అయితే నాగ్ కామెంట్స్ పై నెటిజన్లు "మీరూ అందరి మాదిరిగానే తండ్రి పాకెట్‌లోంచి డబ్బులు తీసారా?" అంటూ ఫన్నీగా కామెంట్లు పెడుతున్నారు. అయితే తన కొడుకులు చైతూ, అఖిల్‌లు మాత్రం తన మాదిరిగా డబ్బులు దొంగతనం చేయలేదని స్పష్టం చేశారు. అందుకు కారణం తాను పర్స్ వాడకపోయేవాడినని చెప్పుకొచ్చారు.

# కాంతార సెట్‌లో మరణాలు.. రిషబ్‌కు పూజారులు హెచ్చరిక




రిషబ్ శెట్టి నటిస్తూ, దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'కాంతార చాప్టర్ 1' . 2022లో వచ్చిన 'కాంతార' చిత్రానికి ప్రీక్వెల్‌గా ఈ సినిమా రూపొందుతోంది. చిత్రీకరణ ప్రారంభించి చాలా కాలమైంది. కానీ సెట్‌లో ఏదో ఒక ప్రమాదం జరగడం, ఆటంకాలు ఏర్పడటం జరుగుతోంది. ఇప్పటికే పలు కారణాలతో సెట్‌లో జూనియర్ ఆర్టిస్టు కపిల్, నటుడు రాకేశ్ పూజారి, మిమిక్రీ కళాకారుడు నిజు వీకే ఆకస్మికంగా మరణించారు. తాజాగా శనివారం రాత్రి షూటింగ్ చేస్తున్న పడవ మునిగిపోయింది. అయితే పడవ ప్రయాణంలో ఎవరికీ ఏమీ కాలేదు. ఆ సమయంలో రిషబ్ కూడా అక్కడే ఉన్నారు. అంతకుముందు కేరళకు చెందిన ఎంఎఫ్ కపిల్ జూనియర్ ఆర్టిస్టుగా కాంతారా చాప్టర్ 1లో నటిస్తున్నాడు. ఉడుపి జిల్లా కొల్లూరు వద్ద ఉన్న సౌపర్ణికా నదిలో కపిల్ ఈత కొడుతూ మునిగి చనిపోయాడు. హాస్యనటుడు రాకేశ్ పూజారికి ఈ సినిమాలో అవకాశం వచ్చింది. అయితే మే 12న ఉడుపి లో ఓ పెళ్లి వేడుకలో గుండెపోటుతో హఠాత్తుగా మరణించారు. హీరో రిషబ్ శెట్టి ఆయన అంత్యక్రియలకు కూడా హాజరు కాలేదని రాకేశ్ ఆత్మీయులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే హాసన్‌జిల్లా హెరూరు గ్రామ శివార్లలోని అటవీ ప్రాంతంలో గోమాళ స్థలంలో ఈ సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు వివాదం జరిగింది. షూటింగ్ కోసం అడవులను నాశనం చేస్తున్నారని, పేలుళ్లు జరిపారని స్థానికులు ?అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. జరుగుతున్న ప్రమాదాలు, ఆస్తి నష్టం, ప్రాణ నష్టాలను గమనించి రిషబ్ శెట్టి అర్చకులను సంప్రదించారు.ఆ తర్వాత నెల రోజులకు అంటే జూన్ 12న ఇదే సినిమాలో నటిస్తున్న కేరళకు చెందిన మిమిక్రీ కళాకారుడు నిజు వికే మరణించాడు. ఆగుంబే హెూం స్టలో నిజు విశ్రాంతి తీసుకుంటూ గుండెపోటుతో కన్నుమూశాడు. అలాగే గతేడాది నవంబర్‌లో కొల్లూరు మార్గంలో యూనిట్ సభ్యులతో వెళు న్న మినీ బస్ ప్రమాదానికి గురైంది. 20 మంది జూనియర్ ఆర్టిస్టులు గాయపడ్డారు. అయితే ప్రాణాపాయం జరగలేదు. అలాగే కుందాపుర వద్ద వేసిన భారీ సెట్ సుడిగాలి కారణంగా ధ్వంసం అయింది. కోటి రూపాయల ఆస్తి నష్టం జరిగింది. అలాగే హాసన్‌జిల్లా హెరూరు గ్రామ శివార్లలోని అటవీ ప్రాంతంలో గోమాళ స్థలంలో ఈ సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు వివాదం జరిగింది. షూటింగ్ కోసం అడవులను నాశనం చేస్తున్నారని, పేలుళ్లు జరిపారని స్థానికులు ?అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు.జరుగుతున్న ప్రమాదాలు, ఆస్తి నష్టం, ప్రాణ నష్టాలను గమనించి రిషబ్ శెట్టి అర్చకులను సంప్రదించారు. కొన్ని రోజుల క్రితం కద్రి బారైబెల్ వారాహి పంజుర్లి, జారందాయ దైవం ఉత్సవంలో పాల్గొన్న ఆయనను అక్కడి పూజారులు హెచ్చరించారట. 20 మంది జూనియర్ ఆర్టిస్టులు గాయపడ్డారు.నీ కార్యం సఫలం కాకుండా పాడు చేసేందుకు పథకాలు నడుస్తున్నాయి' అని పూజారులు పేర్కొన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాను అక్టోబర్ 2న విడుదల చేయాలని రిషబ్ అహర్నిశలు కష్టపడుతున్నారు.

# పవన్ కళ్యాణ్‌ని డైరెక్షన్ చేయాలని ఉంది
# మనసులో కోరిక బయటపెట్టిన ధనుష్



టాలీవుడ్ స్టార్ హీరో, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో సినిమా చేయాలని చాలా మంది టెక్నీషియన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. అయితే ఇప్పుడు పవన్ కళ్యాణ్ రాజకీయాలతో బిజీగా ఉండడం వలన సినిమాల సంఖ్య తగ్గించే అవకాశం ఉంది. గతంలో ఆయన కమిటైన మూడు సినిమాలని ప్రస్తుతం పూర్తి చేసే పనిలో ఉన్నాడు పవన్. ఇటీవలే హరిహర వీరమల్లు, ఓజీ చిత్రాల షూటింగ్ పూర్తి చేసిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం చేస్తున్నాడు. అయితే పవన్ కళ్యాణ్‌ని డైరెక్ట్ చేయాలనే కోరిక తనకి ఉందని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన కుబేర సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో తమిళ స్టార్ హీరో ధనుష్ ఆసక్తికర కామెంట్స్ చేశాడు. తెలుగులో నాకు డైరెక్షన్ చేసే అవకాశం వస్తే, పవన్ కళ్యాణ్ సార్‌ను డైరెక్ట్ చేయాలనుంది అని ధనుష్ చెప్పగానే, ఆడిటోరియం మొత్తమూ ఉద్రూతలూగింది. అభిమానులు ఈలలు, కేకలతో జోరుగా స్పందించారు. పవన్ కళ్యాణ్ పట్ల తన అభిమానాన్ని ధనుష్ ఇప్పటికే ఎన్నోసార్లు వ్యక్తం చేశారు. గతంలోనూ "తెలుగులో నాకు ఇష్టమైన హీరో పవన్ కళ్యాణ్" అని చెప్పిన ధనుష్, ఇప్పుడు మరో అడుగు ముందుకేసి, ఆయనని నేను డైరెక్ట్ చేయాలనుకుంటున్నా అని చెప్పడం అభిమానుల్లో ఆనందం నింపింది. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతున్న కుబేర సినిమాలో ధనుష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో రష్మిక మందన్నా, నాగార్జున కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రం జూన్ 20న విడుదల కానుంది. ఈ చిత్ర విజయంపై మంచి అంచనాలే ఉన్నాయి.గత రాత్రి జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు దర్శక దిగ్గజం ఎస్.ఎస్. రాజమౌళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యాంకర్ సుమ తో ధనుష్ చేసిన సరదా సంభాషణ కూడా ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. . ఒకటో తారీఖు కష్టాలు మీకూ ఉంటాయా అని సుమ ప్రశ్నించింది. ధనుష్ బదులిస్తూ నాకు ఎందుకు ఉండవు, పక్కాగా ఉంటాయి. మీరు రూ. 150 సంపాదిస్తే 200 సమస్యలు ఉంటాయి. నేను కోటి సంపాదిస్తే 2 కోట్ల సమస్యలు ఉంటాయి అని ధనుష్ తెలిపారు. ఇక ధనుష్ నటిస్తున్న కుబేర విజయవంతమైతే, ధనుష్ నుంచి మరిన్ని తెలుగు సినిమాలు రావడం ఖాయం అనే నమ్మకం అభిమానుల్లో నెలకొంది.

# రానా నాయుడు సీజన్2 రివ్యూ .. ఎలా ఉందంటే?




రెండేండ్ల క్రితం వచ్చి సంచలనం సృష్టించడంతో పాటు తీవ్ర విమర్శల పాలైన వెబ్ సిరీస్ రానా నాయుడు తాజాగా ఈ సిరీస్ సీక్వెల్ డిజిటల్ స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. విక్టరీ వెంకటేశ్ , రానా అర్జున్ రామ్‌పాల్ , సుర్వీన్ చావ్లా , కృతి కర్బంద అభిషేక్ బెనర్జీ సుశాంత్ సింగ్, రజత్ కపూర్ కీలక పాత్రల్లో నటించారు. కరణ్ అన్షుమన్ దర్శకత్వం వహించాడు. అయితే.. ఎన్నో అంచనాల మధ్య నెట్‌ఫ్లిక్స్‌ఓటీటీకి వచ్చిన ఈ సిరీస్ గత సీజన్‌ను మరిపించిందా లేక నిరాశ పర్చిందా అనేది ఇక్కడ చూద్దాం. కథ విషయానికి వస్తే.. బిజినెస్ టైక్యూన్లకు, రాజకీయ నాయకులకు, ఇంకా అచాలా మంది సెలబ్రిటీలకు రానా నాయుడు మిడియేటర్‌గా ఉంటూ వ్యవహారాలు చక్కబెట్టి కమీషన్ తీసుకుంటాడు. ఇకపై ఫ్యామిలీ అంతా కలిసి ఉండేందుకే ప్రయారిటీ ఇస్తానని, ఎలాంటి మధ్యస్త వ్యవహారాలకు, వివాదాలకు దూరంగా ఉంటానని భార్యకు హామీ ఇస్తాడు. అయితే రానాని తమ గ్రిప్‌లో ఉంచుకోవాలని ఓరోజు ఓ గ్యాంగ్ అతని కుమారుడిని కిడ్నాప్ చేస్తారు. దాంతో రానా ఓ బిజినెస్ టైకూన్ విరాజ్ ఒబెరాయ్, తన తండ్రి నాగ నాయుడు సాయంతో ఆ గ్యాంగ్‌ను అంతమొందించి తిరిగి ముంబయ్ వచ్చేస్తాడు. అయితే రానా చంపిన వారిలో ముంబై గ్యాంగ్‌స్టర్ రవూఫ్ సోదరుడు కూడా ఉండడంతో రానాపై ఎలాగైనా పగ తీర్చుకోవాలని రవూఫ్ అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తుంటాడు. ఇక.. తన కుమారుడిని కాపాడేందుకు సాయం చేసిన విరాజ్ ఒబెరాయ్ వద్ద రానా పని చేస్తూ అన్ని రకాల వ్యవహారాలు చక్కబెడుతుంటాడు. తండ్రిని కాదని సొంతంగా ఎదగాలని చూస్తున్న అలియా ఒబెరాయ్‌కు కూడా రహస్యంగా హెల్ప్ చేస్తాడు.అయితే మరోవైపు రానాకు దగ్గరైన ఓ పొలిటీషియన్ రానాకు వ్యతిరేఖంగా రవూఫ్‌కు సాయం చేసి జైలు నుంచి బయటకు తీసుకువచ్చి అతని సాయంతో రాజకీయంగా ఎదగాలని చూస్తుంటాడు. కానీ రవూఫ్ ఆ పొలిటీషియన్‌ను కాదని తానే పొలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇవ్వాలని ప్లాన్లు చేస్తుంటాడు. ఇక నాగా నాయుడు సైతం ఓ గ్యాంగ్ లేడీకి డబ్బులు బాకీ పడడం, రానా అన్న, తమ్ముళ్లు ప్రేమలో పడడం వారు డబ్బు సంపాదించి ఈ ప్రయత్నాలు చేసి ఇబ్బందుల్లో పడతారు. మరోవైపు విరాజ్ ఒబెరాయ్ ఓ తప్పు చేసి ఓ పోలీస్ సాయంతో రానాను అందులో ఇరికిస్తాడు. వెరసి మూడు, నాలుగు గ్రూపులు, అందులో వారి సొంత వ్యవహారాలు, వారు పన్నే కుట్రల నేపథ్యంలో రానా అడ్ ఫ్యామిలీ ఎలా చిక్కుకుంది, అందులో నుంచి ఏవిధంగా బయట పడ్డారనే ఈ రానా నాయుడు సిరీస్ సీజన్2 కథ. కథగా చెప్పుకోవడానికి ఇది రెగ్యులర్ రివేంజ్, యాక్షన్ డ్రామానే అయినా గేమ్ ఆఫ్ థ్రోన్స్ సిరీస్ తరహా గ్రూపులు, ఒకరిని మించి మరొకరు, ఒకరిపై ఒకరు కుట్రల నేపథ్యంలో ఈ సీజన్‌ను తెరకెక్కించినటలు అర్ధమవుతుంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861